కలువ బాల
ఆసక్తికరితిత్రించేసీరియల్స్, కమ్మనైనకథలు, వింయిన పసందయినవంటకాల వివరాలు, ఎన్నోప్రత్యేకశీర్షికలు చర్చలు, ఇంటర్వ్యూలు, మరెన్నో విశేషాలు
ఒక్కసారి చదివి చూడండి ఇరవయ్యారు సుమండి!

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సింద్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
మీ అనుభవాలు? మీ సాహసయాత్ర? వెంటనే కొని చదవండి...
బాలల మనోరంజని బాలరంజని

పుటం: 77 సంచిక: 106 — హైదరాబాదు మంగళవారం 17-7-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా పంపితే పది పైసలు అదనం)

ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో పి.సి.సి(ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ మర్రి శశిధర్‌రెడ్డి, రాష్ట్రమంత్రి శ్రీ సమరసింహారెడ్డి.

పార్టీకిచ్చినరాజీనామాతో మాకు ప్రమేయంలేదు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: "ప్రధాని శ్రీ వి.పి. సింగ్ తన పదవికి రాజీనామా ఇవ్వదలచుకుంటే నేరుగా తన రాజీనామాలేఖను రాష్ట్రపతికి పంపవచ్చుకదా జనతాపార్టీ అధ్యక్షుడుకే ఎందుకు పంపాలి" అని మాజీ ప్రధాని, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ప్రశ్నించారు.

రాష్ట్రంలో తుఫాను ప్రాంతాలలో మూడురోజులపాటు పర్యటించడానికి ఈరోజు నగరానికి వచ్చిన శ్రీ రాజీవ్ బేగంపేట విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం విషయాన్ని విలేఖరులు ప్రస్తావించగా "ఆ విషయాలు మాకెందుకు వారే చూసుకుంటారు. జనతాదల్, నేషనల్ ఫ్రంటు భాగస్వామ్య పక్షాలకు సంబంధించిన విషయం"అని ఆయన వ్యాఖ్యానించారు.

కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం విషయంలో మా పార్టీ విధానాలను మేము పార్లమెంటులోనే చెప్పాలి అని ఆయన అన్నారు. నేషనల్ ఫ్రంటు ప్రభుత్వానికి జాతీయ సమస్యల పరిష్కారం విషయంలో మా సహకారాన్ని మద్దతును తెలిపామని ఆయన అన్నారు.

జనతాదల్ నాయకులు శ్రీయుతులు అరుణ్‌నెహ్రూ, ప్రభృతులు మిమ్ములను కలిసినట్లు వార్తలు వచ్చాయని విలేఖరులు అడిగిన ప్రశ్నకు అదివాస్తవంకాదని శ్రీ రాజీవ్ గాంధీ సమాధానంగా తెలిపారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం పడిపోతుందా అని ప్రశ్నకు అడిగిన ఆ ప్రశ్నలు దేనికి అని ఆయన అంటూ "540 స్థానాలుగల లోక్‌సభలో 140 స్థానాలు జనతా దల్‌కు ఉన్నాయి, దేశ సుస్థిరతకు భారతీయ జనతాపార్టీతోసహా మేముకూడా నేషనల్, ఫ్రంటు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చాం" అని శ్రీ రాజీవ్ అన్నారు.

కేంద్రంలో మీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా అని అడిగిన ప్రశ్నకు అది ఊహాజనితమైన ప్రశ్న అని శ్రీ రాజీవ్ సమాధానంగా చెప్పారు.

సమస్యల ప్రాతిపదికగా రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తారా లేక విలువల ప్రాతిపాదికగా రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తారా అని అడిగిన ప్రశ్నకు మూత్రాలు, ప్రాతిపదికగల రాజకీయాలు అని ఆయన సమాధానంగా తెలిపారు.

కాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులను గూర్చి అడిగిన ప్రశ్నకు కాశ్మీర్‌లో పరిస్థితి ప్రమాదకరంగా తయారైందని, ప్రభుత్వం అదుపుతప్పుతున్నదని ఆయన అన్నారు. కాశ్మీర్ సమస్య ఒక గందరగోళ పరిస్థితిగా ఉన్నదని ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వం పరిష్కారం కొనుగొనాలని, పరిస్థితి తీవ్రమైతే రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన అన్నారు.

కాశ్మీర్ గవర్నర్‌గా ఉన్న శ్రీ జగన్మోహన్ కాశ్మీర్ సమస్యను విషమించేశారని ఆ తరువాత వచ్చిన గవర్నర్ అధ్వాన్నంగా చూసారని శ్రీ రాజీవ్ అన్నారు. శ్రీలంక సమస్య విషయాన్ని ప్రస్తావించగా శ్రీలంక వ్యవహారాలలో ఇతరులు ఎవరూ జోక్యం చేసుకోకూడదని ఆయన సమాధానంగా తెలిపారు.

ప్రణాళికాసంఘం సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, జూలై 16: దేశరాజధానిలో సంభవించిన విచిత్ర రాజకీయ పరిస్థితికారణంగా సోమవారం నాడు జరగవలసిన పూర్తిస్థాయి ప్రణాళికా సంఘ సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశం ఎప్పుడు జరిగేదీ యింకా తేదీ నిర్ణయించలేదని ప్రణాళికా సంఘవర్గాలు తెలిపాయి.

జనతాదల్‌లో ఏర్పడిన రాజకీయ పరిణామాలతో ప్రధాని శ్రీ వి.పి. సింగ్ తలమునకలుగా వున్నందున యీ సమావేశం వాయిదా పడింది. బెంగుళూరులో ఆగస్టు 5వ తేదీన జరుగవలసిన జాతీయాభివృద్ధి మండలి సమావేశం చర్చనీయాంశాలను యీరోజు జరుగవలసిన ప్రణాళికా సంఘ సమావేశంలో చర్చించవలసివుంది.

ప్రధాని శ్రీ సింగ్‌తో పాటు ఉప ప్రధాని శ్రీ దేవీలాల్, ఆర్థికమంత్రి శ్రీమధుదండావతే, పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్ కూడా యీ సమావేశంలో పాల్గొనాలి. కానీ వీరందరూ జనతాదల్ రాజకీయ పరిణామాలతో పరమతమవుతున్నందువల్ల యీ సమావేశం వాయిదాపడింది.

హద్దులుమీరితే అసమ్మతివాదులపై కఠినచర్య

ఎదురులేనినేతచెన్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పరిస్థితిని మార్చే ప్రసక్తి లేదని అఖిల భారతకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ స్పష్టం చేశారు.

రాష్ట్రంలో తుఫానుకు గురైన ప్రాంతాలను రెండవ దఫా మూడు రోజుల పాటు పర్యటించడానికి ఈ రోజు తిరిగి నగరానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీ బేగంపేట విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పై విషయాన్ని తెలిపారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి వ్యతిరేకంగా అసమ్మతివాదుల కార్యకలాపాలు పెద్దదాటితే వారిపై కఠిన మైనచర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

"కాంగ్రెస్ (ఐ) పార్టీలో అసమ్మతివాదులు తమ కార్యకలాపాల వ్యవహారం హద్దు దాటుతున్నారనే విషయాలను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.కె.ఎల్.భగత్‌కు చెప్పండి, ఆయన చూస్తారు. ఆ తరువాత అటువంటి కార్యకలాపాలకు పాల్పడినవారిపై చర్య తీసుకుంటాం" అని శ్రీ రాజీవ్‌గాంధీ అసమ్మతివాదుల విషయంపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీలో అసమ్మతివాదులకు పార్టీ అధిష్ఠానవర్గం మద్దతు ఇస్తున్నదా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు అటువంటి ప్రశ్నలేదని, అలా అనుకోవడం పూర్తిగా పొరపాటు అని ఆయన సమాధానంగా తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియామకం విషయాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి న్యూయార్క్‌నుంచి వచ్చిన తరువాతనే ఖరారుచేయడం జరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజీవ్‌గాంధీ తెలిపారు.

న్యూఢిల్లీలో జరగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హాజరవుతున్నారు కనుక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియామకం విషయాన్ని చర్చిస్తామని ఆయన తెలిపారు.

ఢిల్లీలో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశాలలో ఏమి చర్చించనున్నారని అడిగిన ప్రశ్నకు జూలై 25వ తేదీ నుంచి వచ్చే సంవత్సరం మార్చివరకు పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టే విషయాన్ని చర్చిస్తామని ఎ.ఐ.సి.సి. స్థాయి, పార్టీ అధ్యక్షుడు ఎన్నికలు వచ్చే మార్చి నాటికి పూర్తిచేసే విషయాలను, ప్రధానమైన విధానాలు, గాంధీజీ, నెహ్రూ సిద్ధాంతాలు ఆశయాలు, పారిశ్రామిక విధానం, ఆర్థిక, విదేశాంగ విధానాలు, సెక్యులరిజం ప్రధానంగా భారతీయ జనతాపార్టీ సెక్యులరిజం విషయంలో తెస్తున్న సమస్యలు ఇవన్నీ ప్రస్తుత పరిస్థితులకు ఏ విధంగా ఉండాలనే విషయాలను చర్చిస్తామని ఆయన తెలిపారు.

ఎ.ఐ.సి.సి. ప్లీనరీ సమావేశాలకు కొత్త ఎజెండాను సిద్ధంచేస్తామని ఆయన తెలిపారు.

భారత యాత్రల భాగంగా మీరు దాక్షారామాన్ని పర్యటిస్తున్నారా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు తుఫాను ప్రాంతాలలో పర్యటనకు మాత్రమే తాను వచ్చానని ఆయన సమాధానంగా తెలిపారు.

పార్టీని పటిష్టం చేయడానికి తన భారతయాత్ర నిర్దేశించబడిందని ఆయన తెలిపారు.

అసమ్మతివ్యవహారం భగత్ చూస్తారు

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి వ్యతిరేకంగా బహిరంగంగా కొందరు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కార్యకలాపాలను పత్రికాముఖంగా చేస్తున్న ప్రకటనలను డాక్టర్ చెన్నారెడ్డి వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ (ఐ) నాయకులు పలువురు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి విధానాలకు వ్యతిరేకంగా బహిరంగంగా ప్రకటనలు చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పలువురు నాయకులు, ఎమ్మెల్యే వినతి పత్రాలను శ్రీ రాజీవ్‌గాంధీకి సమర్పించారు.

విమానాశ్రయంలో లాంజ్‌లో కూర్చున్న శ్రీ రాజీవ్‌గాంధీతో ముఖ్యమంత్రికి అనుకూలురైన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేలు చర్చలు జరిపారు.

అసమ్మతివాదుల కార్యకలాపాల విషయాన్ని పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ భగత్ చూస్తారని శ్రీ రాజీవ్ వారితో అన్నారు.

కొందరు అసమ్మతివర్గం నాయకులు కూడా శ్రీ రాజీవ్‌గాంధీని కలిశారు. పి.సి.సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ

(మిగతా 8వ పేజీలో)

రాజీవ్ అభయహస్తం

విమానాశ్రయంలో అందరికీ దూరంగా ఓమూలన ఒదిగికూర్చున్న అసమ్మతి నాయకులు శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ జి.వి. సుధాకరరావు.

సంక్షోభంసమసిపోతుంది!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం, పదిహేను మంది మంత్రుల రాజీనామాల ప్రహసనం రెండు మూడు రోజుల్లో పరిష్కారం కాగలదన్న భరోసాను నేషనల్ ఫ్రంట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్టీ రామారావు వ్యక్తం చేశారు.

ఇవాళ ఉదయం కొత్తఢిల్లీ నుంచి నగరానికి తిరిగొచ్చిన శ్రీ ఎన్టీఆర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైవిధంగా భరోసాను వ్యక్తం చేశారు.

మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ, మాజీ ముఖ్యమంత్రి అయిన తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్టీఆర్ వారే విమానంలో నగరానికొచ్చారు. ఈ విషయాన్నే శ్రీ ఎన్టీఆర్ వివరిస్తూ "ఆయనే (రాజీవ్) నన్ను ముందుగా పలకరించారు, కైసేహో రామారావ్‌జీ అంటు. నేను నవ్వుతూ మా రాష్ట్ర పర్యటనకు వచ్చిన మీకు నేను స్వాగతం చెబుతున్నా. ఇప్పుడు నేను ముఖ్యమంత్రినీకాను, మీరు ప్రధానమంత్రికారు. మనిద్దరం రాజకీయాలకు అతీతమైన వ్యక్తులంకదా అని చెప్పాను." అని పేర్కొన్నారు.

రాజీనామా విర్జయాన్ని శ్రీ వి.పి. సింగ్‌తో ఉపసంహరించేయాలనేదే నేషనల్ ఫ్రంట్ సమావేశపు అజెండా అనీ, ఆమేరకు తాము రూపొందించిన అజెండా పరిష్కారమైనందుకే తాను తిరిగొస్తున్నానని శ్రీ ఎన్టీఆర్ అన్నారు.

ప్రశ్న: ఈ సంక్షోభానికంతా మూలకారకుడైన చౌటాలా విషయం పరిష్కారమవకముందే వచ్చేశారే?

ఎన్టీఆర్: ఆ విషయాన్ని జనతాదల్ నాయకులు చూసుకుంటారు. ఆ పార్టీలోవున్న సమర్థులయిన నాయకులు పరిష్కరిస్తారు. వారి చెప్పుల్లో నేను కాళ్ళు దూర్చుటమెందుకు?-

ప్రశ్న:హర్యానాలోని కొందరు జనతాదల్ నాయకులు ప్రాంతీయ పార్టీని నెలకొల్పుతామంటున్నారు.మీరేమంటారు?

ఎన్టీఆర్: ఈ విషయంలో నేను ఏమీ వ్యాఖ్యానించను.

ప్రశ్న: వి.పి.సింగ్‌తో మీరేం మాట్లాడారు?

ఎన్టీఆర్: జమ్ము-కాశ్మీర్‌లోని పరిస్థితులు, పంజాబ్ పరిస్థితులు, శ్రీలంకలో నెచ్చరిల్లిన విషయాలూ, మనవరిపాడ్డుల్లో పాంచివున్న [illegible] తీరు [illegible] వివరించాను.

ఇలాంటి తరుణంలో ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయవద్దు అని ఆయనన్తో చెప్పాను. అందరూ కలిసి మిమ్మల్ని ప్రధానమంత్రిని చేశారు. మీరొక్కరే రాజీనామా చేయాలనే నిర్ణయం తిప్కోరాదని కూడా చెప్పాను. నామాటలు విని సవ్యాదయులైన వి.పి. సింగ్‌గారు రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. మా అందరి పిడేళ్ళ శ్రమవలితం నేషనల్ ఫ్రంట్-అవిర్భావం. ప్రజలు కూడ దీన్ని ఆమోదించారు. మాకు మద్దతునిచ్చిన ఉభయ కమ్యూనిస్టులు, బి.జె.పి. నాయకుల్తో కూడ మాట్లాడాలి. వారితో మాట్లాడనిదే నిర్ణయం తీసికోరాదని కూడా ఆయనతో చెప్పాను. ఆ పార్టీల నాయకులతో కూడ నేను కలిశాను. దేవీలాల్‌తో కూడ కలిశాను. ఆయన కూడ మీటింగ్‌కు వచ్చారు. ప్రధానమంత్రి అయినవ్యక్తి సర్వజనామోదయోగ్యుడై వుండాలి. ఆమేరకు వి.పి. సింగ్ సమర్థుడు, సచ్ఛీలుడు, త్యాగధనుడు. అందుకనే ఆయనకు ప్రధానమంత్రి పదవిని అప్పగించాం.

ప్రశ్న: మరి, ఆయన రాజీనామా చేయాలని నిర్ణయం తీసికోవటం ద్రోహం కాదా?

ఎన్టీఆర్: అదేమిటలా అడుగుతారు? మీరు పొద్దున్నే కాఫీ తాగకుండా వచ్చేస్తే అది ద్రోహమవుతుందా? అది ఇలాగే!

బిగి సడలని ధృతరాష్ట్రకౌగిలి

హస్తిన రాజకీయం- అస్థిరత్వంయుధాతథం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 16: ప్రధాని పదవికి రాజీనామా చేస్తూ జనతాదల్ అధ్యక్షుడు శ్రీ దేవీలాల్ పంపిన లేఖను ఉపసంహరించుకోవటానికి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ అంగీకరించినా ఈరోజు మధ్యాహ్నం వరకూ సంక్షోభం కొనసాగుతూనే వుంది. తన రాజీనామా ఉపసంహరణకు, హర్యానా గద్దె తిరిగి అధిష్ఠించిన శ్రీ చౌతాలా గద్దెదిగటానికి ప్రధాని ముడిపెట్టడమే ఇందుకు కారణం. అయితే శ్రీ చౌతాలా గద్దె దిగటానికి ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ సుతరామూ అంగీకరించటంలేదు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన తాను హర్యానా పార్టీ శాసనసభ్యులు దిగి పొమ్మంటే కాని గద్దె దిగవలసిన అవసరం లేదని శ్రీ చౌతాలా వాదం. తన బలం మరోసారి నిరూపించుకోవటానికి శ్రీ చౌతాలా ఈరోజు ఇక్కడ శాసనసభా పక్షం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం శ్రీ చౌతాలాలో మరోసారి విశ్వాసం ప్రకటిస్తుందనే విషయంలో ఎవరికీ అనుమానంలేదు కాబట్టి సమావేశానికి ముందే గద్దె దిగటానికి శ్రీ చౌతాలాను ఒప్పించేందుకు తీవ్రప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలలో భాగంగా సీనియర్ జనతాదల్ నాయకులు, నేషనల్ ఫ్రంట్ నాయకులూ ఈరోజు ఉదయం ఉప ప్రధాని శ్రీ దేవీలాల్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు.

అందరి కన్న ముందుగా జనతాదల్ సీనియర్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్, పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ శ్రీ దేవీలాల్ నివాసానికి చేరుకున్నారు. ఆ తరువాత పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మై అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మహంత, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ వారిని కలిశారు. శ్రీ దేవీలాల్ యింట్లో జరిగిన ఈ సమావేశానికి హర్యానా ముఖ్యమంత్రి శ్రీ చౌతాలా కూడ హాజరయ్యారు. సమావేశం ఆఖరున "మా తలలు బొమ్మై చేతుల్లో పెట్టాం. నిర్ణయించుకోవలసింది వాళ్లే" అన్నారు శ్రీ దేవీలాల్.

సమస్య జటిలమైనది కావటంతో పరిష్కారం అంతసులభంగా కనిపించటం లేదు. సాయంకాలంలోపున శ్రీ చౌతాలా గద్దె దిగకపోతే తాను గద్దె దిగుతానని శపథం చేసిన ప్రధాని ఒకవైపు, ఒకసారి గద్దె దిగితే హర్యానా రాజకీయాల్లో తిరిగి తలఎత్తే అవకాశంలేని పరిస్థితిని ఎదుర్కొంటున్న శ్రీ చౌతాలా, భారతరాజకీయాల నుంచి శాశ్వత నిష్క్రమణను ఎదుర్కొంటున్న ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ మరోప్రక్క మోహరించిన ఈ పరిస్థితిలో బొమ్మై రాయబారం ఎంతవరకూ పరిస్తుందనే విషయాన్ని ఎవరూ చెప్పలేకుండా వున్నారు.

ఇదిలా వుండగా 13 మంది కేంద్ర మంత్రులు శ్రీ చౌతాలాను తిరిగి గద్దె ఎక్కనిచ్చినందుకు అధిక్షేపణగా తమ మంత్రి పదవులకు రాజీనామా చేశారు. కొత్తగా రాజీనామా చేసిన వారిలో విదేశాంగ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్‌కూడ వున్నారు. ఈ కేంద్ర మంత్రులకు తోడు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఒక మంత్రికూడ రాజీనామా చేయడంతో వివాదం వ్యాప్తి చెందుతున్న సూచనలుకనిపిస్తున్నాయి. ఇంతమంది మంత్రులు రాజీనామా చేయటంతో ఇరుకునపడ్డ ప్రధాని తాను ప్రధానిగా కొనసాగుతున్నా, ప్రభుత్వం నడపటం ఎలా అనే మీమాంసలోపడి సాయంత్రంలోపున అమీతుమీ తేలిపోవాలని పట్టుపడుతున్నారు.

ఇదిలా వుండగా తన పుత్రుని పునఃపట్టాభిషేకానికి అధిక్షేపణగా రాజీనామాచేసిన మంత్రులపై ఆగ్రహించిన ఉపప్రధాని శ్రీ దేవీలాల్ వాణిజ్యమంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూపైనా, పౌరవిమానయాన శాఖ మంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌మీదా తీవ్రమైన అవినీతి ఆరోపణలుచేస్తూ వాటిపై దర్యాప్తు జరిపించవలసిందిగా ప్రధాన మంత్రికి లేఖ వ్రాశారు. కాంగ్రెస్ హయాంలోనూ, నేషనల్ ఫ్రంట్ హయాంలోనూ వాణిజ్య మంత్రిగా వున్న శ్రీ అరుణ్ నెహ్రూ ఫాస్టోక్ ఆసిడ్, డైఅమోనియం ఫాస్ఫేట్ కొనుగోలులో అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ ఢిల్లీ శివార్లలోగల ఒక పట్టణం పరిసరాల్లో ఇటీవల రు. 55 లక్షలు విలువగల భూమిని కొనుగోలు చేశారని ఉప ప్రధాని అన్నారు. ఈ ఆరోపణకు ప్రతిస్పందిస్తూ శ్రీ ఖాన్ తాను ఇటీవల అలాంటి భూమిని కొనుగోలుచేసినట్లు ఋజువుచేస్తే ఆ భూమిని శ్రీ దేవీలాల్‌కు బదలాయించగలమన్నారు. శ్రీ దేవీలాల్ చేసిన ఆరోపణలకు సంబంధించిన వివరాలను ఆయన నుంచిగానీ, ఇతరత్రాగానీ సేకరించి వెంటనే దర్యాప్తుకు ఉత్తర్వులు చేయవలసిందని శ్రీ అరుణ్‌నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ ప్రధానికి ఒక సంయుక్త లేఖ వ్రాశారు. పవర్ ఆఫ్ అటార్నీ శ్రీ దేవీలాల్‌కే యివ్వటానికి తాము సిద్ధంగా వున్నామని వారు అన్నారు. ఈ ఆరోపణల ఉదంతం రామాయణంలో పిడకలవేటలా కనిపించినా, ముందుముందు ఇలాంటి పిడకలవేటలు ఇకమీద మమ్మరంగా సాగుతాయనటానికి యిది ఒక సూచన.

ఉపప్రధాని ఇంట్లో ప్రారంభమైన మంతనాలు ఎన్నిగంటలుగడిచినా ఒక కొలిక్కిరాకపోవడంతో ఇంటివెలుపల రాజకీయవర్గాలలో అనేక విధాలైన ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని కోరినవిధంగా గద్దె దిగటానికి శ్రీ చౌతాలా అంగీకరించకపోతే ఏమి జరుగుతుందన్న విషయంపై ఈ ఊహాగానాలు కేంద్రీకృతమయ్యాయి. శ్రీ చౌతాలాను గద్దెదిగమని పార్టీ ఆదేశించవచ్చు. అలాంటి ఆదేశమే జారీ అయితే తామంతా జనతాదల్ నుంచి ఏలిపోయి వేరే ప్రాంతీయ పార్టీ పెడతామని చౌతాలా అనుచరులు ఇంతకుముందే జనతాదల్ నాయకుల సమక్షంలో వివాదాలు చేశారు. వారు అంతపనిచేస్తారన్న విషయంలో ఎవరికీ అనుమానంలేదు. దేవీలాల్ గృహంలో కేంద్రవాయుకులు ఒకవంక మంతనాలు జరుపుతుండగా, హర్యానా జనతాదల్ శాసనసభ్యులు వేరొకవంక ఇష్టాగోష్ఠి సమావేశాలు జరుపుతూ చౌతాలా ఎన్నిక

(మిగతా 8వ పేజీలో)

ముఖ్యమన్త్రాంగం

సం.గ్రే.
హైదరాబాదు 28.4

నేరం-వర్జ్యం

ప్రమోదనామ సం. ఆషాఢ మాసం, బ. దశమి : రా.10.32, భరణి : వ. 3.09, రా. వర్జ్యం: 2.09 నుండి 3.37 వరకు.

ఒక్కక్షణం

పార్టీలో తన బరువు తేల్చుకుంటున్న తావూ



ఈ నెల 9వ తేది ఆదోని రోటరీక్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార సమయాన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదోని ఇన్‌కంటాక్సు ఆఫీసరు శ్రీ బి. అప్పిరెడ్డి ప్రసంగించారు. మాజీ యం.యల్.సి. శ్రీ, బి. చంద్రశేఖరరెడ్డి, క్లబ్ కార్యదర్శి శ్రీ ఆర్.మూల్ చంద్, అధ్యక్షులు శ్రీ సాయినాథరెడ్డి, జిల్లా గవర్నర్ శ్రీ టి.ఓబిరెడ్డి, మాజీ కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాసులురెడ్డి చిత్రంలో ఉన్నారు.

మానభంగం కేసులో చిత్రమైన శిక్ష

విజయవాడ, జూలై 16: మానభంగం కేసులో నేరస్తుడు బెజవాడ శ్రీనివాసరావుకు క్రింది కోర్టు విధించిన 3 ఏళ్ల జైలుశిక్షను 3వ ఎడనవ సెషన్స్ జడ్జి శ్రీ చావ్లా రెండేళ్ళు తగ్గిస్తూ తీర్పు చెప్పారు.

అయితే ఆ నిందితునికి ఒక విచిత్రమైన శిక్ష విధించారు. రెండేళ్ళు జైలుశిక్ష రాజమండ్రి జైలుకు పంపబడే ముందు నిందితుడు ఏడురోజుల పాటు తన కోర్టులో ప్రతిరోజు వచ్చి నిందితులు నిలబడేచోటు జడ్జి కోర్టు చేసేటప్పుడు నిలబడవలెనని ఉత్తర్వులు చేసారు.

ఆ ఉత్తర్వు ప్రకారము జిల్లా జైలు నుండి పోలీసుకానిస్టేబుళ్లతో వచ్చి నిందితులు నిలబడేచోట నిలబడుతున్నారు. శుక్రవారం నిందితుని జడ్జి కాసేపు కూర్చోమనగా కూర్చున్నాడు.

మానభంగం నేరము పాతకోట గ్రామంలోని మామిడితోటలో 1986 ఏప్రిల్ 19వ తేదిన జరిగింది.

కేసును గన్నవరం సబ్ ఇన్‌స్పెక్టరు బనాయించాడు.

ప్రభుత్వము తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ నూరబనేని సీతుమాధవ్ వాదించారు.

ఈ విధం[illegible]కి శిక్ష విధించ[illegible]ని, కన[illegible]స్తున్నారు. [illegible]యిన ఇంధి[illegible]ఏనల్ కోడు ప్రకారము ఇటువంటి శిక్ష మొదటిదేమోనని కూడా అనుకుంటున్నారు.

దౌర్జన్యం కేసులో మహిళకు జరిమానా

విజయవాడ పాత బస్టీలోని ఇంటి యజమాని రోడ్లకు వెంకమ్మ, తన ఇంటిలోని ఒక భాగాన్ని రావి మూకలమ్మ రు. 5000లకు అమ్మి రు. 800లు బకాయి వున్నకొన్నది. అయితే ఎన్ని నెలలైనా తక్కిన సొమ్మును ఇచ్చి రిజిస్టరు చేయించుకోలేదన్న కారణాన వెంకమ్మ తన ఇల్లు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తూ వచ్చింది. ఇచ్చిన బకాయి మొత్తం అడ్జస్ట్ క్రింద సరిపోయిందని, 1989 ఏప్రిల్ 15వ తేదీన కొంతమంది ఆడవారి సహాయంతో దౌర్జన్యంగా మూకలమ్మ సామానులను ఇంటి నుంచి బయట పడవేసి ఆ భాగము ఇంటిపైన తాళాలువేసి పీకిపారవేసిందన్న పిర్యాదుపైన రెండవ టౌన్ పోలీసులు కేసు పెట్టగా రెండవ మెట్రోపాలిటను మేజిస్ట్రేటు శ్రీ కె. రాఘవరావు విచారించి ముద్దాయి వెంకమ్మకు రు. 700లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇంకో నెక్కను క్రింద రు. 200 లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. వసూలైన జరిమానాల మొత్తము నుండి రు. 200లు నష్టపరిహారము క్రింద రావి మూకలమ్మకు ఇవ్వాలని ఉత్తరువు పారించారు.

'అనంత'స్పిన్నింగ్ రీలింగ్ యూనిట్ నితెరిపించండి

అనంతపురం, జూలై 16:

అనంతపురం జిల్లాలో వున్న స్పిన్నింగ్ రీలింగ్ యూనిట్లను మూసివేసే చర్యలలో భాగంగా అనంతపురం యూనిట్‌ని చెప్పాపెట్టకుండా ప్రభుత్వం మూసివేయడంవల్ల గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని, వీరిని పరిగి రీలింగ్ యూనిట్‌కు వెళ్లమని చెప్పడం నిర్లక్ష్యం చేయడమేనని మహిళా కార్మికులు పని కోల్పోతున్నారని, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు కార్మికులపై దౌర్జన్యానికి పూనుకుంటున్నారని, ఇటీవల కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులనై చేయిచేసుకున్నారని జిల్లా పట్టుపరిశ్రమ సంఘం తెలిపింది. ఈ అధికారి నిరంకుశత్వంపై తగిన చర్య తీసుకోవాలని సంఘం డిమాండ్ చేసింది. అనంతపురం యూనిట్‌ని తిరిగి తెరిపించాలని కోరింది.

రాడికల్ పోస్టర్లతో నాకు సంబంధం లేదు

రామగుండం, జూలై 16:

గత వారం రోజుల క్రితం యన్.టి.పి.సి. అధికారులను హెచ్చరిస్తూ జ్యోతినగర్‌లో వాల్ పోస్టర్లు పి.పి.ఐ. (యం.యల్.) పీపుల్స్‌వార్ పేర వెలిశాయి. కాని అట్టి పోస్టర్లు మేము వేసినవికావని ఆ పోస్టర్లకు మాకు ఎలాంటి సంబంధం లేదని, యన్.టి.పి.సి. జ్యోతినగర్‌లోని కాంట్రాక్టరు శ్రీ యం. శంకర్ అట్టిపోస్టర్లు వేశాడని అతనికి ప్రజలే బుద్ధిచెప్పగలరని, రాడికల్స్ పేరిట తిరిగి యన్.టి.పి.సి. లో వాల్ పోస్టర్లు వెలిశాయి.

ఇదిలా వుండగా ఆ వాల్ పోస్టర్లకు నాకు ఎలాంటి సంబంధం లేదని ఆ పోస్టర్లు ఎవరు వేశారో సరైన ఎంక్వాయిరీ చేయకుండా నేనే వేశానని నా పేరు మీద వాల్ పోస్టర్లు వేసి నన్ను అవమానపరచేయడం అన్యాయమని యన్.టి.పి.సి. కాంట్రాక్టరు శ్రీ యం. శంకర్ తెలిపారు. ఒక వేళ అట్టి పోస్టర్లు నేనే వేసినట్లు దర్యాప్తులో తేలితే ఏ శిక్ష విధించినా శిరసావహిస్తానని శ్రీ శంకర్ రాడికల్స్‌కు విజ్ఞప్తి చేశారు. అవినీతికి తలవంచని నేను అవినీతికి పాల్పడుతున్న యస్టీపీసీ డిప్యూటి మేనేజరు శ్రీ కె.యస్. శుక్లాను ఈ సంవత్సరం మే 31 వ తేదిన సి.బి.ఐ. వాళ్ళకు పట్టించానని, అంతే తప్ప అధికారులను బెదిరించే ఏ సంఘటనతో నాకు సంబంధంలేదని ఆయన తెలుపుతూ ఆ వాల్ పోస్టర్లు ఎవరు వేశారో ఎంక్వయిరీ చేసి వారిని శిక్షించాలని నా పేరు మీద నన్ను హెచ్చరిస్తూ వేసిన వాల్ పోస్టర్లు కూడా రాడికల్స్ వేసినవే కాదో పత్రికాముఖంగా తెలుపాలని ఆయన రాడికల్స్‌కు విజ్ఞప్తి చేశారు.

గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఎన్నికలు

రామగుండం, జూలై 16:

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతపు పాత్రికేయుల గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇక్కడి జవహర్‌నగర్‌లోని కేసోరాం సిమెంట్ గెస్టుహౌస్ ఆడిటోరియంలో జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ వేల్పుల నారాయణ (విశాలాంధ్ర), ఉపాధ్యక్షులుగా శ్రీ బి. మారుతి (ఆంధ్రజ్యోతి), ప్రధానకార్యదర్శిగా శ్రీ కళ్ళేపల్లి రామస్వామి (ఆంధ్రజ్యోతి) సంయుక్త కార్యదర్శిగా శ్రీ అల్లంతి సత్యనారాయణ (ఆంధ్రభూమి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ ఎన్. మందుసయ్య (ఉదయం), కోశాధికారిగా శ్రీ శ్రీదాస్యం ఇక్ష్వాక్యు (ఆంధ్రభూమి)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో రామగుండం, గోదావరిఖని పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు ప్రెస్ క్లబ్ గత సంవత్సరం తీసుకున్న కార్యక్రమాలపై సమీక్షాసమావేశం జరిగింది. సమావేశానికి ప్రెస్‌క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ బండారి కిష్టయ్య (ఆంధ్రపత్రిక) అధ్యక్షత వహించగా శ్రీ పిట్టల రవీందర్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) (ప్రధానకార్యదర్శి కరీంనగర్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

క్రొత్తగా ఎన్నికైన ప్రధానకార్యదర్శి శ్రీ రామస్వామి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

రోగులకుసంతృప్తి సేవలందించండి

జగిత్యాల, జూలై 16:

అయిదు నక్షత్రాల హోటళ్లలో లభించే అతిథి సేవలు ఆసుపత్రులలో కూడా లభింపచేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ అన్నారు. కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణంలో బుధవారంనాడు జ్యోతి ఆసుపత్రికి గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్లు ప్రజలతో సన్నిహితం సంబంధాలతో మెలగాలని, రోగులపట్ల ప్రేమ ఆప్యాయతలు అలవరుచుకోవాలని, తమ మానసికస్థితిని మెరుగుపరుచుకొని, రోగుల ఆరోగ్యస్థితిని మెరుగుపరచాలని గవర్నర్ డాక్టర్లకు హితవు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ జి.రాజేశంగౌడ్, శాసనసభ్యుడు శ్రీ టి.జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకుపచ్చకార్డులవారి ఆదాయపరిమితి పెంచాలి

జనగామ, జూలై 16:

ఆకుపచ్చ కార్డులవారి ఆదాయపరిమితిని 10 వేలకు పెంచాలని వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండల ప్రజాపరిషత్ ఇటీవల జరిపిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశానికి ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ శిక్షపతి అధ్యక్షత వహించారు. మండలంలోని 3072 కార్డులను పసుపుపచ్చకార్డులుగా మార్చామని మండల రెవెన్యూ అధికారి శ్రీ సయ్యద్‌ఖాదర్‌అలీ సమావేశంలో తెలిపారు. 2561 మంది కొత్త కార్డులకోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. మండలంలోని మేకలగట్టు గ్రామాన్ని దత్తత చేసుకుని 85 కుటుంబాలవారికి వండ్ల మొక్కలు పంచామని అటవీశాఖ ప్రతినిధి కుమారి టి.లుథియానా తెలిపారు.

మల్కాజ్‌గిరి మంచికి కోట్లు గుమ్మరించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16:

నిధుల కొరత తమ మునిసిపాల్టీలో తీవ్రంగా వుందని, రోడ్లు మరమ్మత్తుకు, కొత్త రోడ్లు వేయడానికి, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పరచడానికిగాను కోట్లాదిరూపాయల నిధులు అవసరమని మల్కాజ్‌గిరి మునిసిపల్ చైర్మన్ శ్రీ జి. సుర్యనారాయణరెడ్డి చెప్పారు. 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'తో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పరిధిలోని పడకొండు మునిసిపల్ చైర్మన్లతో ఆయా మునిసిపాలిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి సహకారమందించేందుకుగాను ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి హామీ యిచ్చారని అయితే ఆరోగ్యకారణాల వల్ల ఆయన అమెరికా వెళ్ళడంతో అది కుదరలేదని ప్రస్తుతం డా. రెడ్డి తిరిగివచ్చిన తర్వాత చైర్మన్ల సమావేశం విషయాన్ని కదుపుతామని ఆయన వెల్లడించారు.

ఏ మునిసిపాలిటీలోనూ లేనంతగా తమ మల్కాజ్‌గిరిలో 'బెటర్ మెంట్' ఛార్జీలను 15 నుండి 10 రూపాయలకు తగ్గించామని శ్రీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు.

మునిసిపాల్టీలోని అభివృద్ధి కార్యక్రమాలకు మిత్రపక్షాల నాయకులు అడ్డంకులు కల్పిస్తున్నప్పటికీ చొరవతో మల్కాజ్‌గిరి మునిసిపాల్టీని ప్రగతిపథంలో నడుపుతున్నామని ఆయన చెప్పారు.

దోమల మందు చల్లేందుకుగాను రెండు లక్షల రూపాయలు వెచ్చించి ఒక మిషన్‌నుకొంటున్నామని అలాగే సెప్టిక్‌ట్యాంక్‌ల నుండి మలిన పదార్థాలను తోడేందుకు 6 లక్షల రూపాయలతో మరొక యంత్రాన్ని తెప్పిస్తున్నామని శ్రీ రెడ్డి తెలిపారు.

జ్యోతినగర్, డిఫెన్స్‌కాలనీ, అమ్ముగూడ, సర్దార్ పటేల్ కాలనీ ప్రాంతాల్లో రోడ్ల పనిని చేపట్టామని గతంలో మౌలాలీ, రసూల్‌పుర్ తదితర ప్రాంతాల్లో రోడ్లను వేయించామని తమ వద్ద పరిమితంగావున్న నిధులను ప్రణాళికాబద్ధంగా పొదుపుగా వాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తమ ప్రాంతంలో 'ఇండస్ట్రియల్

సూర్యనారాయణరెడ్డి

బెల్ట్' లేకపోవడంతో నిధుల కొరత ఎదుర్కొంటున్నామని అయినా ఉన్నంతలో తమ మునిసిపాల్టీని ఆదర్శ మునిసిపాల్టీగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ రెడ్డి వివరించారు.

తమ మునిసిపల్ పరిధిలో ఆర్.టి.సి. బస్సులు నడిచే రోడ్లను ప్రభుత్వం బాగు చేసుకుని, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తే చాలునని అదనంగా నిధులేమీ అక్కరలేదని ఆయన పేర్కొన్నారు. కంట్రాక్టర్ల విషయంలో అన్ని మునిసిపాల్టీలలో వలే కమీషన్లు తీసుకోకుండా నిజాయితీగా పని విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలే 'సర్టిఫై' చేసే పద్ధతిని ప్రవేశపెట్టామని శ్రీ రెడ్డి తెలిపారు.

ప్రస్తుతం తమ మునిసిపాల్టీలో మంచి నీటి కొరత లేనేలేదని ప్రస్తుతం సంతృప్తికరమైన నీటి సరఫరా జరుగుతోందని శ్రీ సూర్యనారాయణరెడ్డి చెప్పారు. గతంలో టి.డి.పి. ప్రభుత్వం తమకు సరైన రీతిలో సహకారం అందించకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని ప్రస్తుతం తమ పార్టీ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారం చేపట్టడంతో అడ్డంకులు తొలగిపోయాయని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైన రీతిలో తమ పైఖరిని రూపొందించుకోవాలి తప్ప అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు జొప్పించరాదని, విమర్శలు సమస్యాపరమైనవిగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. తమ మునిసిపాల్టీ విషయంలో అహర్నిశం శ్రమిస్తున్నామని ప్రజాసమస్యల విషయంలో శ్రద్ధ వహిస్తున్నామని శ్రీ సూర్యనారాయణరెడ్డి వివరించారు.

"కులం, మార్కులశాతం అడ్మిషన్ లిస్టులో ప్రకటించాలి" యస్.యఫ్.ఐ. డిమాండు

ఆదోని, జూలై 16:

ఆదోని అర్బన్ సైన్సుకాలేజీలో ఇంటర్మీడియేటు, డిగ్రీలో వివిధ కోర్సులకు అడ్మిషనులిస్టు ప్రకటించేటప్పుడు విద్యార్థుల పేరు, మార్కులు, కులం తప్ప వివరిగా ప్రకటించాలని పట్టణ యస్.యస్.ఐ. కమిటీ కార్యదర్శి శ్రీ యం. స్వామిదాస్ ఇక్కడ ఎడుదలచేసిన ప్రకటనలో డిమాండు చేశారు.

డొనేషన్లు ఎందుకు వసూలు చేస్తారని అడిగితే, మేము బలవంతంగా వసూలు చేయడంలేదనీ వారు ఇస్తే తీసుకుంటున్నామని యాజమాన్యం సమాధానం చెబుతోందని శ్రీ స్వామిదాస్ అన్నారు. బి.యస్.సి. (యం.పి.సి.), (బి.జెడ్.సి) గ్రూపులకు రు. 2 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు.

మరణం

ఆదోని టి.జి.యల్ పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాలు ఆదోని, తిరుపతి రోటరీక్లబ్ మాజీ ప్రెసిడెంటు శ్రీ సుదర్శనం భార్య శ్రీమతి సి. శ్యామల ఈ నెల 9వ తేదిన హైదరాబాదులో మృతి చెందారు. శ్రీమతి సి. శ్యామల రోటరీక్లబ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేది. ఆమె వయస్సు 49 సంవత్సరాలు.

స్పీడుబ్రేకర్లకై విజ్ఞప్తి

అనేక రోడ్లు ప్రమాదాలు జరుగుతున్న ఎమ్మిగనూరు రోడ్డు (ఆదోని అర్బన్) సైన్సు కాలేజి రోడ్డులో స్పీడు బ్రేకర్లు వేయాలని గతంలో కోరినా ఇంత వరకు వేయలేదని దాని ఫలితంగా ఈ నెల 3 వ తేదీన ఒక బాలుడు తిక్కస్వామిదగ్గర లారీ క్రింద పడిచనిపోవడం జరిగిందని జిల్లా బి.జె.వై. యం. అధ్యక్షులు శ్రీ ఈ. గోవిందరాజులు, పట్టణ బి.జె.వై. యం. అధ్యక్షులు శ్రీ యన్. సోమన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పుడూ వాహనాలతో రద్దీగా ఉండే ఎమ్మిగనూరు రోడ్డులో స్పీడు బ్రేకర్లు లేనందున ప్రాణనష్టం కలిగిందని, వాహనాలు హద్దుమీరి స్పీడులో నడుస్తున్నాయని, వాహనాలకు సూచించు తగు బోర్డులు కూడా లేవని, కాలేజీ విద్యార్థులు కూడా వేగంతో వాహనాలు నడుపుతూ యాక్సిడెంట్లకు గురి అవుతున్నారని వారన్నారు.

ఎమ్మిగనూరు రోడ్డులో (ఎమ్మిగనూరు బస్సు స్టాపింగు స్టేజి నుండి కాలేజి వరకు) తగినన్ని స్పీడు బ్రేకర్లు వేయాలని, ఈ కార్యక్రమం 15 రోజులలోగా జరగాలని లేకున్న భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు యమ్మిగనూరు రోడ్డులో ఒక రోజు "రాస్తా" రోకో నిర్వహిస్తారని వారు కలెక్టరుకు వ్రాసుకొన్న విజ్ఞప్తిలో పేర్కొన్నారు. 40 మంది సభ్యులతో ఆర్డీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వచి, ఆర్డీవోకు మెమొరాండం ఇచ్చారు. (కం)

హరిజనవిద్యార్థులకు పుస్తకాలివ్వండి

రామగుండం, జూలై 16:

ప్రభుత్వ, ప్రభుత్వామోదిత పాఠశాలల్లో చదువుతున్న షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన విద్యార్థులకు రావాల్సిన పుస్తకాలు ఇప్పుడు విద్యాసంవత్సర ఆరంభకాలంలోనే అందిస్తే బాగుండేదని షెడ్యూల్డు కులాలు, షె.తెగల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రతిసంవత్సరం విద్యాసంవత్సరం ఆరంభమై పుస్తకాలందరూ కొన్నాక అక్టోబర్‌లోనో, నవంబర్‌లోనో సప్లై చేస్తున్నారు. దీని వల్ల విద్యార్థులకు ఆ పుస్తకములు సరియైన యోగంగా తయారవుతున్నాయి. ఇచ్చేవి సకాలంలో అందిస్తే విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గడమేకాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిందనే తృప్తి మిగులుతుంది. ప్రభుత్వ నిర్ణయం సఫలమవుతుంది. ఈ సంవత్సరమైనా పుస్తకాలు సకాలంలో అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

దాడులకు నిరాసనగా ఆలేరు బంద్

ఆలేరు, జూలై 16:

ఆలేరు మండలంలో సి.పి.ఐ. (ఎం.ఎల్) పైలా వర్గం వారు చేస్తున్న హత్యలకు నిరసనగా పీపుల్స్‌వార్ (రాడికల్స్) ఈ నెల 9 న బంద్‌కు పిలుపునివ్వారు. హోటళ్ళు, దుకాణాలు,మార్కెట్లు మూసివేశారు. కొన్ని రూట్లలో తప్ప ఆర్.టి.సి. బస్సులు యథావిధి నానడిచాయి. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఆలేరు ఎస్.ఐ. సత్యనారాయణ తెలిపారు.

ధర్నాచేస్తే అరెస్ట్‌చేస్తాం!

నవవర్తి, జూలై 16:

పోలీసు స్టేషన్ల ముందు ధర్నాచేసే వారిని అరెస్ట్ చేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్.పి. శ్రీ అమరాగశర్మ అన్నారు.

లింగాల పోలీసుస్టేషన్ ముందు పీపుల్స్‌వార్ ధర్నా చేయకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. టాడా కింద ఇతర కేసుల్లో సంబంధంవున్న వారిని అరెస్ట్ చేస్తే వారిని వెంటనే కోర్టులో హాజరుపరుస్తామని అక్రమంగా ఎవరిని అరెస్ట్ చేయమని తీవ్రవాద కార్యకలాపాల గురించి తెలుసుకోవడానికి శ్రీ అమరాగశర్మ నవవర్తి వచ్చిన సందర్భంలో తెలియచేశారు.

నవవర్తి మండల కార్యాలయం ముందున్న స్థలం ఎవరూ కొనరాదన్న నక్సలైట్లు కట్టిన బ్యానరు తీసివేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.



వరదబాధితులకు విరాళాల సేకరణ

ధర్మవరం, జూలై 16: (నవవార్త)

ఇటీవల గుంటూరు ప్రాంతంలో వరదలకు గురైనవారిని ఆదుకునే నిమిత్తం అనంతపురంజిల్లా ధర్మవరం పట్టణ యూత్‌కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, ఐ.ఎన్.టి.యు.సి. వారు జిల్లా యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ గిర్రాజు నాగరాజు ఆధ్వర్యంలో ధర్మవరం శిక్కు మాస్టర్ ఏరియర్స్ నుండి వసూలు చేసిన సుమారు 40 వేల విలువ చేయు బియ్యం, చింతచెండు, బిందెలు వగైరా వస్తువులను తీసుకెళ్లి యీనెల 7వ 310 కుటుంబాలవారికి పంపిణీ చేశారు.

వారు శ్రీ గిర్రాజు నాగరాజు ఆధ్వర్యంలో వస్తువులను లారీల ద్వారా గుంటూరులోని నేతాజీనగర్‌కు తీసికెళ్లి ఒక్కొక్క కుటుంబానికి 8 కిలోల బియ్యం, చింతచెండు, ఒక ప్లాస్టిక్ బిందె పంపుతున పంపిణీచేస్తారని యూత్‌కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ.వెంకటావలం తెలిపారు.

అజాగ్రత్తగావున్న అయిదుగురు ఉద్యోగులు సస్పెన్షన్

నంద్యాల, జూలై 16:

నంద్యాల చక్కెర ఫ్యాక్టరీలో పని చేస్తున్న అయిదుగురు ఉద్యోగులను కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ టి.ఎస్. అప్పారావు ఈనెల 10వ తేదిన సస్పెండ్ చేశారు.

చక్కెర ఫ్యాక్టరీలో స్టోర్స్ బయట వున్న రెండు పెద్ద పైపులను ఎవరో దొంగిలించుకుపోవడం సదమూడువేల రూపాయల విలువైన చార్జ్‌డ్ బ్లేడ్స్ 8 కంటెన్సర్ వాటర్‌పైపు కవర్‌లు మాయం కావడంపై ఫ్యాక్టరీ వర్సనల్ ఇన్‌చార్జ్‌గావున్న కర్నూలుజిల్లా కలెక్టర్ ఇటీవల నంద్యాల సందర్శించిన సందర్భంలో ఈ దొంగతనాల గురించి తెలుసుకున్నారు. హటాహటీన ఫ్యాక్టరికి వచ్చి విచారించి దొంగతనాలు జరిగినందుకు తగిన రక్షణబాధ్యత తీసుకోనందుకు అసిస్టెంట్ స్టోర్‌కీపర్ ఎస్. రాంపూర్ణారెడ్డిని, నలుగురు వాచ్‌మెన్‌లకు సస్పెండ్ ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టర్ ఈ చర్య తీసుకున్నందుకు ఫ్యాక్టరీ కార్మిక నాయకులు హర్షం వెలిబుచ్చారు.

ఫ్యాక్టరీ నిర్వహణకు కలెక్టరు స్థాయిలో ఐ.ఎ.ఎస్. అధికారులను నియమిస్తే ఫ్యాక్టరీ సక్రమంగా నడుస్తుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

ఉర్దూటీచర్లను భర్తీ చేయాలని కోరుతూ నారాయణపేటలో ఉర్దూ అభివృద్ధి కమిటీ నిర్వహించిన ఊరేగింపు.

నారాయణపేటలో ఉర్దూటీచర్ల నియామకానికై డిమాండ్

నారాయణపేట, జూలై 16: (నవవార్త)

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట పాఠశాలలో ఉర్దూటీచర్లకొరత తీర్చాలని టీచర్లను నియమించాలని కోరుతూ ఇటీవల స్థానిక ఉర్దూ బచావ్ కమిటీ ఆధ్వర్యంలో దాదాపు వెయ్యిమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి పట్టణ పురవీధులగుండా పెద్ద ఊరేగింపు జరిపారు. ఆర్డీవో కార్యాలయంలో డివిజన్‌స్థాయి మీటింగ్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్.వి.సుబ్రమణ్యంకు వినతిపత్రం సమర్పించారు.

ఉర్దూ టీచర్ల సమస్యను సానుభూతితో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిటీ ముఖ్యులు తమ కార్యాలయానికి వచ్చి తనతో కలిశాక డి.ఇ.ఒతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు తమ వినతిపత్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్లపోస్టులను వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీల వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ఉర్దూ మీడియం విద్యార్థుల భవిష్యత్తు పూర్తిగా పడిపోతున్నదని వారు పేర్కొన్నారు. వెలుమార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందనలేనందున జిల్లా కేంద్రం వెళ్ళి సమస్యసాధనకు ధర్నా చేయాలని నిర్ణయించారు. తొలుత జిల్లా కలెక్టర్ ద్వారా ఈ సమస్య పరిష్కారం కాకుంటే తదుపరి కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఉర్దూ రక్షణ కమిటీ కన్వీనర్ మహ్మద్ ఇస్మాయిల్, కార్యదర్శి అమీరుద్దీన్‌కాదర్ తెలిపారు. (సం)

సహాయానికి ప్రపంచబాంక్ రెడీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16:

రాష్ట్రానికి అన్ని విధాలైన సహాయాన్ని అందించటానికి ప్రపంచ బ్యాంకు సిద్ధంగా వున్నట్లు 11న జరిగిన చర్చల్లో తేటతెల్లమయింది.

విలియం హాంప్రే సారథ్యంలోని ప్రపంచబాంకు ప్రతినిధుల బృందం 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావుతో చర్చలు జరిపారు. రాయలసీమ ప్రాంతంలో భారతీయస్థాయిలో పట్టు పరిశ్రమను అభివృద్ధి పర్చేందుకు, జంటనగరాల్లోని నీటి సరఫరాను మెరుగుపర్చేందుకు, శ్రీశైలం కుడికాల్వ, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పథకాల పూర్తికోసం పంచబ్యాంకు సహాయం అందజేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిం[illegible] బాధితులకు కూడా సహా[illegible]దుకు ప్రపంచబాంకు / మాన్యత వ్యక్తం చేసింది. రెండు,మూడు నెలల్లో సహ[illegible] యముందజేస్తామని శ్రీ హాంప్రే వెల్లడించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

కైదీదాదా	సుభాష్,ప్రశాంత్, మీరా,శ్రీరమణ,ద్వారకామాయి, శిష్‌మహల్,యూదగిరి,ఆరాధన, లక్ష్మీకళ,నవరంగ్,అంబా,గంగ, అప్సర,షాధియేటర్,వెంకటాద్రి, సుష్మ,గీత(రామచంద్రాపురం)
అంతిమవిజయం	అంజలి,సురేష్
చండశాసనుడు	సుదర్శన్35, మీరాడీలక్స్
ముద్దులమేనల్లుడు	నక్షత్రగిరి, మనోహర్,మేనక, శ్రీనివాస(రామచంద్రాపురం)
ప్రేమపావురాలు	సుదర్శన్70
నిశరాత్రి	వెంకటేశ
కర్తవ్యం	శాంతి,రాజేశ్వర్,రామ్
ప్రజలమనిషి	సంధ్య70,సత్యం
ఆడది	దీపక్, శోభన
మనసుమమత	శ్రీనివాస,రామచంద్ర
రౌడీయిజంనశించాలి	దేవి70
నాగపౌర్ణమి	శ్రీనివాస(ఉప్పల్)
సిద్ధార్థ	సంధ్య35
20వ శతాబ్దం	తారకరామ,రాధిక
జగదేకవీరుడుఅతిలోకసుందరి	ఓడియన్,కోదార్క,రాఘవేంద్ర, జ్యోతి(రామచంద్రాపురం); శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
శివ	విజయలక్ష్మి
నారీనారీనడుమమురారి	నర్తకి
చిలిపిపెళ్ళాం	సంపూర్ణ,శ్రీదేవి
ఘటన	స్వామి(నవజ్ నగర్)
కైదీ	శారద(సరూర్‌నగర్)
మామ అల్లుడు	శ్రీలక్ష్మి

హిందీ

జర్మ్	మహేశ్వరి,మంజ, విజన్,షమా,విమల్, శ్యామ్,తిరుమల
షడ్‌యంత్ర	జమ్మద్
దిల్‌దవాడే	ప్యారెజ్,సూరజ్
యాదోంకేమౌసమ్	రామా
గువాహోంకాదేవతా	రామకృష్ణ35, సంగీతాపిక్చర్‌ప్యాలెస్ (రామచంద్రాపురం)
ఖర్లోంకేకిలాడీ	వెంకటరమణ
హూయుల్	సంతోష్,అజంతా, అమరావతి,ప్రతాప్
దిల్	సన్న,నటరాజ్,గోకుల్
జాన్‌బాజ్	పరమేశ్వరి
జవాబ్‌హమ్‌దేంగే	లత
మైనేప్యార్‌కియా	రామకృష్ణ70
పోలీస్‌పబ్లిక్	రాజాడీలక్స్
మర్‌పోతోజిసా	కృష్ణ

ఇంగ్లీషు

అండ్‌గాడ్ క్రియేటెడ్‌వుమన్	షాలిమార్,లాంబా,కమల్, రాజ్యలక్ష్మి(ఉప్పల్)

సోవియట్ యూనియన్‌లో భగ్గుమన్న బొగ్గుసమ్మె

డొనెట్స్క్,(యు.ఎస్.ఎస్.ఆర్.) జూలై 16::

సోవియట్ యూనియన్‌లో బొగ్గుగని కార్మికులు బుధవారం 24 గంటల సమ్మెకుపూనుకున్నారు. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ సమ్మె ప్రధాన కార్యదర్శిగా మళ్ళీ ఎన్నికైన మైఖేల్ గోర్బచెవ్‌కు తలనొప్పిగా తయారయిందనేది వాస్తవం ప్రధానకార్యదర్శిగా ఎన్నికై ఒక రోజు గడవక ముందే జరుగుతున్న ఈ సమ్మె రాజకీయస్వభావాన్ని కలిగివున్నదనేది వాస్తవం. ఈ రోజు జరుగుతున్న సమ్మె వచ్చేనెలలో నిర్మాణం కాబోయే కార్మికసంఘానికి పునాదులు వేస్తుందని భావిస్తున్నారు.

సోవియట్ యూనియన్‌లో విప్లవానికి నాయకత్వం వహించిన వి.ఐ. లెనిన్ నుండి ఇప్పటివరకు ఏ నాయకుని పాలనలో కూడా కార్మిక సంఘం ఏర్పాటు కాలేదు. రష్యా కమ్యూనిస్టుపార్టీ పాలన చరిత్రలో స్వతంత్రసంఘం నిర్మాణాంతా వడం ఇదే మొదటిసారికాగలదు.

సైబీరియాలోని కార్మికులు బుధవారం మొదటిషిఫ్ట్ నుండి సమ్మెలో దిగినట్టు సమ్మె కమిటీ అధికార ప్రతినిధి అలెక్సీ సాలోవెయిన్ చెప్పారు.

ఈ ప్రాంతంలోని దాదాపు 30,000 మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు.

డొనెట్స్క్ ప్రాంతంలోని 250 మంది గని కార్మికులు సమ్మెలో పాల్గొటున్నట్టు వార్తలు తెలియజేస్తున్నాయి. సమ్మె చేస్తున్న వేలాది మంది కార్మికులు పార్టీ ప్రభుత్వ కార్యాలయాల ముందర తమ కోర్కెలకు మద్దతుగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సోవియట్ యూనియన్ ప్రభుత్వం రాజీనామా చేయాలి, పార్టీ కమిటీల అక్రమాలు నశించాలి అనే నినాదాలు కలిగిన బ్యానర్లను కార్మికులు ప్రదర్శించారు.

ఉక్రేనియాకు స్వేచ్ఛకావాలని, కానీ అదేవిధంగా కార్మికుల జీవనపరిస్థితులను మెరుగుపర్చడానికి వారి సమస్యలను పరిష్కరించాలని డొనెట్స్క్ ప్రాంతానికి చెందిన కార్మిక నాయకుడొకరు తెలిపారు. కార్మికులను మానవులుగా గుర్తించటం లేదని ఆయన వాపోయారు.

ఢిల్లీకి శ్రీలంక ప్రతినిధివర్గం!

కొలంబో, జూలై 16:

శ్రీలంక పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఆదివారం న్యూఢిల్లీకి బయలుదేరింది. స్పీకర్ శ్రీ ఏం.హెచ్.మహమ్మద్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

కొన్నిపార్టీలు ప్రతినిధి వర్గంలో చేరరాదని నిర్ణయించుకున్నందున యింతకు ముందు ఈ ప్రతినిధివర్గం బయలుదేరేది లేదని తెలియకుండా వుండినది.

ఇతర దక్షిణాసియా దేశాలకు కూడా ప్రతినిధివర్గం వెడుతుంది. భద్రతాదళాలకు, టైగర్లకు మధ్య యుద్ధానికి దారితీసిన పరిస్థితులను, పోరాటము టైగర్లపైనే కానీ మైనారిటీ తమిళులపై కాదని ప్రతినిధివర్గం వివరిస్తున్నది.

పార్లమెంటులోని నాలుగు తమిళరాజకీయపార్టీలు ప్రతినిధి వర్గంలో చేరలేదు.

సౌదీఅరేబియా పై అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు

నికోసియా, జూలై 16:

ఇటీవల మక్కా తొక్కిసలాటలో 1,400 మంది ముస్లింలు మరణించిన విషయంపై న్యాయస్థానంలో కేసు పెట్టాలని ఇరాన్ జ్యూడీషియరీకి చెందిన అయతుల్లా మొహమ్మద్ యాజ్దీదా డిమాండ్ చేశారు.

ఇందుకు మద్దతు నివ్వాల్సిందిగా ముస్లిం దేశాలలో న్యాయవాదులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో సౌదీ పరిపాలనకు వ్యతిరేకంగా తాను అంతర్జాతీయ న్యాయస్థానాలలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ముస్లింలు మక్కాలో ప్రార్థనలు జరుపుతుండగా సైనికన్న బ్రిడ్జి నుంచి పడుగురు వ్యక్తులు ఈ గుంపుపై పడటంతో త్రొక్కిసలాట సంభవించినట్లు సౌదీఅరేబియా పేర్కొంది.

ఇంటివ్యవహారాలలో ఇతరుల జోక్యం తగదు

కొలంబో, జూలై 16:

శ్రీలంక అంతరంగిక వ్యవహారాలలో ఇతర దేశాల జోక్యాన్ని అనుమతించమని శ్రీలంక అధ్యక్షుడు, శ్రీరణసింఘే ప్రేమదాస చెప్పారు.

ఎల్.టి.టి.ఇ.గెరిల్లాలు, శ్రీలంక భద్రతాదళాలమధ్య జరుగుతున్న ఘర్షణలపై భారత ప్రభుత్వం విచారం ప్రకటించిన విషయం గుర్తుచేసినప్పుడు, ఈ సమస్య భారత్‌కు సంబంధం లేదని శ్రీ ప్రేమదాస స్పష్టంచేశారు.

బయటివాళ్ళకు జోక్యం లేకుండానే శ్రీలంక ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కారం చేసుకోగలదని ఆయన తెలిపారు. ప్రభుత్వాధికారులు, పార్లమెంటుసభ్యులు, ఈ శాన్యప్రాంతీయ సమితి సభ్యుల సమావేశంలో శ్రీ ప్రేమదాస ప్రసంగించారు.

శాంతి పునరుద్ధరణకు ఎల్.టి.టి.ఇ.తో జరిపే చర్చలు తమకు ఆమోదయోగ్యమైన అంతర్జాతీయ సంస్థల సమక్షంలో జరగగలవని ఆయన పేర్కొన్నారు.

తమిళ, సింహళ జాతి పార్టీలు సంస్థలు ప్రతినిధులు చేసిన నివేదికలో ఈ ప్రకటన వెలువడింది.

తమప్రభుత్వం ప్రపంచంలోని అన్ని వర్గాలతో సత్సంబంధాలను కలిగి ఉండాలని కోరుకుంటున్నదని, కానీ, తమ దేశఅంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడాన్ని అనుమతించమని ఆయన చెప్పారు.

భారత్ జోక్యం కోసం ఈ శాన్యప్రాంతప్రజలను తమిళగెరిల్లాలు బలవంతంగా శరణార్థులుగా పంపుతున్నారని ఆయన ఆరోపించారు.

అంతర్జాతీయ సహాయసంస్థ రెడ్ క్రాస్(జ.సి.ఆర్.సి.) ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో లేనిపోరాటంగా ఈ శాన్యప్రాంతానికి ఆహారం, మందులు ప్రభుత్వమే సరఫరా చేయగలదని ఆయన తెలిపారు. లేకుంటే 1987 భారత విమానాలు జాఫ్నాలో ఆహార పొట్లాలను జారవిడిచినటువంటి సంఘటన జరగగలదని ఆయన అనుమానం వ్యక్తంచేశారు.

కొందరు రక్తపాతాన్ని నిష్టించడం కోసం ఇటువంటి ఘర్షణలను ప్రోత్సహిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఎల్.టి.టి.ఇ. ఈశాన్య ప్రాంత ప్రజల నుండి వేరుపడిపోయిందని, వారి నిజస్వరూపం ప్రజలు గ్రహించారని, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం న్యాయానికి అన్యాయానికి మధ్య, సత్యానికి , అసత్యానికి మధ్య జరుగుతున్న వాస్తవాన్ని ప్రజలు తెలుసుకున్నారని ఆయన తెలిపారు.

ఇదిఇలా వుండగా ఉత్తర ప్రాంతంలోని అనేక సైనిక శిబిరాలపై గెరిల్లాలు మెరుపుదాడులు జరిపారని అధికారులు చెప్పారు ఈ దాడులను ఎటువంటి నష్టంజరగకుండా త్రిప్పికొట్టామని వారు తెలిపారు.

విశ్వదర్శనం

"హుందాగా మరణం" జపాన్ వృద్ధుల కోర్కె!

"మరణించే హక్కు మానవునికి వున్నది" అన్నవాదాన్ని లేదా సిద్ధాంతాన్ని ప్రసంద జ్ఞాన్తంగా ఆమోదించి దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తోంది. ఈ సిద్ధాంతం ప్రచారంలోకి వచ్చిన దరిమిలా "హుందాగా మరణించాలని" (డెత్ విత్ డిగ్నిటీ) కోరుకునేవారి సంఖ్య జపాన్‌లో అనూహ్యంగా పెరుగుతోంది. జపాన్‌లో యిందుకోసం ఒక సంఘం కూడా - డెత్ విత్ డిగ్నిటీ' అసోసియేషన్ పేరిట ఏర్పడింది.

తాము అవస్థాపక స్థితిలో పడిపోయి తిరిగి స్పృహలోకి వచ్చే అవకాశాలు లేని సందర్భాలలోను, తాము మృత్యువుకు అతి చేరువలో వున్న సందర్భాలలోను తమ జీవితకాలాన్ని పొడిగించడానికి ఎలాంటి చర్యలూ తీసుకోవలదని కోరుతూ వీలునామాను వ్రాస్తున్నవారి సంఖ్య యిప్పటికి పదిమందికి పైగా చేరింది. "మరణించే హక్కు"ను జపాన్ వైద్య సంఘం కూడా గుర్తించడంతో ఈ సంఖ్య యింకా పెరగవచ్చుననుకొంటున్నారు.

కుటుంబీకులను ఎలాంటి యిబ్బందులు పెట్టకుండా ప్రశాంతంగా కన్నుమూయ వచ్చునని వృద్ధులయినవారు భావించడమే దీనికి కారణమని అంటున్నారు. తన వీలునామాను వైద్య సంఘంతో సమోదు చేయించుకున్న తరువాత తన మనస్సుకు ఎంతో ప్రశాంతత చేకూరిందని ఉత్తర జపాన్‌లోని 70 సంవత్సరాల వృద్ధురాలొకరు వ్రాశారు. ఈ వీలునామాలలోని కోరికలు గౌరవించబడతాయన్న అభిప్రాయాన్ని దేశంలోని 71 శాతం మంది వైద్యులు వ్యక్తంచేశారు.

సిల్-సాల్వాడార్‌లో 12 విడ్డత తల్లులు!

ఎల్-సాల్వాడార్ రాజధాని నగరం శాన్-సాల్వాడార్‌లో రద్దీగా వుండే ఒక వీధిలో కార్మెన్ మార్టినెజ్ అనే 15 సంవత్సరాల బాలిక పేవ్‌మెంట్ మీద నిల్చుని మిఠాయిలు విక్రయిస్తూ వుంటుంది. ఆమె ఎడమచంకలో నెలల వయస్సువున్న పసికూన! కుడిచేతిలో మిఠాయిల బుట్ట! పసికూన ఆమె ముద్దుబిడ్డడు! సాయంకాలం అయ్యే సరికి తనకు తన బిడ్డకు సరిపడినంత సొమ్మును ఆర్జించడం కార్మెన్‌కు గగనమే అవుతుంది. అయినా బిడ్డ కోసమయినా మిఠాయిలను అమ్మి ఎంతో కొంత ఆర్జించడం ఆమెకు తప్పదుంటేదు.

ఎల్-సాల్వాడార్‌లో కార్మెన్ వయస్సులో వున్న పిల్లి తల్లులు వేల సంఖ్యలో వున్నారు. దాదాపు అందరి కథా ఒకటే. మధ్య అమెరికాలోని ఎల్-సాల్వాడార్‌లో ఒకే ఒక కాన్పుల అమెవత్రి ఉండే. అందులో చేరే తల్లులలో అధిక శాతం మంది 12-19 సంవత్సరాల మధ్య వయస్సువారే! దేశంలో 66 శాతం జననాలు మాత్రమే అధికారయుతంగా నమోదువుతున్నాయి. మిగిలిన 34 శాతంలో ఎందరో తల్లులు కార్మెన్ వయస్సువారేనట! ఇంతచిన్న వయస్సులోనే సంసారం చేస్తున్న వారి సంఖ్య దాదాపు అయిదు లక్షలవరకూ వుంటోంది. వీరిలో అత్యధిక సంఖ్యాకులు కార్మెన్ మాదిరిగా వీరిలో చాలామందికి చదవడం, వ్రాయడం రానేరాదు. దేశంలో 15 సంవత్సరాలు నైబడిన స్త్రీలు, పురుషులలో 46 శాతం మంది నిరక్షరాస్యులు యిందులో స్త్రీల ఎక్కువ సంఖ్యలో వున్నారు. చిన్నవయస్సు తల్లులకు పుట్టే పిల్లలలో పుట్టిన ప్రతివేయిమందికి 100మంది రెండో పుట్టినరోజులోగానే చనిపోతున్నారు. ఐక్యరాజ్యసమితి శిశువంక్షేమ సంస్థ ఈ సమస్యను యిప్పుడు కూలంకషంగా పరిశీలిస్తోంది.

వేయిమంది పౌరులను మింగిన లంకపోరు

కొలంబో, జూలై 16:

తమిళగెరిల్లాలకు వ్యతిరేకంగా నెలలో జులుగా శ్రీలంక తూర్పు తీరప్రాంతంలో సైన్యం జరుపుతున్న దాడులలో వేయిమంది సామాన్య పౌరులు హతులయ్యారని ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్ నాయకులు శ్రీ కందయ ప్రేమ్‌చంద్రన్ ఆరోపించారు.

తమిళులు అధికంగా నివసిస్తున్న ఈ ప్రాంతంలో జూన్ 11 నుండి జరుగుతున్న అంతర్గతయుద్ధంలో స్త్రీలు, పిల్లలతో సహా వేయిమంది మరణించారని, సైన్యం జరిపిన హత్యాకాండ ఇంతమందిని పొట్టనపెట్టుకున్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీలంక తూర్పు ప్రాంతంలో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపివేయాలని అధ్యక్షుడు రణసింఘే ప్రేమదాసకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రేమ్‌చంద్రన్ పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులుగా ఉన్నారు. శ్రీలంక ఈశాన్య ప్రాంతంలో గత 24 గంటలలో సైనికులకు తమిళ గెరిల్లాలకు జరిగిన ఘర్షణలో 8 మంది గెరిల్లాలు మరణించినట్టు శనివారం సైనికాధికారులు చెప్పారు. ముల్లైటివ్ జిల్లాకు ఉత్తరప్రాంతంలోని అడవిలో సైన్యం జరిపిన గాలింపు సందర్భంగా జరిగిన ఘర్షణల్లో ఈ తమిళగెరిల్లాలు చనిపోయారని, అనేక మంది గాయపడ్డారని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

ఉత్తర జాఫ్నాలోని పెనిన్‌సులాలో ముగ్గురు సైనికులకు గాయాలయ్యాయని వారు తెలిపారు.

జాఫ్నా కోటలోని సైనిక శిబిరం పై ఎల్.టి.టి.ఇ. గెరిల్లాలు మొర్టార్లు, రాకెట్లతో దాడులు చేశారని, కానీ ఎవ్వరు గాయపడలేదని వారు చెప్పారు.

ఉత్తరవాయునియా జిల్లాలోని సింహళ జాతిప్రజలు అధికసంఖ్యాకులున్న గ్రామంపై తమిళగెరిల్లాలు జరిపినదాడిని హోం నార్లులు త్రిప్పికొట్టారని పైఅధికారులు తెలియజేశారు.

ఇది ఇలా ఉండగా, యాప్పు ట్రింకోమలి జిల్లా విల్‌గామాబద్ల సైనికులు జరిపిన దాడివల్ల గెరిల్లాలు బలోచేట్ రైఫిల్‌ను విడిచిపెట్టి పారిపోయారు.

ఈశాన్య ప్రాంతంలో జరుగుతున్న ప్రస్తుత సంఘర్షణ, విలువైన ప్రాణాలను బలితీసుకుంటున్నదని సగర దినపత్రిక "ది ఐలాండ్" పేర్కొన్నది.

ఈ నెలలోజులుగా జరుగుతున్న యుద్ధంలో ఎల్.టి.టి.ఇ. గెరిల్లాలు ఒక శక్తిగా నిరూపించుకున్నారని వారిని ఓడించటం అంత సులభంకాదని ఆపత్రిక సంపాదకీయంలో వ్యాఖ్యానించారు.

అవినీతి! బంధుప్రీతి!! పక్షపాతి!!!

ఢాకా, జూలై 16:

పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బేనజీర్ భుట్టో అవినీతి, బంధుప్రీతి ఆశ్రితపక్షపాతంతో నిలువెల్ల కూరుకుపోయిందని పాకిస్తాన్ ముస్లింలీగ్ నాయకులు ఎజాజ్ ఉల్ హాక్ ఆరోపించారు.

ఆరు నెలలలోగా శ్రీమతి భుట్టో ప్రభుత్వపతనం ఖాయమని, ముస్లింలీగ్ దాని మిత్రపక్షాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన నొక్కి చెప్పారు. లన్నీ అవినీతి మయమైపోయాయని ఎజాజ్ ఉల్ హాక్ చెప్పారు. ఎజాజ్ ఉల్ హాక్ మాజీ అధ్యక్షుడు జియా ఉల్ హాక్ కుమారుడు.

అయిదురోజుల పర్యటనకోసం ఎజాజ్ ఉల్ హాక్ ఇక్కడికి వచ్చారు. కాశ్మీరీలను రక్షించడంలో శ్రీమతి భుట్టో విఫలమయిందని, ఆయన తెలిపారు. సిమ్లా ఒప్పందం కాశ్మీరీల ప్రయోజనాలకు వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు.

తిరువళ్లువర్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ లిమిటెడ్

మద్రాసు-600 002

(తమిళనాడు ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

టెండరు-కం-వేలం ప్రకటన

లేలాండ్ పైకింగ్ బస్‌లు (సూపర్‌డీలక్స్‌లో సహా) రద్దు చేసిన మరియు పనికిరాని స్టోర్స్ స్క్రాపు ఐటములు మరియు నిరుపయోగమైన టైర్లు యీ క్రింద తెలిపిన విధంగా యీ క్రింది స్థలములలో వేలం వేయబడును.

క్ర. సం.	వివరణ	వేలం జరుగు స్థలం	వేలంతేది మరియు సమయం	టెండరు ఎవరికి సంపాలి	టెండర్లు అందుకొనే ఆఖరుతేది
1.	బస్సులు	ఐ.ఆర్.టి. తారామణి మద్రాసు-113	23-7-90 ఉ.10-30గం.	డిప్యూటి మేనేజరు (మెటీరియల్స్) టి.టి.సి.లిమిటెడ్ మద్రాసు-2	21-7-90 సా. 4-00గం. లోపు
2.	స్క్రాప్స్	టి.టి.సి.లిమిటెడ్ వేలం డిపో	25-7-90 ఉ.10-30గం.	బ్రాంచ్ మేనేజరు టి.టి.సి.లిమిటెడ్ వేలం	24-7-90 సా. 4-00గం. లోపు
3.	బస్సులు	సెంట్రల్ వర్క్‌షాపు టి.టి.సి.లిమిటెడ్ కొత్తపట్టు, తిరుచ్చి-23	26-7-90 ఉ.10-30గం.	డిప్యూటి మేనేజరు (ప్రొడక్షన్) టి.టి.సి.లిమిటెడ్ తిరుచ్చి-23	25-7-90 సా. 4-00గం. లోపు
4.	పనికిరాని టైర్లు	-డిటో-	26-7-90 మ.2-30 గం.	-డిటో-	-డిటో-
5.	స్క్రాప్స్	-డిటో-	27-7-90 ఉ.10-30గం.	-డిటో-	26-7-90 సా. 4-00గం. లోపు
6.	స్క్రాప్స్	టి.టి.సి.లిమిటెడ్ మధురై డిపో	28-7-90 ఉ.10-30గం.	బ్రాంచ్ మేనేజరు టి.టి.సి.లిమిటెడ్ మధురై	27-7-90 సా. 4-00గం. లోపు
7.	బస్సులు	టి.టి.సి.లిమిటెడ్ వ్యాసర్పాడి డిపో	13-8-90 ఉ.10-30గం.	డిప్యూటి మేనేజరు (ప్రొడక్షన్) టి.టి.సి.లిమిటెడ్ మధురై	11-8-90 [illegible]
8.	బస్సులు	ఐ.ఆర్.టి తారామణి మద్రాసు-113	27-8-90 ఉ.10-30గం.	-డిటో-	[illegible]-90 సా. 4-00గం. లోపు
9.	బస్సులు	సెంట్రల్ వర్క్‌షాపు టి.టి.సి.లిమిటెడ్ కొత్తపట్టు, తిరుచ్చి-23	28-8-90 ఉ.10-30గం.	డిప్యూటి మేనేజరు (ప్రొడక్షన్) టి.టి.సి.లిమిటెడ్ తిరుచ్చి-23	27-8-90 సా. 4-00గం. లోపు
10.	పనికిరాని టైర్లు	-డిటో-	28-8-90	-డిటో- మ.2-30గం.	-డిటో-
11.	స్క్రాప్స్	-డిటో-	29-8-90 ఉ.10-30గం.	-డిటో-	28-8-90 సా. 4-00 గం. లోపు
12.	స్క్రాప్స్	టి.టి.సి.లిమిటెడ్ నాగర్‌కోయిల్ డిపో	30-8-90 ఉ.10-30గం.	బ్రాంచ్ మేనేజరు టి.టి.సి.లిమిటెడ్ నాగర్‌కోయిల్	29-8-90 సా. 4-00గం. లోపు

వాహనాలు, రద్దుచేసిన టైర్లు మరియు స్క్రాప్‌లన్నింటిని టెండరు అందుకొనుటకు ఆఖరుతేదీకి అయిదు పనిరోజులకు ముందుగా ఆయా స్థలాలవద్ద తనిఖీ చేసుకొనవచ్చును.

సీలువేసిన టెండర్లు ఆయా ఆఫీసర్లకు ఎదురుగా చూపిన తేదీలలో పై అధికారులకు చేరునట్లు కోరబడుచున్నవి. వాహనం, నిరుపయోగపర్చిన టైర్లు మరియు స్క్రాప్‌ల యొక్క వివరాలతోగల విడివిడి టెండరు ఫారములు ఆయా స్థలములలో లభించును. టెండరు ఫారములను ఒక్కొక్కదానికి రూ. 21-10 పైసలను మనియార్డరు/డిమాండు డ్రాఫ్టు ద్వారా లేదా స్వయముగా చెల్లించి ఆయా స్థలముల నుండి పొందవచ్చును.

మేనేజింగ్ డైరెక్టర్.

DIPR No.1690/MS/90/Imageads.

షేర్ల విలువ మదింపుకు మార్గదర్శకసూత్రాలు

న్యూఢిల్లీ, జూలై 16:

ఒక కంపెనీ ఈక్విటీషేరు యొక్క "న్యాయమైన విలువ" ఎంత అనే విషయంలో పెట్టుబడిదారు సరియైన నిర్ణయానికి వచ్చేందుకు దోహదకరంగా ప్రభుత్వం ఈక్విటీ షేర్ల విలువ కట్టేందుకు, ప్రీమియమును నిర్ణయించేందుకు సమీక్షించి మార్గదర్శక సూత్రాలను ప్రకటించింది. ఆ విధంగా బహిర్గతం చేసిన. ఈక్విటీ షేర్లు జారీ చేయడం ద్వారా పెట్టుబడి మార్కెట్‌లో ప్రవేశించినప్పుడు ఈ మార్గదర్శక సూత్రాలను అనుసరించి ఈక్విటీ షేర్ల విలువను ప్రజలు కూడా మదింపు చేసుకోవచ్చు. సాధారణంగా నికర ఆస్తి విలువ, లాభార్జన స్తోమతు విలువ ఆధారంగా షేరు విలువను మదింపు చేస్తారు. అయితే షేరు విలువను మదింపు చేయడంలో మార్కెట్‌లో ధరలపాత్ర కూడా వుంటుంది.

ఈ మార్గదర్శక సూత్రాల ప్రకారం కంపెనీ నికర ఆస్తి విలువను మొత్తం ఈక్విటీషేర్ల సంఖ్యతో భాగిస్తే ఒక షేరు నికర ఆస్తి విలువ తెలుస్తుంది. కంపెనీ నికర ఆస్తి విలువ ఈక్విటీషేర్ల పెట్టుబడి, రిజర్వు మొత్తాలు కలిపితే వచ్చే మొత్తం నుండి అవసర అప్పులను తీసివేస్తే మిగిలేది కొత్తగా ఈక్విటీషేర్లు జారీ చేస్తే వాటి విలువను కంపెనీ నికర ఆస్తి విలువకు చేర్చడం జరుగుతుంది.

షేరు యొక్క లాభార్జన స్తోమత విలువను యిలా అంచనా వేస్తారు. షేరు లాభాలను కంపెనీ కేపిటలైజేషన్ రేటుతో పోల్చిస్తారు. ఈరేటు మామూలుగా మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలకయితే 15 శాతంగాను వాణిజ్య కంపెనీలకయితే 20 శాతంగాను, మధ్యతరహా కంపెనీలకయితే 17.5 శాతంగాను వుంటుంది. ఒక షేరుకు లాభాన్ని నిర్ణయించేందుకు కంపెనీ పన్ను చెల్లించిన అనంతరం మూడేండ్ల లాభాలపై సగటున సంవత్సర లాభం కనుగొంటారు. దరిమిలా మొత్తం ఈక్విటీ మొత్తంతో సగటు సంవత్సర లాభమును భాగిస్తారు. మార్కెట్‌లో షేరు విలువను దృష్టిలో పెట్టుకుని షేరు యొక్క లాభార్జన స్తోమతు విలువను సవరించడం జరుగుతుంది.

స్వంత విద్యుత్ ఉత్పత్తిసామర్థ్యం పెంచుకున్న 'సెయిల్'

న్యూఢిల్లీ, జూలై 16:

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) స్వంత విద్యుత్ కేంద్రాలు 1989-90 సంవత్సరంలో 394 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశాయి. ఇది ఉత్పత్తి లక్ష్యంలో 95శాతం సాధించాయి. గత సంవత్సరం కంటే అదనంగా 23 శాతం ఉత్పత్తి జరిగిందట్లు సెయిల్ వర్గాల ద్వారా తెలిసింది. వచ్చే సంవత్సరంలో స్వంత విద్యుత్‌ను 467 మెగావాట్ల వరకూ ఉత్పత్తి చేయాలని 'సెయిల్' నిర్ణయించుకుంది. ఈ రంగాన ఇతర విద్యుత్ సంస్థల మీద ఆధారపడడం తగ్గించుకోవాలని భావిస్తోంది. పెద్ద మొత్తంలో విద్యుత్‌ను వినియోగించుకునే బిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా,బోకారో ఉక్కు కర్మాగారాలు అవసరమైన విధంగా ఎక్కువ విద్యుత్‌ను తయారు చేసుకుంటున్నాయి. స్వంత విద్యుత్ నిర్వహణకు ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు వున్నారు. రూర్కెలాలో విద్యుత్ శిక్షణాసంస్థ ఏర్పాటుకు ఏర్పాటు ఏర్పాటు సిద్ధం చేసుకుంది. శిక్షణ భాగంగా 44 మంది అధికారులు 66 మంది అనధికారులకు టాటా సహకారంతో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు, బొకారో, రూర్కెలాలలో జరిగాయి. శిక్షణాకాలంలో అధికారులు, ఫ్రాంచీ, విజ.టి.హెచ్.ఇ.ఎల్. (హైదరాబాద్) విద్యుత్ సంస్థలనుకూడా సందర్శించారు.

వెండి బంగారు ధరల పెరుగుదల

బొంబాయి, జూలై 16:

ఇక్కడ మార్కెట్‌లో గతవారం వెండి బంగారు ధరలు పెరిగాయి. 996 ఫైన్నెస్ వెండి కె.జి. ధర రు.6700 దాటి రు 6776 కు చేరుకుంది. 0.916 ఫైన్నెస్ వెండి ధర రు.6760 వరకు పెరిగింది. ఈ రెండు రకాల వెండి ధరలు వరుసగా రు. 106, రు 108 లు పెరిగాయి.

ఇక పోతే స్టాండర్డు మింట్ బంగారం 10 గ్రాముల ధర రు.3,270 తో ప్రారంభమై, వారం చివరకు రు. 3300 కు చేరుకుంది. ఇందుకు కారణం మార్కెట్‌లోకి వచ్చే బంగారం కొరతే. అయితే మార్కెట్‌కు అక్రమరూపంలో బంగారం రావడం పెచ్చుపెరిగిపోవడంతో కొనడానికి కొనేవాళ్లు యిష్టపడకపోవడంతో ధర రు.32803 పడిపోయింది. అయినా గతవారంలో రు. 15 లు ధర పెరిగింది. 22 క్యారెట్ల ధర ధర కూడా రు.13 లు పెరిగి రు 3006 లు చేరుకుంది.

దేశవాళీ యంత్రాలకు ఎగుమతి ప్రయోజనాలు

బొంబాయి, జూలై 16:

దేశవాళీ యంత్రాలకు కూడా ఎగుమతి అయ్యే వాటికి యిచ్చే ప్రయోజనాలను కల్పించేందుకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 25 శాతం రాయితీసుంకంతో దిగుమతి చేసుకున్న యంత్రాలకు దేశవాళీ యంత్రాలకు మధ్య "తుల్య" స్థితిని తీసుకువచ్చేందుకు ఈ నిర్ణయం జరిగింది. ఆర్థికశాఖ ఆమోదానికి లోబడి, కొత్తప్రాంతాలకు దిగుమతి చేసుకునే యంత్రాలకు కూడా 25 శాతం రాయితీ సుంకం రేటును వర్తింపచేసేందుకు వాణిజ్యశాఖ నిర్ణయించింది.

భారత్‌కు పశ్చిమ జర్మనీ సహాయం

న్యూఢిల్లీ, జూలై 16:

ఈ ఏడాది భారత్‌కు పశ్చిమ జర్మనీ రు. 569 కోట్లు సహాయం చేస్తుంది. ఈ సహాయంలో తేలిక షరతులపై యిచ్చే ఋణం 39.5 కోట్ల జర్మన్ మార్కులు గ్రాంటు సహాయంగా 3 కోట్ల మార్కులు, ఎగుమతులకిచ్చే పరపతి 14.008 కోట్ల మార్కులు వుంటాయి.

వాణిజ్య పంటలపై ఆంధ్రా బ్యాంక్ కార్యక్రమం

రాజమండ్రి, జూలై 16: ఆంధ్రా బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రాబ్యాంక్ రీజనల్ ఆఫీసు క్రెడిట్ మేనేజరు శ్రీ జె.డి ఆర్. విశలోచే ఇక్కడ ప్రారంభించబడిన అరటి, చెరకు, కంద మొదలైన వాణిజ్య పంటల సాగుదలపై నిర్వహించిన మూడు రోజుల కార్యక్రమం 9వ తేదీతో పూర్తి అయింది.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టరు శ్రీ టి. సాంబశివరావు స్వాగతం పలుకగా, సంస్థ అధ్యాపకులు శ్రీ ఎస్. జగన్నాథరావు, వ్యవసాయ పరిశోధనా సంస్థ, కొవ్వూరుశాస్త్రజ్ఞులు శ్రీ డి. మధుసూదనరావు, శ్రీమతి కె. ఉమాజ్యోతి, శ్రీ కె. యజ్ఞనారాయణ సహాయ వ్యవసాయ సంచాలకులు వివిధ అంశాలపై శిక్షణ యిచ్చారు.

ఎరువులను అధికంగా వాడుటవలన భూమిసారం దెబ్బతిని విత్తనములు బలహీనమగుతాయని, ఎరువులను సిఫారసు మేరకు మాత్రమే వాడి అధిక దిగుబడిని పొంది సంటలను తెగుళ్ల బారినుండి కూడా కాపాడు కోవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. (వి)

వాణిజ్యవీధి

అవినీతి ఊబిలో మార్కెటింగ్ సొసైటీ

గుంటూరు, జూలై 16: (నవవార్త): సహకార వ్యవస్థలో ఉన్నతాశయాలతో 1942 లో శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి వంటి పెద్దలు స్థాపించిన జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ నేడు "అవినీతి ఊబిలో కుళ్లుకంపు కొడుతోంది" కొన్నేళ్లుగా పాలకవర్గాల అవమర్యాద కూడా దీనికి ప్రధాన కారణమనవచ్చు. సైగ కొందరు ఉద్యోగులు బదిలీలు లేక, పాతుకొనిపోయి పాలకవర్గాలనే తమ గుప్పిట్లో పెట్టుకొన్నారు. సొసైటీ రద్దుల వర్వం అనంతరం కొద్ది రోజుల క్రితం జిల్లా జాయింట్ కలెక్టర్, సహకార శాఖ జిల్లా అధికారి తదితరులు సొసైటీపై అజమాయిషీ సంపాదించారు.

సొసైటీ వ్యవహారాలను చూడటానికి ముందే ఒక్కొక్కటి వరుసగా వెలుగు చూస్తున్నాయి. ఒక్కో గడి తలుపు తీస్తుంటే (పైలు) దుర్గంధం విరాజిల్లుతున్నదని ఒక అధికారి వ్యాఖ్యానించారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ సురేష్‌చంద్ర, సహకారశాఖ అధికారి ఇతరులు పాత ఆరోపణలపై దర్యాప్తుకు మార్కెటింగ్ సొసైటీ భవనంలోకి వెళ్లిన నిమిషాల్లోనే పలు అవకతవకలు వెలుగు చూడటంతో, ఒక గోడౌన్ కీపర్‌ను, సేల్స్‌మెన్‌ను సస్పెండ్ చేశారు. దాదాపో సస్పెండ్‌ల పర్వం ప్రారంభమైంది. సొసైటీని శుద్ధిచేసేందుకు ఒక అధికారిని బిజినెస్ మేనేజరుగా నియమించనున్నారున్నారు. ఇంతకాలం సొసైటీ ఉద్యోగులే అన్ని పదవులలో ఉంటూ వచ్చారు. లక్షలాది రూపాయల నష్టాల ఊబిలో కూరుకొనిపోయిన ఈ సొసైటీపై అజమాయిషీకి అధికారులు ముందుకు రావడానికి బెంబేలెత్తిపోతున్నారు. లక్షలాది రూపాయల నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగులు కీలకపదవులలో చెలామణీ అవుతున్నారని అధికారులు గుర్తించారు. ఇంతకాలం పాలకవర్గాలు వారిని రక్షిస్తూ వచ్చాయంటున్నారు.

1987 జూన్‌లో మార్కెటింగ్ సొసైటీకి ఎన్నికలు జరిగాయి. అన్ని రకాల సొసై

సైన్స్-సైన్స్



ఫ్యూచర్ హోప్ "జీన్ టెక్నాలజీ!"

మనిషి శరీరంలో లక్ష జీన్‌లు ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటి వరకు కేవలం 1500 జీన్‌లను మాత్రమే గుర్తించగలిగారు. ఈ జీన్‌లను జన్యువులని పిలుస్తున్నారు.

శరీరంలోని జన్యువుల లోపాల వల్ల అనేక రకాలుగా వైకల్యాలు ఏర్పడవచ్చు. అనువంశికంగా వచ్చే రుగ్మతలు ఎన్నో కలుగవచ్చు. బట్టతల, కలర్ బ్లైండ్‌నెస్, హిమోఫీలియా వంటి వ్యాధులే కాకుండా రకరకాల సిండ్రోమ్‌లు రంగంలోకి దిగవచ్చు. వీటికంతా కారణం జన్యులోపాలే. మరి ఆ లోపాలను సరిపరిస్తే ఈ గొడవలు పోవచ్చు కదా అని ఎవరైనా అడగవచ్చు. జన్యువులలోని లోపాలను సవరిస్తే ఏ గొడవా ఉండదు. ఇందులో సందేహమే లేదు కాని అనుకున్నంత తేలికైన పని కాదిది. జన్యువుకు చేసే ఈ చికిత్సనే జన్యు చికిత్స లేదా జీన్ థెరపి అని పిలుస్తారు.

పైగా ఇప్పటి వరకు కనుగొన్న 1500 జన్యువులలో మనం సాధించేది ఏదీ ఉండదు. గుర్తించవలసిన జన్యువులు ఇంకా కొన్ని వందల వేలు ఉన్నాయి. జన్యు చికిత్సలో పరిపూర్ణ స్థాయిని అందుకోవడానికి ముందు మనిషిలోని జన్యువుల గురించి సర్వసమగ్రమైన సమాచారాన్ని మనం సాధించాలి. వాస్తవానికి ఇదే ప్రధానమైన సమస్య. జన్యు చికిత్స తేలికే.

లోపంతో ఉన్న జన్యువును తొలగించి ఆ స్థానంలో ఒక మామూలు జన్యువును ఉంచగల ప్రక్రియను అమెరికన్ శాస్త్రజ్ఞులు సాధించారు. లోపం ఉన్న జన్యువును కూడా సరిచేయవచ్చు. ఈ ప్రక్రియను జీన్ సైలెన్సింగ్ అని కాని జీన్ రిపైరింగ్ అనికాని అనవచ్చు.

జన్యు చికిత్సలకు సంబంధించి గతంలో ఉన్న పద్ధతి ప్రకారమైతే క్రొత్త జన్యువును క్రోమోజోమ్‌తో పెనవేసేవారు. లోపం గల జన్యువు కూడా అలాగే ఉండేది. జన్యులోపాలను ఒక క్రొత్త జన్యువును చేర్చి తొలగించవచ్చని మొదట్లో అనుకున్నారు కాని అది సరికాదని తరువాత తేలింది.

ప్రతి జన్యువూ విశిష్టమైంది కావడం వల్ల ఏ జన్యువుకు ఆ జన్యువే ప్రత్యామ్నాయంగా ఉండగలుగుతోంది. ఒక జన్యువును చేర్చి రకరకాల జన్యు లోపాలను సరి చేయగలమని అనుకోవడం ఎంత పొరపాటో ఇప్పుడు అందరూ గ్రహించగలిగారు.

కొన్ని లోపాలు కొత్త జన్యువులను చేర్చడం వల్ల పరిహరించబడవు. [illegible] జన్యువులను తొలగిస్తే తప్ప కొన్ని వ్యాధులు నయం [illegible] ఉటా శాస్త్రజ్ఞులు సమాధానం చెప్పగలిగారు. [illegible] ఒక డి.ఎన్.ఏ. పీస్‌ను (డి.ఎన్.ఏ. అంటే జన్యు [illegible] గా అయితే డీ ఆక్సీరైబో న్యూక్లియిక్ ఆసిడ్ అని [illegible] పారు. ఈ పీస్ జన్యువులను కణంలోపలికి తీసుకుని వెళ్లడానికి ఒక లాక్సీలాగా పని చేస్తుందని అనుకోవచ్చు. ఈ డి.ఎన్.ఏ. ఒక బాక్టీరియా జీన్‌ను కలిగి ఉంటుంది. ఈ జీన్ కారణంగా క్షీరగ్రంథులు లీథల్ డ్రగ్స్‌ను తట్టుకోగలుగుతుంది. ఈ డ్రగ్స్ ద్వారా ట్రీట్ చేసినప్పుడు లోపభూయిష్టమైన జన్యువులు మృతి చెందుతాయి. ఈ ప్రక్రియను పాజిటివ్ సెలక్షన్ అని పిలుస్తారు.

అయితే కొత్తగా చేరిన జన్యువులు నిర్దుష్ట స్థానంలోనే చేర్చబడ్డాయా అనే విషయం తెలుసుకోవడం ఇంకా సాధ్యపడడం లేదు. లోపం గల జన్యువులను తెలుసుకోవడం కూడా ఇంకా కష్టంగానే ఉంది. ఇందుకోసం హెర్పెస్ సింప్లెక్స్ వైరస్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ చర్య ఎంత వరకు సమంజసమో ఇంకా తెలియకుండా ఉంది.

మానవదేహంలో ఉండే అసంఖ్యాకమైన జన్యువుల రూపురేఖలు, తీరుతెన్నులు, పనితీరు, చర్యాశీలత ఇంకా తెలియవలసి ఉంది. ఈ కారణంగా జన్యు చికిత్సకు సంబంధించి మనం ఇంకా ప్రాథమిక స్థాయిలోనే ఉన్నామని అనుకోక తప్పదు. భవిష్యత్తు మాత్రం ఎంతో ఉంది.

-డాక్టర్ బాబు

ఆలయనిర్మాణంతగదు

లక్నో, జూలై 16:

అయోధ్యలోని వివాదాస్పదమైనస్థలంలో రామాలయ నిర్మాణం తీవ్రమైన పరిణామాలకు దారి తీయగలదని జనతాదళ్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

నాలుగు వామపక్షాలైన సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం), ఆర్.ఎస్.పి., ఫార్వర్డ్ బ్లాక్ నిర్వహించిన "మతసామరస్యం జాతీయసమగ్రత"పదమ్సులో శ్రీ చంద్రశేఖర్ ప్రసంగించారు.

యుద్ధాలలో కన్నా స్వాతంత్ర్యంపొందినప్పటినుండి జరిగిన మతఘర్షణల్లో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు.

దేశ ఐక్యతకు మతఛాందసవాదం చాలా ప్రమాదకరమని ఆయన గుర్తు చేశారు.

తొందరపాటు రాజకీయనిర్ణయాలు రాజకీయస్వార్థం దేశ ఐక్యతకు తీవ్రమైన అడ్డంకులని ఆయన పేర్కొన్నారు.

రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదాన్ని పరిష్కరించడానికి ప్రధాని శ్రీ వి.పి. సింగ్ చేస్తున్న కృషికి తమ ప్రభుత్వం మద్దతు కొనసాగిస్తుందని, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ చెప్పారు.

ఈ సమస్యహిందూ,ముస్లింల మధ్య విబేధాలు సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనేక రాజకీయ పార్టీలు రామాలయనిర్మాణం కోసం గ్రామాలలో ప్రచారంచేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలోని ప్రతిగ్రామంలో వర్యటించి మత సామరస్యంగురించి ఆగస్టు నుండి అక్టోబర్ వరకు ప్రచారం చేయాలని ఆయన కోరారు.

చట్టాన్ని దిక్కించిన వాళ్ళను క్షమించేదిలేదని, ఎవరైనా చట్టానికి అతీతులుకారని ఆయన పునరుద్ఘాటించారు.

సిపియం ప్రముఖనాయకుడు శ్రీ హరికిషన్ సింగ్ సూర్జిత్, కవిశ్రీ తైఫీ అజ్మీ, రచయిత శ్రీ భీష్మసహాని సదస్సుకు హాజరైన వారిలో ఉన్నారు.

విశాలభారతం

యువతి యుక్తికి మృత్యువు హడల్

వారణాశి, జూలై 16:

ఒక యువతి ప్రదర్శించిన తెలివితేటలవల్ల మృత్యుముఖం లోకి అడుగు పెట్టిన వ్యక్తి బయటపడగలిగాడు. సారనాథ్ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. పండ్లు కోసుకోడానికి చెట్టెక్కిన ఒక వ్యక్తి అచెట్టు సమీపాన వున్న కరెంటు తీగను తాకడంతో అతడు విద్యుత్ఘాతానికి గురయ్యాడు. అటువైపుగా వస్తున్న ఒక యువతి ఆ సంఘటనను చూసి వెంటనే స్థానిక విద్యుత్ కేంద్రానికి ఫోను చేయగా వారు అలైనులో విద్యుత్‌ను నిలిపివేశారు. అవ్యక్తిని వెంటనే అనువత్రికి చేర్చి వైద్య సదుపాయాన్ని అందించడంతో అతను మృత్యువువాత నుండి తప్పించుకున్నాడు. అక్కడ గుమిగూడిన ప్రజలు యువతి ప్రదర్శించిన తెలివితేటలను కొనియాడారు.

చేవలేని చండీఘర్ భద్రతా వ్యవస్థ

చండీఘర్, జూలై 16:

ఈ వారంలో అకాలీదళ్ సీనియర్ నాయకుడు శ్రీ బల్వంత్ సింగ్, ఆయన అంగరక్షకులు హత్యకు గురికావటం, బాంబు పేలుడు ఘటనలో ఒక పోలీసుస్టేషన్ సాక్షికంగా దెబ్బతినడం చూస్తే కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘర్‌లో భద్రతావ్యవస్థ తగినంత కట్టుదిట్టంగా లేదనే విషయం మరోసారి తేటతెల్లమవుతుంది.

పౌర జీవనం మామూలుగనే సాగుతున్నప్పటికీ పై రెండు సంఘటనలు వరుసగా జరగటంతో పట్టణంలో భయాందోళనలు వ్యాపించాయి.

చండీఘర్ అంతటా పోలీసులను అప్రమత్తం చేశారు. కొందరు అనుమానితులను ప్రశ్నించే నిమిత్తం అదుపులో నికితీసుకున్నారు.

ఈ విషయమై చండీఘర్ గవర్నర్ నూతన సలహాదారు శ్రీ బలేశ్వర్‌రాయ్‌ని విలేఖరులు ప్రశ్నించగా తొలుత ఆయన బదులిచ్చేందుకు నిరాకరించారు. అయితే విలేఖరులు ఆయనను వదేవదే కోరటంతో సీనియర్ అధికారులతో పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు.

పంజాబ్ ఉగ్రవాదులకు చండీఘర్ సురక్షిత స్థావరమని పేరు గాంచింది. తమ రహస్య స్థావరాలపై పోలీసులు దాడి జరుపుతారేమోనన్న భయంతో ఉగ్రవాదులు సాధారణంగా పట్టణంలో పెద్దపెద్ద నేరాలు చేసేందుకు పాల్పడరని సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు.

కాశ్మీర్‌లో ఒకరి హత్య

జమ్ము, జూలై 16:

కాశ్మీర్ లోయలోని బారాముల్లా పట్టణంలో ఉగ్రవాదులు శనివారం ఉదయం ఒక వ్యక్తిని చంపివేశారు. శ్రీనగర్ పట్టణంలో రెండు గంటలపాటు కర్ఫ్యూను సడలించారు. ఈ సమయంలో ఉగ్రవాదుల హింసకు నిరసనగా ప్రజలు రెండవసారి ప్రదర్శన జరిపారు. గురువారంనాడు కూడా కాశ్మీర్ లోయలో ప్రజాప్రదర్శన జరిగింది.

కాశ్మీర్ వేర్పాటుకుమరోసంస్థ ఏర్పాటు

ఇస్లామాబాద్, జూలై 16:

భారత్‌పై 'వెయ్యి సంవత్సరాల పోరు' అన్న ఒకప్పటి నినాదాన్ని పాక్ సరసరాన జీర్ణించుకున్నట్లు కనబడుతోంది. ఎంతమంది ఎన్నివిధాలుగా నచ్చచెప్పినా పాక్ పురిలో నుండి ఈ పురుగు తొలగిపోయేలా లేదు. ఇప్పటి వరకూ పాక్ కొన్ని ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయమిస్తూ, శిక్షణనిస్తూ, కాశ్మీర్, పంజాబ్‌లలో సంక్షోభానికి ఆజ్యం పోసి అది ఆరిపోకుండా కృషిచేసింది.

ఇప్పుడు అదిశగా మరో అడుగు ముందుకు పడింది. ఏకంగా 'వరల్డ్ కాశ్మీర్ ఫ్రీడం మూవ్‌మెంట్' (డబ్ల్యు.కె.ఎఫ్.ఎం.) పేరుతో ఒక ఉగ్రవాద సంస్థే ఉద్భవించింది. కాశ్మీర్ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ అయూబ్ ఠక్కర్ దీనికి నాయకత్వం వహిస్తున్నాడు. 80వ దశకం ఆరంభంలో ఈయన విశ్వవిద్యాలయ ఉద్యోగానికి తిలోదకాలిచ్చాడు. ఇంగ్లండ్‌లో స్థిరపడ్డాడు.

ఇదిగో క్రొత్తగా డబ్ల్యు.కె.ఎఫ్.ఎం. నెలకొల్పిన దానికి తానే అధ్యక్షుడని ప్రకటించుకున్నాడు.విశ్వవిద్యాలయ అవరణలోనే ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధం ఏర్పడిన తరువాత ఆయన విదేశాలకు వెళ్లిపోయాడు. ఇక్కడ జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలన్నింటినీ ఒకే వేదిక మీదకి తేవడమే తమ సంస్థ లక్ష్యంగా ఆయూబ్ ప్రకటించాడు. దీని వెనకాల పాక్ ప్రత్యక్ష హస్తముందనడానికి ఇప్పటివరకూ సరైన ఆధారాలు లభించకపోయినప్పటికీ లేదని గట్టిగా చెప్పలేని పరిస్థితి నెలకొంది.

డబ్ల్యు.కె.ఎఫ్.ఎం.కు 15 మంది సభ్యుల పరిపాలనా మండలిని కూడా ఆయన ఏర్పరిచాడు. వీరిలో 11 మంది కాశ్మీర్‌కు చెందినవారు కాగా మిగిలిన వారు ఆక్రమిత కాశ్మీరు సభ్యులు. అంతేకాదు 400 మంది సభ్యులకల సాధారణ శాసనసభ ఏర్పాటైంది. శాసనసభ్యులలో 100 మంది పాక్ ఆక్రమిత కాశ్మీర్ కు చెందినవారు. మిగిలినవారు భారత రాష్ట్రంలో సభ్యులు. జమ్ముకాశ్మీర్‌పై భవిష్యత్తులో జరిగే భారత-పాక్ చర్చల్లో తమను కూడా కలుపుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నాడు.

జమ్ముకాశ్మీర్‌లో విశృంఖలంగా కల్లోలం సృష్టిస్తున్న 'జమ్ముకాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్' (జె.కె.ఎల్.ఎఫ్.)కు ఇది గట్టి దెబ్బ అని పలువురు భావిస్తున్నారు. జె.కె.ఎల్.ఎఫ్. అధినేత అమానుల్లా ఖాన్ కాని ఆయన స్థాపించిన ప్రవాస ప్రభుత్వ అధినేత బారిస్టర్ సుల్తాన్ మహమ్మద్ కాని లోయకు చెందినవారు కాకపోవడం దీనికి ప్రధాన కారణం.

లోయకు చెందిన వారు ఉగ్రవాద కార్యకలాపాలకు నాయకత్వం వహించడం వల్ల యువకులు చాలామంది డబ్ల్యు.కె.ఎఫ్.ఎం. వైపు మొగ్గుచూపే అవకాశముంది. తద్వారా జె.కె.ఎల్.ఎఫ్. క్రమంగా తన ప్రాభవం కోల్పోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

బంగ్లాకు పాకిన ఉల్ఫా ఉద్యమం

గౌహతి, జూలై 16:

అస్సాంలో యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (యు.ఎల్.ఎఫ్.ఎ.) ఉగ్రవాదుల కార్యకలాపాలు రాష్ట్రాన్ని దేశాన్ని దాటి అంతర్జాతీయ స్థాయికి చేరుకొంటున్నాయి. ఏదేశాలలో దాడి ఇక్కడ సంక్షోభం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థల్లాగే 'ఉల్ఫా' కూడా తయారైంది. ఎక్కడో ఢాకాలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడ తమ అనుచరులను వ్యాపారస్తులను 'ఉల్ఫా' శాసిస్తోంది.

ముఖ్యంగా పెద్దపెద్ద వ్యాపారస్తులను బెదిరించి డబ్బుగుండెడత ఉల్ఫాకు సర్వసాధారణమైంది. అయితే వారి బెదిరింపులకు లొంగి డబ్బు చెల్లిద్దామన్నా అది మనదేశంలో మాత్రం సాధ్యపడదు. పొరుగుదేశం బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడ వారు చెప్పిన చోట పైకం 'జమ' చేసి రావాలి. లేకపోతే ఉల్ఫా ఉగ్రవాదాన్ని 'సరదాగా' చూపిస్తుంది.

ఎంత పొరుగున ఉన్న బంగ్లాదేశ్ అయినా వీసా పాస్‌పోర్టు మొదలైనవి తీసుకువెళ్లక తప్పదు తరచుగా వెళ్లేవారికి అది ఒక్క పట్టాన అంతు పట్టే తతంగం కాదు. పైగా అధికారుల కళ్లుకప్పి ఆ మొత్తాన్ని భారత కరెన్సీ రూపంలో అందించాలి. దీనికి చెల్లించవలసిన విపాట్లు పడవలసి వచ్చినా ఉల్ఫాకు సంబంధం లేదు. ఒక్కొక్కటీ గార్డ్‌న్‌కు రు. 5 లక్షల చొప్పున ఢాకాలోని ఒక ప్రముఖ హోటల్‌లో మొత్తం జమచేయాలని ఉల్ఫాహుకుం జారీ చేసినట్లు ప్రభుత్వవర్గాలే అనధికారికంగా వెల్లడించాయి.

ఉల్ఫా బెదిరింపులకు పరిమితి లేకుండా ఉంది. చిన్నచిన్న వ్యాపారస్తుల నుండి అంతర్జాతీయ టీ వ్యాపారసంస్థల వరకు 'జరిమానా' చెల్లించక తప్పడంలేదు. ఢాకాలోని 'సోనార్గాం' హోటల్‌లో పైకం జమచేయవలసిందిగా అదేశాలు జారీ అయ్యాయి. శుక్రవారం నాటికి అయా వ్యాపారస్తులు అందరూ పైకం చెల్లించాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకూ ఏ సంస్థా ఈ అదేశించిన మొత్తం చెల్లించనప్పటికీ రాగల మూడునాళ్లు రోజులలో ఈ చెల్లింపులు జరగవచ్చని తెలుస్తోంది. తమ టీ తోటలు ఉల్ఫా పట్టు ఉన్న ప్రాంతాలలోనే ఉండడం దీనికి ప్రధానకారణం. కొందరు టీ తోటల అధికారులయితే ఉల్ఫాకు భయపడి మూటాముల్లె సర్దుకున్నారు కూడా.

ఉల్ఫా వ్యవహార తీవ్రతను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం విషయాన్ని కేంద్రానికి స్పష్టంగా తెలియ చెప్పింది. అంతే కాక బంగ్లాదేశ్ అధికారులతో చర్చించవలసిందిగావిజ్ఞప్తి చేసింది. చాలా కాలం నుండి బంగ్లాదేశ్ బర్మాలు ఈశాన్య భారత్‌తో సేర్పాటు వాదనం స్థలకు శిక్షణా కేంద్రాలుగానే కాక తలదాచుకునే ప్రదేశాలుగా కూడా ఉంటున్నాయి.

ఎకరానికి రు. 5 లక్షల చెల్లింపుకాక అదనంగా అస్సాం అభివృద్ధి నిమిత్తం ఉత్పాదన చేసిన కిలో టీ పొడికి ఒక రూపాయి చెల్లించాలని కూడా హుకుం జారీ అయింది. దీనిపై అందోళన చెందిన 13 టీ కంపెనీల ఉద్యోగులు 'ఉల్ఫా' నాయకులను కలిశారు. దిబ్రూగర్ శివార్లలో జూన్ 11 న వీరి మధ్య సమావేశం జరిగినట్లు తెలియవచ్చింది. అయితే విశేషమేమిటంటే ఇప్పటి వరకు ఏ ఒక్క కంపెనీ నామమాత్రంగాకూడా పోలీసుల వద్ద కంప్లెంటుంట్ ఇవ్వలేదు.

ఇదిలా ఉండగా 'ఇండోబర్మాలిబరేషన్ ఫ్రంట్' పేరుతో క్రొత్త ఉగ్రవాద ఏర్పాటు అయినట్లు తెలియవచ్చింది. ఉల్ఫా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్, యునైటెడ్ నేషనలిస్ట్ లిబరేషన్ ఫ్రంట్‌లు కలసి దీనిని ఏర్పాటు చేశాయి.

ఢిల్లీజనతాదళ్‌లోచిచ్చు

న్యూఢిల్లీ, జూలై 16:

దేశ రాజధాని ఢిల్లీ నగరంలోనే జనతాదళ్‌కు అసమ్మతి అగ్గి రాజుకుంది.

ఇటీవల ఢిల్లీలో దళ్ శాఖ అసమ్మతివాదులు నిర్వహించిన సమావేశంలో పక్తలందరూ ఏకకంఠంతో ప్రస్తుత దళ్ కార్యవర్గాన్ని తొలగించి పునర్నిర్మించాలని ఘాటుగా చెప్పారు. దళ్ ఎం.పి.లు., మాజీ ఎం.పి.లు.మెట్రోపాలిటన్ కౌన్సిల్, మున్సిపల్ కార్పొరేషన్, ఎన్.ఎం.డి.సి.లలో 1977 నుండి దళ్ స్థాపన వరకూ వున్న దళ్ సభ్యులు, జనతాదళ్ భాగస్వామ్య పార్టీలైన జనతా, లోక్‌దళ్ (ఎ), లోక్‌దళ్ (బి), జనమోర్చాలలో ఆ కాలంలో వున్న ప్రదేశ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో కూడిన ఎలక్టొరేట్ కాలేజ్ నుండి కొత్త 'దళ్' కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని వారు దళ్ జాతీయ అధ్యక్షుని కోరుతూ వారు తీర్మానాన్ని చేశారు.

తాత్కాలిక ప్రాతిపదికపై ఏర్పాటుచేసిన ప్రస్తుత దళ్ కార్యవర్గం అత్యంత బలహీనంగావుందని, కాంగ్రెస్ (ఐ) మత తత్వశక్తుల సవాళ్లను ఎదుర్కొనలేక పోతోందని వారు విమర్శించారు.

బి.జె.పి. కానీ, కాంగ్రెస్ కానీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దేశ రాజధానిలో అధికారాన్ని కైవసం చేసుకుంటే అది ఆత్మహత్యా సదృశ్యం కాగలదని,కనుక ఆ ఎన్నికలు 'దళ్'కు జీవన్మరణ సమస్య వంటివని మాజీ ఎం.పి. శ్రీ చౌదరి బ్రహ్మప్రకాశ్ యీ సమావేశంలో పెర్కొన్నారు. "నాకు పదవులపై ఆశలేదు. ఈ పార్టీల సవాళ్లను ఎదుర్కొనేవిధంగా దళ్ పటిష్ఠంగా రూపొందాలన్నదే నా ఆకాంక్ష" అని ఆయన అన్నారు. ప్రస్తుత ఢిల్లీ దళ్ అధ్యక్షుడు శ్రీ వీరేశ్ ప్రతాప్ చౌదరి తనంతతానుగా నిర్ణయాలుచేస్తూ జనతాదళ్‌ను తన జేబులో బొమ్మగా తయారు చేశారని, ఆ పదవికి నామినేట్ అయిన శ్రీ వీరేశ్ ప్రతాప్‌ను తొలగించి, తాత్కాలిక కార్యవర్గాన్ని రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశమంతటా పార్టీ వ్యవస్థలో మార్పులు చేసి ఢిల్లీ శాఖను వదిలివేయడం దురదృష్టకరమని మాజీ ఎం.పి. శ్రీ కిశోర్‌లాల్ విమర్శించారు. ఢిల్లీ నియోజకవర్గాలను పునర్విభజించకుండా ఎన్నికలు నిర్వహిస్తే దళ్ కార్యకర్తలు జైల్ భరో ఉద్యమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపు యిచ్చారు. ఢిల్లీలో ప్రస్తుత నియోజకవర్గాల పరిధి, వాటి జనాభా కారణంగా ఒక మెట్రోపాలిటన్ కౌన్సిలర్ 45వేల మందికి ప్రాతినిధ్యం వహిస్తుండగా మరో కౌన్సిలర్ 3.5 లక్షల మందికి ప్రతినిధిగా వుండవలసి వస్తోందని, అందువల్ల నియోజకవర్గాల పునర్విభజన అత్యంత ఆవశ్యకమైన విషయమని శ్రీ లాల్ వివరించారు.

జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. బొమ్మై యీ నెలాఖరులోగా ఢిల్లీ దళ్‌ను పునర్వ్యవస్థీకరించకపోతే ఆగస్టు 9 నుండి దళ్ కార్యకర్తలు "నిజమైన" దళ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోగలరని మెట్రోపాలిటన్ కౌన్సిలర్ శ్రీ సన్వల్‌దాస్‌గుప్తా హెచ్చరించారు.

స్థానికస్థాయిలో ప్రస్తుత నాయకత్వానికి, పార్టీ వ్యవస్థకు వ్యక్తి పలకాలని మెట్రోపాలిటన్ మాజీ కౌన్సిలర్ శ్రీ మీర్జాసిద్దికి ఆలీ పిలుపు యిచ్చారు. దళ్ విధానాలు, సూత్రాలు, ఆచరణాత్మక కార్యక్రమాల ఆధారంగా కొత్త వ్యవస్థ ఏర్పడాలని ఆయన అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీచేసిన చాందినీ చౌక్ స్థానంలో దళ్ పరాజయానికి ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ వీరేశ్ ప్రతాప్ చౌదరి కారణమని ఆయన ఆరోపించారు. "మరో నాయకుడు వుండివుంటే ఆ స్థానాన్ని మనం తప్పకుండా గెలిచి వుండేవాళ్ళం" అని ఆయన అన్నారు. ప్రస్తుత ఢిల్లీ దళ్ నాయకత్వం అన్నివిధాలా ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శిం[illegible] అధ్యక్షుడు శ్రీ వీరేశ్ ప్రతాప్ [illegible] యింటి మట్టా తిరగడానికే సమయం సాలటంలేదని, ఆయన కార్యకర్తలను కలవడమేలేదని శ్రీ ఆలీ విమర్శించారు.

ఢిల్లీ రాజకీయాలను అవగాహన చేసుకున్న వ్యక్తికి ఢిల్లీ దళ్ నాయకత్వం ఒప్పగించాలని ఢిల్లీ జనతాదళ్ సంఘ సభ్యుడు శ్రీ షాయిద్‌ఖాన్ డిమాండ్ చేశారు.

ప్రస్తుత దళ్ కార్యవర్గాన్ని రద్దు చేసి పునర్నిర్మించాలనే తీర్మానాన్ని శ్రీ రాంకుమార్ జైన్ ప్రవేశపెట్టారు. ప్రస్తుత కార్యవర్గం ప్రజల సమస్యల గురించి పోరాడడానికి బదులు ఎన్నికైన మంత్రుల స్వార్థత కార్యక్రమాలకే పరిమితమైపోయిందని ఆయన విమర్శించారు.

డి.ఎం.కె.కు కాంగ్రెస్ 'హస్తం'

మద్రాసు, జూలై 16:

శ్రీలంక తమిళులకు మద్దతుగ ఈ నెల 20 వ తేదీన ద్రవిడ మున్నెట్రక జగం జరుపతలపెట్టిన బంద్‌ను కాంగ్రెస్ (ఐ) వ్యతిరేకించదని ఆపార్టీ అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి ప్రకటించారు. శ్రీలంక తమిళలపట్ల సానుభూతితో మాత్రమే యీ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

దీనికి ప్రత్యేక ప్రయోజనంలేదని, యిది ప్రజలను మోసగించడానికేనని విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ రామమూర్తి అన్నారు.

శ్రీలంక విషయమై 1987 లో శ్రీ ఎమ్.జి. రామచంద్రన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోడ్డు రైలు, విమాన ట్రాఫిక్‌లతో సహా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బంద్ లాంటిదే 20 వ తేదీన కూడా తలపెట్టిన దృష్ట్యా రాష్ట్రంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధిని తాను కోరినట్టు ఆయన తెలిపారు.

"శ్రీలంక సమస్య అంతర్జాతీయమైనదని కాబట్టి తాను తోక్యం కల్పించుకోవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందుచేత దౌత్యపరమైన ఒత్తిడులద్వారానే తమిళుల పూచకోతను అపగలంగానీ, ఈ విషయంలో కేంద్రం గట్టి చర్యలు తీసుకోవాలంటే బంద్‌లు ఉపయోగపడవని" ఆయన అభిప్రాయపడ్డారు.

ఈలం విషయంలో డి.ఎం.కె. అనుసరిస్తున్న ఆస్థిరత్వ విధానాలను ఆయన తప్పపట్టారు.

ఈశాన్య ప్రాంతానికి స్వయం ప్రతిపత్తి కల్పించే విషయంలో శ్రీ కరుణానిధి ఎటువంటి చర్యలు తీసుకుంటారో విశదపరచాలని ఆయన కోరారు.

పంజాబ్‌లో10మంది మృతి

చండీఘర్, జూలై 16:

పంజాబ్‌లో శనివారం రాత్రిమండి జరిగిన వివిధ సంటనలలో నలుగురు ఉగ్రవాదులు, ఒకే కుటుంబంలోనే నలుగురు వ్యక్తులతో సహాపదిమందిసహా పోగా 2,15,000రూపాయల విలువగలిగిన ఆస్తి దోపిడి జరిగింది. తరన్ తరన్ పోలీస్‌జిల్లా మానాగ్రామంలోని పొలాలలో బుల్లెట్ గాయాలతో ఉన్న బలదేవ్‌సింగ్ అనేవ్యక్తి శవాన్ని ఆదివారం ఉదయం పోలీసులు కనుగొన్నారు.

బటాలా పోలీస్ జిల్లా కోటాలా సుబా సింగ్ గ్రామంలో చనిపోయిన తారా మషి, భజన్‌సింగ్ శరీరాలలో కూడ బుల్లెట్లుదిగాయని, ముఠాయుద్ధాల వల్ల ఈ హత్యలు జరిగాయ.. పోలీసులు భావిస్తున్నారు. ఇదిఇలా వుండగా ఖలిస్తాన్ కమెండో ఫోర్సు ఈ హత్యలకుతామ ముఖ్యులమని ప్రకటించింది.

తరన్ తరన్ పోలీస్ జిల్లావనిముల్తా గ్రామ సమీపంలో గుర్తుతెలియని ఇద్దరు ఉగ్రవాదులను భద్రతాదళాలు కాల్చివేసాయి.

సంఘటన స్థలం నుండి ఒక ఎ.కె. 47 తుపాకిని, రెండుమ్యాగజైన్‌లు, 300 మందుగుండును పోలీసులు స్వాధీనంచేసుకున్నారు

ఇతరులకు వెలితే వెలి!

నాసిక్‌కు చెందిన జైన సన్యాసిని లిద్దరు విదేశీ పర్యటనకు బయలుదేరడం మతవర్గాల్లో సంచలనం కలిగించింది. విశేషమేమిటంటే గత ఏడాది శ్రమక్ సంఘానికి చెందిన మధుస్మిత, జయస్మిత అనే ఈ ఇద్దరు సన్యాసినులు అమెరికా పర్యటనకు వెళ్ళి, మత బహిష్కరణకు గురయ్యారు. అయినప్పటికీ మళ్ళీ వీరిద్దరూ మూడు దేశాల పర్యటనకు బయలుదేరారు. దీని వెనుక కథ ఇలా వుంది. జైన సాధువులు, సన్యాసినులు వాహనాలలో పర్యటించకూడదు. ఇది మత అహింసా సిద్ధాంతాన్ని ఉల్లంఘించడమవుతుంది. విమానం ప్రయాణిస్తూ కంటికి కనిపించని ప్రాణులను చంపివేస్తుంది కనక, జైన సన్యాసులు అందులో ప్రయాణిస్తే హింసకు పాల్పడినట్లే అవుతుందని జైనుల భావన. ఈ నియమావళిని మధుస్మిత, జయస్మిత ఉల్లంఘించారని శ్రమక్ సంఘం భావించింది. దీనిపై మధుస్మిత మాట్లాడుతూ, విమానం వల్ల ప్రాణులు చనిపోవడం నిజమే, అయితే విదేశాల్లో జైన మత ప్రచారం వల్ల పెద్ద ఎత్తున హింస జరగకుండా చేస్తున్నామని అన్నారు. అలాగే అక్కడి మాంసాహారులను, శాఖాహారులుగా మార్చి మత అహింసా సిద్ధాంతానికి తోడ్పడుతున్నామని ఆమె చెప్పారు. వాహనాల్లో ప్రయాణించడంవల్ల బ్రహ్మ చర్యత్వ నియమాన్ని కూడా అతిక్రమించినట్లేనని మతం చెపుతోంది. ఎందుకంటే వాహన ప్రయాణాల్లో పురుషుల స్పర్శ తగిలే ప్రమాదం వుండడమే. ఆపరేషన్ నిర్వహించడం వంటి అత్యవసర విషయాల్లో ఈ నియమం వర్తించదని మధుస్మిత తెలిపారు. మతపర ప్రయోజనాల కోసం సన్యాసినులిద్దరూ గత సంవత్సరం అమెరికా వెళ్లి రావడాన్ని శ్వేతాంబర స్థానక్వాసి జైనులు ముఖ్యంగా యువ సన్యాసులు నమ్మలేదు. అయినప్పటికీ వారిని వెలివేశారు. గత బుధవారం విదేశీ పర్యటనకు బయల్దేరడానికి మధుస్మిత, జయస్మితలు మతాచారం ప్రకారం నాసిక్ నుండి బొంబాయి కాలినడకనే వచ్చారు. అంటే పాస్‌పోర్టు కార్యాలయానికి వాహనంలో వెళ్ళి, విమానాశ్రయానికి మాత్రం నడిచి వెళ్ళారు.

మధుస్మిత ఇటీవలే పూనా యూనివర్సిటీ నుండి ఎమ్మే డిగ్రీ పుచ్చుకున్నారు. సంఘ బహిష్కరణకు గురయ్యాక సన్యాసినులిద్దరికీ భతెవార అనేన్యాయవాది ఆశ్రయమిచ్చారు. గ్లాడ్‌విన్, పెట్రోల్యుకా, తియానన్మెన్ స్క్వేర్ ఘటనల

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నది సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

విజయ పథంలో విలువలు

ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ రాజీనామా సంకల్ప విరమణకు దారితీసిన పరిణామాలు మన జాతీయ రాజకీయాల నైతిక పునాదులు గట్టి పడుతున్నాయనుకోవడానికి ఆస్కారం కలిగించాయి. ప్రధాని ఎక్కుబెట్టిన రాజీనామా అస్త్రం సత్ఫలితాలని స్తున్న సూచనలు గోచరిస్తున్నాయి.

నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలు, ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న బి.జె.పి.వామపక్షాలు వి.పి. సింగ్ కొనసాగాలని ఒక్క కంఠంతో కోరడం నైతిక రాజకీయాలకు లభించిన ఘనవిజయంగా పరిగణించవలసి వుంటుంది. ఫ్రంట్ భాగస్వామ్యపక్షాల అధ్యక్షవర్గ సమావేశం ప్రధానికి సంపూర్ణమయిన మద్దతు ప్రకటించడంతో బాటు నైతిక ప్రజాస్వామిక మూల్యాల విషయంలో ఎంత మాత్రం రాజీపడవద్దని ఆయనకు సూచించడం గమనించవలసిన అంశం. అంతేకాదు, ఎంతగానో వచ్చజెప్పిన మీదట రాజీనామా సంకల్పాన్ని విరమించుకున్న వి.పి. సింగ్, చౌతాలా సంగతి తక్షణమే తేల్చవలసిందని జనతాదళ్ తాత్కాలిక అధ్యక్షుడు ఎన్. ఆర్. బొమ్మయ్‌ని కోరడం కూడా మెచ్చదగిన అంశమే. ప్రధాని రాజీనామా యోచనను మానుకోవడంతో సమన్య సమసిపోయిందని సంబర పడిన ఉపప్రధాని దేవీలాల్, ఆయన ముద్దుల తనయుడు చౌతాలా విలువల రాజకీయాల అమృతభాండాన్ని నేలకు కొట్టి తునాతునకలు చేసి వికటాట్టహాసం చేయడానికి ఆస్కారం కలుగబోదని వి.పి.సింగ్ వైఖరిని బట్టి వెల్లడి అవుతున్నది.

ఈ సంపాదకీయం వ్రాస్తున్న సమయానికి సంక్షోభసాగర మథనం పరిసమాప్తికాలేదు. ఉపప్రధాని దేవీలాల్‌ను ఒప్పించి చౌతాలాను మళ్లీ గద్దె దింపించేందుకు జనతాదళ్ పెద్దలందరూ ఓపికగా ప్రయత్నిస్తూ వున్నారు. అభినవ ధృతరాష్ట్రుడు తనయుడి రాజ్యత్యాగానికి ససేమిరా అంగీకరించడం లేదు. అయితే చౌతాలా మళ్లీ రాజీనామా చేయడమో లేక గవర్నర్ చేత రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయించే ఏర్పాటేదైనా జరిగితే గాని జనతాదళ్ దేవదానవ సమరంలో విలువల రాజకీయాల వేల్పులకు సంపూర్ణ విజయం లభించినట్టు కాదు.

ఇదిలా వుండగా హర్యానా ముఖ్యమంత్రిగా ఓం ప్రకాష్ చౌతాలా పునః పట్టాభిషేక నాటకంలో ప్రధాని వి.పి.సింగ్‌కు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎటువంటి సంబంధంలేదని, ఆయనకు తెలియకుండానే ఉపప్రధాని ఈ నాటకాన్ని నడిపించారని ఋజువు అవుతున్నదని, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా సమర్పించవలసిందని ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ తనను ఆదేశించలేదని, ప్రధాని ఆవిధంగా కోరుతున్నట్టు "తావూ"యే తనతో అన్నారని హర్యానా మాజీ ముఖ్యమంత్రి బనారసీదాస్ గుప్తా స్పష్టంచేశారు.

ఉప ప్రధాని దేవీలాల్ మితిమించిన పుత్ర వ్యామోహంతో జరిపించిన చౌతాలా పునః పట్టాభిషేకపర్వం ఒక విధంగా మంచికే జరిగిందని భావించవచ్చు. గత ఏడు మాసాలుగా ఫ్రంట్ ప్రభుత్వానికి తలనొప్పిగా, దాని ప్రతిష్ఠకు, ప్రధాని విశ్వనాథ ప్రతాప్‌సింగ్ పరువుకు నష్టంగా పరిణమించిన ఉప ప్రధాని దేవీలాల్ వ్యవహారం అటో ఇటో తేలిపోవడానికి ఇప్పుడు అవకాశం కలిగింది. ఇంతకాలం జనతాదళ్ అంతరంగిక వ్యవహారంగానే పరిమితమౌతూ వచ్చిన దేవీలాల్ దుడ్డుకర్ర వ్యవహారశైలి ఇప్పుడు ఫ్రంట్ ప్రభుత్వ మనుగడకు, జాతీయ స్థాయిలో ఇప్పుడిప్పుడే గూడుకట్టుకొంటున్న విలువల ప్రాతిపదిక రాజకీయాలకు వెనునవాల్‌గా పరిణమించింది.

అందుచేత అటు ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలు ఇటు బి.జె.పి. వామపక్షాలు కూడ ప్రధాని వి.పి.సింగ్ కాళ్లకు అడ్డుపడుతున్న ఈ బండరాయిని బలంగా పక్కకు తొలిగించే పనికి సమకట్టడం ఎంతయినా హర్షించదగిన పరిణామం. అంతేకాదు చౌతాలా గద్దె దిగకపోతే తాము మంత్రివర్గంలో కొనసాగబోమంటూ పరంపరగా రాజీనామాలు సమర్పించిన పదిహేను మంది కేంద్రమంత్రులు ఈ ఘట్టంలో నైతిక రాజకీయ విజయ విలాసానికి ఎంతగానో దోహదపడుతున్నారని భావించ వలసి వుంది. వారు రాజీనామా అస్త్రాలను అంతవడిగా సంధించి వదిలివెట్టి వుండకపోతే ఈ సంక్షోభం ఇన్ని రసవత్తరమయిన మలుపులు తిరిగేది కాదు.

కాంగ్రెస్ పాలనలో విలువలు అడుగంటి పోయాయని, అవినీతి అప్రజాస్వామిక రీతులు పరాకాష్ఠకు చేరుకొన్నాయని చెప్పి విలువల ప్రాతిపదిక రాజకీయాలను ప్రతిష్ఠిస్తామని వాగ్దానంచేసి కాంగ్రేతర పక్షాలన్నీ కనీవినీ ఎరుగని ఐకమత్యంతో ఫ్రంట్ ప్రభుత్వాన్ని నెలకొల్పుకున్నాయి. ఈ ప్రభుత్వానికి సరయిన సారథిగా విశ్వనాథప్రతాప్‌సింగ్‌ను ఎన్నుకొని ఆయనకు కిరీటాన్ని తగిలించాయి. అయితే దేవీలాల్,చంద్రశేఖర్ వంటి వారి అవరోధ ధోరణులు శృతిమించి విలువల ప్రాతిపదిక విధానాలకు తీవ్రమయిన సవాలు ఎదురయింది. దేవీలాల్ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన క్షణం నుంచే విలువల ప్రాతిపదిక రాజకీయాలను ఎద్దేవాచేస్తునే వున్నారు. ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ విలువలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండగా దేవీలాల్ ప్రభృతులు విలువల వలువలు వూడదీసే వర్గానికి ప్రతినిధులుగా ఋజువు పరచుకుంటున్నారు. ఇప్పుడు కాంగ్రెసేతర పక్షాలన్నీ కలిసి విశ్వనాథప్రతాప్‌సింగ్‌కు వెన్నుదన్నుగా నిలవడంచూసి దేవీలాల్ వర్గీయులు బుద్ధి తెచ్చుకుని ప్రధాని చెప్పినట్టు నడచుకోవడానికి సిద్ధపడాలి. లేదా నెత్తిన కొంగు వేసుకొని ఫ్రంట్ ప్రభుత్వం నుంచి నిష్క్రమించనైనా నిష్క్రమించాలి. ఈ రెండూ కాకుండా జనతాదళ్‌లో తమకున్న బలంతో ఫ్రంట్ ప్రభుత్వాన్ని పతన మొందించే విచ్ఛిన్నకర మార్గాన్ని వెతుక్కునే దుస్సాహసానికైనా ఒడిగట్టాలి. ఈ మూడు ప్రత్యామ్నాయాలలో వారు దేనిని ఎంచుకుంటారో కొద్ది రోజులలో తేలిపోతుంది.

వనమహోత్సవాలు అడవుల విధ్వంస కార్యక్రమాలు

అకాల వర్షాలు- అతివృష్టి- అనావృష్టి- తుపానులు- వరదలు- మండే ఎండలు- వంటి ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణ సంక్షోభానికి దిమ్మెలే. భూమి మీద నివసించే ప్రాణికోటికి రక్షా కవచంలా పనిచేస్తున్న ఓజోన్ పొరకే రంధ్రాలు పడి క్షీణించే ప్రమాదమేర్పడింది. పర్యావరణ పరిరక్షణకు చెట్టు పెంచడం ముఖ్యమైన చర్య తుపానులు, వరదలు వల్ల ప్రకృతికంగా వచ్చే నష్టాలను పరిమితం చేయడానికి, తగ్గించడానికి అడవుల పెంపకం ఒక శాశ్వత చర్య. ప్రపంచ బ్యాంకు నుండి వచ్చే నిధులను యిటువంటి శాశ్వత చర్యలనిమిత్తం వినియోగించడం భావిరక్షణ చర్య కాగలదు. ఓజోన్ పొరను విధ్వంసం చేసి విల్లువడవేసే క్లోరోఫ్లూరో కార్బనులనుండి పర్యావరణను పరిరక్షించేందుకు బాధ్యత వహించడంలో అభివృద్ధి చెందిన దేశాలకూ అభివృద్ధి చెందని దేశాలకూ మధ్య విక్షతను పాటించుతున్న మాంట్రియల్ ప్రోటోకోల్స్‌లోని నిబంధనను యిప్పుడు సవరించినందున విక్షతను తొలగించినందున భారతదేశం యిప్పుడు ఆ ప్రోటోకోల్ (ఒప్పందం) మీద సంతకం పెట్టవచ్చని పెట్టాలని అటవీశాఖ పర్యావరణ శాఖల కేంద్ర మంత్రి శ్రీమతి మేనకా గాంధి కోరారు. మాంట్రియల్ ఒప్పందం ఓజోన్‌పొర పరిరక్షణకు ఉద్దేశించినట్టిదే. మాంట్రియల్ ప్రోటోకోల్ మీద సంతకం పెట్టాలని కోరుతూ కేంద్ర మంత్రి వర్ధంముందు తానొక ప్రతిపాదన చేయదలచినట్లు ఆమె తెలిపారు.

ఇటువంటి ప్రతిపాదనను కేంద్రం ఆమోదించేలోగానే పర్యావరణ పరిరక్షణకు పోనికరమైన చర్యలు చాలా జరిగిపోతున్నాయి. ఒక ప్రక్క వనమహోత్సవాలు- మరో ప్రక్క అడవుల విధ్వంసం జరిగిపోతోంది. ఆహారోత్పత్తి తగ్గినప్పుడు తీసుకొనే చర్యలు కాలిదాసు దాను కూర్చున్న కొమ్మను తానే నరికినట్లు కథ. ఆ కథ సంగతి ఎలా వున్నా యిప్పుడు సరిగ్గా దేశంలో జరుగుతున్న విషయాలు ఆత్మవిధ్వంసకమైనవే. స్వయంకృతాపరాధాలే. ప్రయివేటు భూములలోని మంచిమంచి చెట్లను నరికి, విధ్వంసంచేయకుండా అంక్షలు విధించే ప్రభుత్వ ఉత్తర్వును (210 నెంబరు జి.ఓ.ను) ఉపసంహరించుతూ రాష్ట్ర పర్యావరణ శాఖ చేసిన నిర్ణయం అటువంటి స్వయం కృతాపరాధమే. అటవీ విధ్వంసకు ప్రభుత్వ ఆమోదముద్ర లభించినట్లే. రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూలు ప్రకారం సంక్రమించిన ప్రత్యేకాధికారాల ననుసరించి ఆంధ్రప్రదేశ్‌లోని పర్యావరణశాఖ 210 నెంబరు జి.ఓ. ఉపసంహరణకు అనుమతించినదట. ఈ జి.ఓ. ప్రకారం ప్రయివేటు భూములలోని చెట్టు నరికి వేయడం మీద కొన్ని ఆంక్షలున్నాయి. ఆ కొద్దిపాటి ఆంక్షలను కూడా తొలగించడమంటే అడవులు నరకడానికి బార్లాగా తలుపులు తెరవడమే అవుతుంది. పర్యావరణ పరిరక్షణపట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికిది నిదర్శనం. గిరిజనుల 'పోడు' వ్యవసాయంవల్ల అడవులకు జరుగుతున్న నష్టం చాల స్వల్పం. అడవులు దట్టంగా వున్న ప్రాంతాలను ప్రయివేటు వ్యక్తులకు పట్టాలిచ్చి కట్టబెట్టడంవల్ల కలప స్మగ్లింగ్ కార్యకలాపాలవల్ల, అడవులకు జరుగుతున్న నష్టం 'పోడు' వల్ల జరిగే నష్టంకంటే ఎన్నోరెట్లు ఎక్కువ.

తూర్పు గోదావరిజిల్లా వై. రామవరం మండలంలో మమూరు 3500 ఎకరాల అడవి భూమిని పట్టాలిచ్చి ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం కంటే ఆత్మహత్యానదృశమైన కార్యక్రమమేముంటుంది? ఆ ప్రాంతంలో అడవులేమీ లేనట్లు కొంతమంది పట్టాదార్లు అటవీ, రెవెన్యూ శాఖలనుండి క్లియరెన్స్ సర్టిఫికెట్లు పొందారట! జిల్లా ఫారెస్టు ఆఫీసరు ప్రయివేటు వ్యక్తులకు పట్టాలిచ్చిన భూముల్లో చెట్లు చేమలు అధికంగా వుండం గమనించి సర్వే సెటిల్మెంటు కమీషనర్ ఆ భూములను తనిఖీచేసి, అడవులు దట్టంగా వున్న భూములకిచ్చిన పట్టా రద్దు చేయాలని సూచించితే రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణకు పోని కలిగించే విధంగా అడవుల విధ్వంసానికి తోడ్పడే విధంగా 210 జి.ఓ.ను ఉపసంహరించి చెట్లు నరకడానికి పూర్తి స్వేచ్ఛను కల్పించింది. సెటిల్మెంటు కమీషనర్ ఆ ప్రాంతాన్ని పర్యటించినప్పుడు కొన్ని చోట్ల అడవులున్నదిలేనిది తనిఖీ చేయకుండానే పట్టాలిచ్చినట్లు బయట పడింది. అడవులు నరికి కలప అమ్ముకోడానికి కోర్టు కెక్కిన పట్టాదార్లో కోట్ల రూపాయలు అర్జించారంటే ఎంత విలువైన కలపను, అడవులను రాష్ట్రం కోల్పోయిందీ అర్థం చేసుకోవచ్చు. కమిషనర్ కొన్ని పట్టాలు రద్దు చేసినప్పటికీ ప్రయివేటు పారెస్టు అక్టు క్రింద నరకడానికి వీలులేని చెట్లతో సహా నరికి అమ్మి కోట్లు అర్జించినట్లు వెల్లడైంది. కోర్టు ఉత్తర్వులవల్ల జరిగిన మేలు అది. అందువల్ల చెట్లు నరకటంమీద ఉన్న ఆంక్షలను కట్టుదిట్టం చేస్తూ నిబంధనలను సవరించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి పంపిన రహస్య నివేదికలో సూచించినట్లు తెలుస్తున్నది. అయితే ప్రభుత్వం అడవులను రక్షించడానికి బదులు చెట్లు నరికే వారికి పూర్తి స్వేచ్ఛ నిచ్చింది. మామిడి సీలింగు చట్టాల క్రింద ప్రభుత్వానికి అప్పజెప్పవలసిన నరిండరు చేయవలసిన మిగులు భూమిక్రింద పట్టాదార్లు తమ అక్రమంగా పట్టాపొందిన అటవీ భూములను అప్పజెప్పి పోయిగా నష్టపరిహారం కూడా పొందినట్లు వెల్లడైంది. ప్రయివేటు వ్యక్తులకు పట్టాలివ్వడమే గాక వారికిన్ని సదుపాయాలు కల్పించడం వల్ల ప్రభుత్వం అడవుల విధ్వంసానికి తలుపులు బార్లా తెరచినట్లయింది.

అడవుల విధ్వంసానికి, చెట్లు నరకడానికి మితిమీరిన స్వేచ్ఛ యివ్వడం పర్యావరణ పరిరక్షణకు పోని కలిగించడమేనని, స్వయం కృతాపరాధమేనని ప్రభుత్వం, కోర్టులు గుర్తించాలి. అడవి భూములమీద స్థానికులుగాని, గిరిజనేతరులకు పట్టాలివ్వడంవల్ల కలప అమ్ముకుని ఎలా సొమ్ముచేసికోవాలనేదే వారి మొదటి ఆలోచనయింది. పర్యావరణ పరిరక్షణకు పోని జరిగింది. విలువైన అడవులు నాశనమయ్యాయి. పర్యావరణ పరిరక్షణకోసం కోర్టులు, ప్రభుత్వశాఖలు తమ కార్యాలపాలను సమన్వయం చేసుకోవాలి. అడవుల విధ్వంసానికి పర్యావరణ పరిరక్షణ శాఖ అనుమతించకూడదు. అటవీ భూమిమీద ప్రయివేటు వ్యక్తులకు పట్టాలివ్వకూడదు. ఇన్ని తుపానులు, వరదలు వచ్చి అపార నష్టం జరిగినప్పటికీ అడవుల పెంపకానికి, ఉన్న అడవుల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకోకపోవడం స్వయం కృతాపరాధమే అవుతుంది.

-భరద్వాజ

దేశ అధ్యక్షుని కాదన్న ఆటగాడు

దేశ అధినేత ఒక క్రీడాకారుని అంతర్జాతీయ పోటీలో పాల్గొని తమ దేశాన్ని పతనము సాధించవలసినదిగా కోరగా ఆ క్రీడాకారుడు నిర్లక్ష్యము చేసాడు.

ఇది మనదేశంలో జరిగినది. నమ్మలేని యదార్థము. డేవిస్ కప్ పోటీలో మనదేశం తరపున పాల్గొనవలసినదిగా రమేష్ కృష్ణన్‌ను అతని తండ్రి రామనాథన్ కృష్ణన్ ద్వారా మనదేశ అధ్యక్షుడు రామస్వామి వెంకట్రామన్ కోరారు. మనదేశం దక్షిణ కొరియాపై ఆడవలసియున్నది.

ఆల్ ఇండియా టెన్నిసు అసోసియేషన్ అధ్యక్షుడు కె. నట్వార్‌సింగ్ మనదేశం దక్షిణ కొరియాపై డేవిస్ కప్‌లో గెలుపు సాధించాలంటే రమేష్‌కృష్ణన్ జట్టులో యుండాలి అని, తన కోరికను రమేష్ అంగీకరించాడని తెలుసుకొని అధ్యక్షుడు ఆర్. వెంకట్రామన్ వద్దకు వెళ్లి ఆర్.కె. (సీనియర్-రామనాథన్‌కృష్ణన్) ద్వారా జూనియర్ ఆర్. కె. (రమేష్‌కృష్ణన్)కు సందేశం పంపాడు. ఆర్.కె. జూనియర్ పోటీ సమయానికి పియోల్ చేరలేదు. మనం ఓటమి పొందాము.

ఆ సమయంలో రమేష్ జపాన్‌లో డన్‌లప్ మాస్టర్స్‌లో కాలక్షేపము చేయుచున్నాడు. రమేష్‌కృష్ణన్‌కు దేశ ప్రతిష్టకన్న స్వంత ఆదాయం సంపాదనలో ఆసక్తి, అధ్యక్షుని సందేశమును మన్నించకపోవుట అతని అహంకారం తెలుపుచున్నది. ఇది మన క్రీడారంగం?

- ముకరమ్

అతిపెద్ద నాణెం

మన దేశంలో మొట్టమొదటి రు.100ల నాణెం 1980లో ముద్రించబడింది. దీని బరువు 35 గ్రాములూ, చుట్టుకొలత 44 మిల్లిమీటర్లూ వుంది. అయితే ఈ నాణెం బజారులో చలామణికి విడుదల [illegible] కోరినవారికి [illegible] పనిరిపార్టుల్లో [illegible]

భాగవత ప్రవచనములు-27

వేదవ్యాస మహర్షి సింహావలోకనం

[illegible] మూర్తులైన సత్యవతి, పరాశరులు ఏ శుభము [illegible]లో తాము దంపతులుగా దగ్గరై, నన్ను తమ బిడ్డగా కన్నారో, ఆ క్షణం నుండి వేదార్థాన్ని జనుల హృదయాలలో ప్రతిష్ఠించడమనే ఈ దివ్యమైన కృషికి నన్ను నేను సమర్పణ చేసుకున్నాను. గాసట బీసటగా నున్నట్లో వేద వాఙ్మయమంతటినీ ఆ తండ్రి కృపతో అవలోకించేసి, కావలసిన అవగాహనకు వచ్చాను. 'వేద త్రయ, వేద ధర్మం ఈ భూమి నాలుగు చెరగులకూ రకాలం వర్ధిల్లాలి' అన్న సంకల్పంతో వేద వాఙ్మయాన్ని నాలుగు వేదాలుగా వ్యాసం చేశాను.

అప్పటినుండే నేను 'వ్యాసుడ'నయ్యాను. 'దైవం ఈ సృష్టిని తన ఉచ్చారణగా ఎలా ఉచ్చరిస్తున్నదీ తెలియచెప్పేది 'ఋగ్వేదం'. సృష్టి నిర్వహణలోని విధానాన్ని ఎరుకపరచేది 'యజుర్వేదం'. నడుస్తున్న ఈ సృష్టిలో అంతర్లీనంగా సాగుతున్న దివ్యగానంలోనికి మనలను నడిపించేది 'సామవేదం'. సృష్టి రూపం పండి వ్యక్తమవుతున్న విజ్ఞాన భాగమంతా 'అథర్వణ వేదం'. ఇలా నాలుగు విధాలుగా వినియోగపడేలాగున నాలుగు వేదాలుగా నా వరకు నడిచివచ్చిన వేదాన్ని విభాగించి అందించాను.

వేదం వర్ధిల్లాలి, వేదం యొక్క వెలుగులో సకల జనులు వర్ధిల్లాలి. యజ్ఞ యాగాదులు ఆగకుండా సాగిపోవాలి. సృష్టి నిర్వహణలో వ్యక్తమవుతున్న వివిధ వ్యూహాలకు అనుగుణంగా అనుకరణగా రూపుదిద్దబడినవే యజ్ఞ యాగాది మహాక్రతువులు. చిత్తశుద్ధితో యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించినవుడు మానవుడు తాను పరిశుద్ధి చెందుతాడు. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కూడా పరిశుద్ధి పరచుకున్న వాడవుతాడు. తాను పవిత్రుడవుతాడు తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కూడా పవిత్రం చేసుకున్న వాడవుతాడు. సృష్టి నిర్వహణలో పనిచేస్తున్న దేవతామూర్తులందరినీ ఆహ్వానించి, హవిస్సు అందించడంతో తాను వారందరికీ మిత్రుడవుతాడు. సృష్టి ధర్మంతో శ్రుతి కుదుర్చుకొని, సృష్టిలోని వివిధ వ్యూహాల యెడల మేల్కొలుపు చెందుతూ క్రమంగా సృష్టిగా వ్యక్తమౌతున్న దైవంతో, అద్వైత స్థితిననుభవించడం అలవరచుకుంటాడు. అప్పుడతనే జన్మకర్మలు దివ్యమైనవి అవుతాయి. అతని జీవితం యజ్ఞార్థంగా సాగిపోతుంది. సృష్టియజ్ఞంలో తన వంతు పాత్రను దైవం కూడ ముచ్చట పడేటట్లుగా తాను నిర్వహించగలుగుతాడు. కనుక ఈ అగ్నులిలా వెలుగుతూనే ఉండాలి. ఈ యజ్ఞయాగాదులిలా సాగుతూనే వుండాలి. యజ్ఞయాగాదులు నిరాఘాటంగా సాగాలి అంటే వేద విద్య విజృంభించి విస్తరిల్లాలి. అందుకు తగిన వ్యూహ మల్లాలి.

నాదగ్గర శిక్షణ పొందుతున్న శిష్యులలో ఒక నలుగురిని ఎంచుకొని, వారికి నాలుగు వేదాలనూ అప్పగించాను. మీరు మీమీ శిష్యబృందాలతో వేదాలను వర్ధిల్లచేయండి. జన జీవితాల వరకు మీరీ వెలుగును కొనిపోవాలి. జనులు నిజజీవితాలలో ఈ వెలుగును నిండుగా అనుభవించాలి' అని చెప్పాను.

వారు నా ఆదేశాన్ని అందుకున్నారు. ఋగ్వేదాన్ని పైలుడూ, యజుర్వేదాన్ని వైశంపాయనుడూ, సామవేదాన్ని జైమినీ, అథర్వణవేదాన్ని సుమంతుడూ స్వీకరించి, తమతమ బృందాలతో నేను చెప్పిన మార్గంలో కృషి చేయనారంభించారు.

వేద దర్శనాన్ని సూత్రీకరణ చేసి అందించాలి అనిపించింది. నాసుండి బ్రహ్మసూత్రాలు దిగివచ్చాయి.

వేదదర్శనాన్ని ఉపబృంహణం చేసి జనులకందించాలనిపించింది. నా నుండి పురాణ వాఙ్మయమంతా దిగి వచ్చింది. పితృదేవులైన పరాశరుల విష్ణుపురాణమే ఈ పురాణ వాఙ్మయాన్ని రూపు దిద్దడంలో నాకొక ప్రేరణగా, నాకొక ఆదర్శంగా, నాకొక ఆదేశంగా నాముందు నిలిచింది. పురాణ వాఙ్మయాన్ని రోమహర్షణునికి అందించి జగద్వాప్తం చేయమని చెప్పాను. అతడా పనికి అంకితమయ్యాడు. అతని కుమారుడు సూతుడు ఆ విద్యలో ఆరితేరిన వాడయ్యాడు.

తల్లి సత్యవతీదేవి ఆజ్ఞననుసరించి ధృతరాష్ట్రులకు తండ్రినయ్యాను. వారు, వారి బిడ్డలు, బంధుమిత్రాదుల రూపంలో వారి చుట్టూ చేరినవారు, సృష్టిలోని సకల ధర్మాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, కథను ప్రపంచ సంగ్రామం దాకా తీసుకొని వెళ్ళారు. ఆ కథను సమగ్రంగా సందర్శించి మహాభారతమనే మహేతిహాసాన్ని నేను నిర్మాణం చేశాను.

సృష్టి ధర్మాలుగాని, వ్యక్తి ధర్మాలుగాని, సమాజ ధర్మాలుగాని, సామాన్య ధర్మాలుగాని భారతంలో లేనివి ఇంకెక్కడా లేవు. ధర్మాలు, ధర్మ సూక్ష్మాలు, ధర్మ సమన్వయాలు- అన్నింటినీ సాకల్యంగా అందులో అందించాను. అన్నింటినీ మించి ధర్మాద్వైత మనే దివ్యస్థితిని మానవుడు ఎలా అందుకోగలడో భారత కథనే ఉదాహరణగా తీసుకొని, మానవ జాతికి ఉపదేశించాను. మానవుడు సాధించవలసిన చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థ కామమోక్షాల విషయంలో మహాభారతాన్ని ఒక కల్పవృక్షంగా రూపొందించాను. మనిషికి ఏ క్షణంలో పురుషార్థాల విషయమై, ఏవివరణ కావలసివచ్చినా అందులో దొరికేలాగున చేశాను. మహాభారతం ఒక ధర్మ మహానముద్రం. అది ఒక మహా ప్రపంచం.

ఇంత రచన జరిగింది. ఇంత కృషి జరిగింది. జనులందరికీ ఇది చెందాలి. జనులందరూ ఈ జరిగిన కృషి ఫలితాలను నిండుగా అనుభవించాలి. కాని, నాకేమిటో సందేహం కలుగుతోంది. ఇంత కృషిని సద్వినియోగం చేసుకోవలసిన దీక్షా, ఓర్పూ ఈ కలియుగపు మానవులకు ఎంతవరకు ఉంటాయో అని? ఈ కృషిదాక వస్తే, వారికీ కృషి నచ్చుతుంది. వారి వాఙ్మయాన్ని మెచ్చుతారు. ఈ వాఙ్మయానికి తగ్గట్టుగా తమను మలచుకుంటారు. ఆ విశ్వాసం నాకుంది. కానీ, ఈ కృషిదాకా మానవుణ్ణి తీసుకు వచ్చే మార్గమేమిటి? అదే ఆలోచన. అనుక్షణం నాలో అదే ఆలోచన. అదే ఆవేదన, దైవానికి ఇదే నా నివేదన.

కలిలో మానవులను అవహించే లక్షణాలను చూశాం కదా! ప్రజలలో ఎక్కువమంది మేధాశక్తి లేనివారు, బుద్ధి మందగించినవారూ అయిపోతారు. వేదాలను వల్లించేవారు వల్లించడంతో సరిపెట్టుకుంటారు తప్ప దాని అర్థం దాకా పోవడానికి బద్ధకిస్తారు. అంతేకాదు. శ్రమజీవులకూ, స్త్రీలకూ వేద విద్య అందకుండా చేస్తారు. ప్రజలలో కూడ ఎక్కువమంది పొట్ట పోసుకోవటమే ధ్యేయంగా కలిగినవారవడంచేత ఇవన్నీ మనకెందుకులే అనుకుంటూ ఈ వెలుగు యెడల కన్నులు మూసుకుంటారు. పురాణేతిహాసాల విషయంలో కూడ ఇటువంటిదే జరుగుచుంది. సామాన్యులు కథాభాగాలతో సరిపెట్టుకోగా, మేధావులనబడేవారు వాటిలోని విశేషాలను గూర్చి విశ్లేషిస్తూ కూర్చుంటారు. 'విశేషాంశాలు' అంటే వారికి విశేషంగా కనిపించిన అంశాలన్నమాట. పరమార్థాన్ని మాత్రం విరా, వారూ కూడ అందుకోలేని స్థితిలో పడిపోతారు. మరిప్పుడెలాగ? ఈ కృషిని వారు సద్వినియోగం చేసుకునేటట్లుగా చూడటమెలాగ? పరమార్థానికి దూరమై, శిశ్నోదర పరాయణులై, ప్రజ్ఞాపరంగా కుంచించుకు పోతున్న వారిని, పరమార్థం వైపునకు మళ్ళించడమెలాగ? ఇది జీవితమని వారికి నచ్చచెప్పడమెలాగ? నచ్చేటట్లుగా చెప్పడమెట్లాగ?

చూడగా, చేయవలసినది, నేనింతవరకూ చేయనిది ఒక్కటే కనబడుతున్నది. అదేమిటంటే భాగవత మార్గాన రచన చేయకపోవడం. అందువల్ల నేనేమో ఇంత కృషి జరిగినా నాలోని దైవం సంతోషాన్ని చెందుతున్నట్లుగా నాకనిపించడంలేదు. భాగవత సూత్రాన రచన జరిగితే అటు దైవం, ఇటు మహాత్ములు, అందరూ ఈ జరుగుతున్న కృషి పరిపూర్ణతను సంతరించుకున్నదని తమ ఆమోదాన్ని తెలియచేస్తారనిపిస్తున్నది. ఎంత మోసం జరిగిపోయింది, ఒక చిన్న ఏమరుపాటు కారణాన ఈ జరిగిన కృషి సార్థకం కావాలి అంటే, సమగ్రం కావాలి అంటే, సమాధానపరిచి అక్కరకు రావాలి అంటే భాగవత మార్గాన రచనను జరపడం ఒక్కటే కర్తవ్యంగా గోచరిస్తూ ఉన్నది. అప్పుడే కాయ పండినట్లవుతుంది. ఇక ఈ వలుకు వలకమారవలసివుంది. దివ్యానుభూతులెన్నింటినో ఈ భూలోకాన ఆవిష్కరణ చేయవలసివుంది. అలా అని నాకనిపిస్తున్నది. దైవం నన్నానుగ్రహించ వలసివున్నది. ఈ నా ప్రయత్నాన్ని ఆమోదించవలసివుంది'

-అంటూ, అనుకుంటూ, సమాధానపడే యత్నం చేస్తూ, సమాధిస్థితిలో నిలచి ఉన్నాడు వ్యాసమహర్షి.

శుక యోగి వలుకులు వ్యాసుని గాథను కమ్మల కట్టిస్తూ ఉండగా, అటోవిధమైన దివ్యానుభూతిలో సాక్షాత్కరిస్తున్నాడు పరీక్షిత్తు.

డాక్టర్ మోపిదేవి కృష్ణస్వామి

(క్లుప్తీకరణ: కందర్ప)

ఆరోగ్యాన్నిచ్చే ఆక్సిజన్ ఛాంబర్

మనిషి శరీరంలో అణువణువూ, ప్రతి కణమూ, జలం, జీవం లోపించినవి అయి వుండాలంటే అందుకు కావలసింది ప్రాథమికంగా ఏమాత్రం కాలుష్యం దరిచేరని ఆక్సిజన్! మరి, జలానికు, వాయువు నిరంతరి అగ్నిసైతం కాలుష్యమయం అయిపోతున్న వర్తమానంలో అలాంటిది ఎవరికయినా అందుబాటులో వున్నదని చెప్పగలమా? ఆక్సిజన్ పుష్కలంగా అందుతున్న శరీరం యవ్వనంతో విరాజిల్లుతుందంటారు.

అందుకనే వృద్ధాప్యం దరిచేరకుండా చిల్లకాలం యవ్వనంతో ఉల్లాసంగా ఉరకలు వేస్తూ జీవితాన్ని పొడిగించుకోవాలన్న కోర్కెకొద్దీ మైకేల్ జాన్సన్ అనే ఓ సుప్రసిద్ధ నాయకుడు హై ఎనర్జీ ఆక్సిజన్ ఛాంబర్ ఒకటి రూపొందించాడు. అందులో రోజూ రెండు గంటలపాటు పడుకుంటే చాలట మనిషి. మునిలిలా నాన్నే తరిమికొట్టవచ్చునట. జాన్సన్ ప్రయోగాన్ని 'వట్టిచెత్త' అని మొదట నిరాకరించిన డాక్టర్లే ఇప్పుడు అదేంతో ప్రయోజనకరమయినదని వప్పుకుని స్వీడన్‌లో ప్రతి ఆసుపత్రిలోను ఇలాటి పెట్టెలు అమర్చాలని ఆ ప్రభుత్వాన్ని కోరారు! కోగిని ఈ ఛాంబర్‌లో పడుకోబెట్టి ఎన్నోరకాల వ్యాధులు కూడా నివారించవచ్చునట.

ఇంట్లోకూడా అమర్చుకునేందుకు వీలుగా దీనిని రూపొందించే ప్రయోగాలు జరుగుతున్నాయి. దీని ప్రస్తుత ధర రు. 20 లక్షలు మాత్రం! - ఎన్నార్

శ్రీ హెగ్డే రాజీనామా

ప్రత్యర్థుల టెలిఫోను టాపింగు విషయములో శ్రీ హెగ్డేపై మోపబడిన నేర విచారణకు నియమింపబడిన పార్లమెంటరీ సంఘము శ్రీ హెగ్డే నేరము చేసినాడని చెప్పినది.

బెంగుళూరులో ప్రవాస భారతీయులకు గృహ నిర్మాణమునకై భూమిని కేటాయించుటలో ముఖ్యమంత్రియైన శ్రీ హెగ్డేకు ఆయన అల్లునకు కోట్ల రూపాయల ముడుపులు అందినవని మరియొక తీవ్రారోపణ చేయబడినది.

ఈ ఆరోపణలోని సత్యాసత్య నిర్ణయము చేయుటకు భారతదేశములోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీము కోర్టులో న్యాయాధిపతియైన శ్రీ కులదీప్‌సింగ్ కమీషన్ నియమింపబడినది. ఆ కమీషన్ తన నివేదికలో శ్రీ హెగ్డేను అపరా

దక్షిణమధ్యరైల్వే

మెడికల్ డిపార్ట్‌మెంట్

టెండరునోటీసు

దక్షిణమధ్యరైల్వే హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి లాలాగూడా సికింద్రాబాద్‌వద్ద 1-11-90 నుండి 31-10-1991 వరకు ఒక సంవత్సర కాంట్రాక్టు వద్దతిమీద స్కూటరు/సైకిలు స్టాండులు వదువుటకు స్థానిక కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములు మరియు టెండరుఫారములు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రి, లాలాగూడా, సికింద్రాబాద్-500017 నుండి 10 రూ.(పది రూపాయలు మాత్రమే) ఖరీదును చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) 20-8-90నాడు 5గం. వరకు పొందవచ్చును. టెండరుఫారం ఖరీదు రూ.10/- చీఫ్ క్యాషియర్, హెడ్‌క్వార్టర్స్ పే ఆఫీసు, దక్షిణమధ్యరైల్వే సికింద్రాబాద్ వారి వద్ద చెల్లించి ఆ మీదట పొందిన రశీదును దాఖలువరచినప్పుడే టెండరు ఖారీ చేయబడును.

టెండరుఫారములు 21-8-90నాడు మ.12 గం. వరకు మెడికల్ సూపరింటెండెంట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ దక్షిణమధ్యరైల్వే లాలాగూడా, సికింద్రాబాద్‌చే అందుకోబడి అదే రోజున సా.4గం. తెరువబడును.

దరావత్తుసొమ్ము 1,460/- (ఒక వెయ్యి నాలుగువందల అరవైరూపాయలు మాత్రం) లను చీఫ్ క్యాషియర్ హెడ్‌క్వార్టర్స్ పే ఆఫీసు, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి 21-8-90 నాడు లేదా అంతకుముందుగాని చెల్లించి పొందిన రశీదును దాఖలువరచు టెండరు ఫారములకు జతపర్చవలెను.

విజయంపొందిన కాంట్రాక్టర్లు ఎనిమిది గంటలు లేదా అందులో భాగానికి సైకిలు ఒక్కింటికి 0-25పైసలు మరియు స్కూటర్ ఒక్కింటికి 0-50పైసలు వసూలు చేయవలసి యుండును.

చీఫ్‌హాస్పిటల్ సూపరింటెండెంట్
హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్
దక్షిణ మధ్య రైల్వే
లాలాగూడా, సికింద్రాబాద్

తేది. 11-7-90
PUB 261/90-90

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.CW/148/WV/4464 తేది:6-7-90

వాడి-సికింద్రాబాద్ సెక్షన్‌మీద ఈ క్రింది పనులుచేయుటకు 23-8-90 నాడు మ.1-00 గంట వరకు ఓపెన్ సీల్డు టెండర్లు ఐటంరేటు వద్దతిమీద ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	Improvements to substandard quarters at Sulehali, [illegible] Road, Mantatti [illegible] stations.	5,08,330/-	10,167/-

[illegible] సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత [illegible]లము. ప్రతి టెండరునకు రూ.265-15 (రూపాయల [illegible] అయిదు మరియు పైసలు పదిహేను మాత్రం)లను [illegible]మర్(పే), దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికిగాని లేదా దక్షిణమధ్యరైల్వేపైగల ఏదైనా స్టేషన్‌మాస్టర్‌వకుగాని చెల్లించి ఆమీదట పొందిన వగదు రసీదును ఈ కార్యాలయంనకు దాఖలుచేయవలెను. ఈ కార్యాలయంనందు సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.

2. శాశ్వత దరావత్తుసొమ్ము గల్గివున్నవారు తమ ఎస్ఇఎండి వివరాలు మరియుదాని చెల్లుబాటుకాలం వివరంగా తెలువవలెను. దరావత్తు సొమ్ము జతపర్చని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
3. స్వయంగా టెండరుఫారంలు 21-8-90నాడు సా.5-00గం.వరకు సరఫరా చేయబడును. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనందు 23-8-90నాడు మ. 3-00గం.ల వరకు తెరువబడును. టెండర్లు తెరచు సమయంలో టెండరుదార్లు ఎవరయినా హాజరుకాదలచినట్లయితే హాజరుకావచ్చును.
4. ఒకవేళ టెండరు తెరుచు తేదీ సెలవుదినము అయినట్లయితే టెండరు మరుసటి పనిదినమున తెరువబడును.

డివిజనల్ రైల్వేమేనేజర్/(వర్క్స్)/(బిజి),
సికింద్రాబాద్

PUB 257/90-91

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నం.CW/148/WV/4465 తేది:10-7-90

ఈ క్రింద పనికి దిగువసంతకందారునిచే ఐటంరేటు వద్దతిమీద/పర్సెంటేజ్ వద్దతిమీద ఓపెన్ టెండర్లు సీలువేసిన కవర్లలో 29-8-90నాడు మ.1 గంట వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	Secunderabad-Wadi Section: Proposed side drains in cuttings between KM.11/0-14 and 15/14-16/2 between stations Sullahali-Malkhed Road.	4,49,920/-	10,000/-

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. ప్రతి టెండరునకు రూ.265-15 (రూపాయల రెండువందల అరవై అయిదు మరియు పైసలు పదిహేను మాత్రం)లను సీఫ్/డివిజన్ల్/కేషియర్(పే), దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికిగాని లేదా దక్షిణమధ్యరైల్వేపైగల ఏదైనా స్టేషన్‌మాస్టర్‌వకుగాని చెల్లించి ఆమీదట పొందిన వగదు రసీదును ఈ కార్యాలయంనకు దాఖలుచేయవలెను. ఈ కార్యాలయంనందు సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.
2. టెండర్లతోపాటు దరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
3. వ్యక్తిగతంగా టెండరుఫారంలు 27-8-90నాడు సా.5-00గం.వరకు సరఫరా చేయబడును. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనందు 29-8-90నాడు మ. 3-00గం.ల వరకు తెరువబడును. టెండర్లు తెరచు సమయంలో టెండరుదార్లు ఎవరయినా హాజరుకాదలచినట్లయితే హాజరుకావచ్చును.
4. ఒకవేళ టెండరు తెరుచు తేదీ సెలవుదినము అయినట్లయితే టెండరు మరుసటి పనిదినమున తెరువబడును.

డివిజనల్ రైల్వేమేనేజర్/(వర్క్స్)/(బిజి),
సికింద్రాబాద్

PUB 256/90-91

మల్కాజ్‌గిరి మహాంకాళీజాతర వాయిదా

మల్కాజ్‌గిరి, జూలై 16:

మల్కాజ్‌గిరి పట్టణంలో ఉన్న ఉజ్జయినీ మహాంకాళి ఆలయంలో జాతర ఆగస్టు 12వ తేదికి వాయిదా వేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లేబర్‌సెల్ కార్యదర్శి శ్రీ జి.రామకృష్ణ తెలియజేశారు.

అప్పటికి, జాతర జరిగే సమయానికి అధికవర్షంతో తయారు చేయించిన పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించటం జరగుతుందని ఆయన వివరించారు. (కం)

శాంతినివాస్ సిబ్బందితో యాజమాన్యం వప్పందం

హైదరాబాదు, జూలై 16:

వాంపల్లి స్టేషన్ రోడ్డుపై వున్న 'శాంతినివాస్' హోటల్ సిబ్బందికి యాజమాన్యానికి వప్పందం కార్మికశాఖ కార్యాలయంలో ఈ నెల 6 వ కుదిరింది. నెలవారి వేతనం రు. 60 పెరుగుతుంది. ఆటెండెన్సులోనను నెలకు రు.25 ఇస్తారు. ఏటా మెడికల్ అలవెన్సు రు. 100 లభిస్తుంది. గత ఏప్రిల్ నుంచి ఇది అమలులోకి వచ్చినట్లు అంగీకారం కుదిరింది.

హోటల్ మజ్దూరు సంఘం ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం.తిమోతు ఈ వివరాలు ఒక ప్రకటనలో తెలిపారు.

అసమ్మతిసభలను ఆపండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 16:

రాష్ట్రంలో ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్(ఐ) పార్టీలో కొందరు నాయకులు నిర్వహిస్తున్న బహిరంగ సభలు జరగకుండా నివారించమని వారికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఆదేశాలు ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీకి చెందిన 12 మంది శాసనసభ్యులు, నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ రోజు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీ వన్నవసేని రాజకుమారి, ఎమ్మెల్యేలు శ్రీయుతులు శ్రీ శ్రీనివాస్, వీరారెడ్డి, హరిరామజోగయ్య, జి. చిన్నారెడ్డి, కె.వి.నర్సిరెడ్డి, బీరాల గోవర్ధన్ రెడ్డి, పి.రాజం, విఠల్‌రెడ్డి, దామోదర్, శ్రీమతి ఉమావెంకట్రామిరెడ్డి, పార్టీ నాయకులు శ్రీ ఇంద్రసేనారెడ్డి, శ్రీ జగదీశ్వర్‌రెడ్డి ప్రభృతులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో డా. చెన్నారెడ్డికి వ్యతిరేకంగా అసమ్మతి నాయకులు సాగిస్తున్న ప్రచారాన్ని మెజార్టీ శాసనసభ్యులు ఖండిస్తున్నారని తెలిపారు.

ఇటీవల ఒక అసమ్మతి నాయకుడు ప్రకటన చేసినట్లుగా 90 శాతం ఎమ్మెల్యేలు డా. చెన్నారెడ్డి నాయకత్వాన్ని, వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని నిర్వాటుచేసి డా.చెన్నారెడ్డిని తొలగించవచ్చునని వారు అన్నారు.

డా.చెన్నారెడ్డి నాయకత్వాన్ని ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రజలు, మెజారిటీ శాసనసభ్యులు సమర్థిస్తున్నారని, ముఖ్యమంత్రి విధానాలను ప్రతిపక్ష నాయకులు కూడా తప్పనట్టలేని స్థితిలో ఉన్నప్పుడు పార్టీలోవున్న నాయకులు

రాజీవ్‌కు విజ్ఞప్తి

ప్రభుత్వవిధానాలను వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేయడం దురదృష్టకరమని వారు అన్నారు.

ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి నాయకత్వం పరైన రీతిలో లేకపోతే విమర్శించే హక్కు అందరికీ వున్నదని అయితే పత్రికా ముఖంగా కాకుండా పార్టీ వేదికలపై చర్చించవలసి వుంటుందని వారు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు బహిరంగంగా విమర్శిస్తూ పార్టీ ప్రతిష్ఠను పెంచుతున్నారో రాజీవ్ ప్రతిష్ఠను పెంచుతున్నారో అసమ్మతివాదులు ఆలోచించాలని వారు కోరారు.

బోగస్ రేషన్‌కార్డుల ఏరివేతను ప్రజలు హర్షిస్తున్నారని, అదాయపరిమితి మించివున్నవారు కూడా రేషన్‌కార్డులు కలిగివున్నారని వారి కార్డులను రద్దు చేసి పరైన వారికి ఇస్తున్నారని వారు చెప్పారు.

నక్సలైట్ల విషయంలో ప్రభుత్వ విధానాలను ప్రజలు సమర్థిస్తున్నారని వారు చెప్పారు. నక్సలైట్ల విషయంలో రవాణా మంత్రి శ్రీ జి.వి.సుధాకరరావు చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి స్వయంగా అమెరికా నుంచి తిరువాత సమాధానాలు ఇస్తారని వారు చెప్పారు.

ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి మొదటి నుంచి ఎటువంటి విధానాలు రూపొందించదలచినా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం నిర్వాటుచేసి అందరి అభిప్రాయాలను తీసుకుని వారి ఆమోదంతో నిర్ణయాలు చేసేవారని వారు తెలిపారు.

అసమ్మతివాదులు తమకు ఇంత బలం వున్నదని రోజూ ప్రకటనలు చేయడం బూటకం అని వారు విమర్శించారు. అసమ్మతివాదులపై చర్య తీసుకోవాలని వారు పార్టీ అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధిపనులు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 16:

రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల అభివృద్ధి కార్యాచరణ పథకాన్ని ఈ సంవత్సరం మే 1వ తేదీన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభించిన అనంతరం ఒక కోటి 50 లక్షల వ్యయం కాగల 2వేల 370 పనులను ప్రభుత్వం ఈ ప్రాంతాలలో ప్రారంభించింది.

రాష్ట్రంలో 9 జిల్లాలలో అమలు జరుపుతున్న ఈ కార్యక్రమాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావు ఇటీవల కార్యదర్శుల సమావేశంలో సమీక్షించారు.

ముఖ్యమంత్రికి సంయుక్త కార్యదర్శి, ఈ కార్యక్రమాలకు డైరెక్టరుగావున్న శ్రీ ఇ.వి. సుబ్బారావు ఇటీవల ఈ తొమ్మిది జిల్లాలను పర్యటించి ఈ కార్యక్రమాల అమలును సమీక్షించారు.

ఈ కార్యక్రమాలను అమలు జరుపుతున్న జిల్లాలో ఆదిలాబాద్ 59 లక్షల రూపాయల వ్యయం కాగల పథకాలను చేపట్టి ప్రథమస్థానం ఆక్రమించగా 58 లక్షల వ్యయం కాగల కార్యక్రమాలను వరంగల్ జిల్లాలో అమలు జరుపుతున్నారు.

మొత్తం 9 జిల్లాలలో 400 సంచార రెవెన్యూదళాలు 4వేల 200 గ్రామాలను పర్యటించి ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించాయి. 28వేల సమస్యలను పరిష్కరించవలసి వుండగా దీనిలో 2వేల 200 కేసులు భూమి పట్టాలకు సంబంధించినవి కాగా 600 కేసులు భూమి సరిహద్దులకు సంబంధించినవి. 157 కేసులు అక్రమాలకు సంబంధించినవని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

ఆదోని రెవెన్యూ డివిజన్‌లో వసూళ్ళు

ఆదోని, జూలై 16:

ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని 17 మండలాల్లో ఇప్పటివరకు వసూలు కావల్సిన పాతబకాయిలు రు.168.56 లక్షలని, ఈ సంవత్సరం వసూలు కావలసింది రు.77.86 లక్షలని, మొత్తం రు.247.44 లక్షలని ఆదోని ఆర్డీవో శ్రీ సంజీవరెడ్డి తెలిపారు. ఈ నెల 1వ తేదీకి పాతబకాయిలోని రు.168.56 లక్షలలో రు.44.54 లక్షలు. ఈ సంవత్సరం రావల్సిన రు.77.86 లక్షలలో రు.38.02 లక్షలు వసూలు చేసినట్లు ఆయన చెప్పారు.

తాను ఆర్డీవో పదవిబాధ్యతలు స్వీకరించిన తరువాత ఏప్రిల్ నెలలో రు.9.61 లక్షలు, మేనెలలో రు.20.33 లక్షలు, జూన్‌లో రు.15.15 లక్షలు వసూలు అయినట్లు ఆర్డీవో శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

ఏజెంట్లు కావలెను

1991 పాత్రుల క్యాలెండర్లు, కేలెండ్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. హెచ్చు కమీషన్, బోనస్.
RAJ TRADING COMPANY
P.B.No. 132, Sivakasi-626123.

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

ఎన్‌ఏ ఎస్ విశాఖపట్నం వద్ద రోడ్డుకు ప్రత్యేక మరామత్తులకై టెండర్లు జారీ చేయుటకై తగిన తరగతి కంట్రాక్టర్ల నుండి ధరఖాస్తులు గారిసన్ ఇంజనీర్(నేషనల్ ప్రాజెక్టు), శ్రీ విజయనగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ పి.ఒ. విశాఖపట్నం-530007 వారిచే 28జూలై 1990 నాటికి కోరబడుచున్నవి. అంచనాఖరీదు రు. 3.90లక్షలు ఇతర వివరాలకై 18 జూలై నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగలరు.
davp 683 (778)90

దుర్వినియోగమైన డబ్బు రాబట్టకపోతే నిరాహారదీక్ష

హౌస్‌బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ల హెచ్చరిక

ఆదోని, జూలై 16:

ఆదోని శ్రీ కృష్ణదేవరాయ సహకార హౌస్ బిల్డింగు సొసైటికి భూమికొనుగోలు పేరుతో కమిటీ సభ్యుల అనుమతిలేక, ఏ డైరెక్టరు సాక్షిగా సంతకంలేక సొసైటీ అధ్యక్షులు రు. 90వేలు ఇచ్చినందులకు, భూమిలేకుండగనే డబ్బు తీసుకొన్న సత్యనారాయణ గుప్తపై పోర్జరీ, మోసం క్రింద క్రిమినల్ చర్య ఎందుకు తీసుకోలేదని, దుర్వినియోగమైనదని చెప్పబడుతున్నసొసైటీడబ్బు తిరిగి వసూలు చేయకపోతే, ఈ కుంభకోణంలో నిజానిజాలబయటపెట్టక పోతే హౌస్‌బిల్డింగ్ ఆఫీసుముందు నిరాహార దీక్ష చేస్తామని సొసైటి డైరక్టర్లు, శ్రీమతి యన్. భవానీబాయి (ఉపాధ్యక్షురాలు), శ్రీ కె. రాధామోహన్ ప్రసాద్, శ్రీ దేశాయి కృష్ణమూర్తి, శ్రీమతి వి. లక్ష్మీదేవి, శ్రీ సి. లక్ష్మణరావు (అందరూ డైరెక్టర్లు) ఆదోని కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సంయుక్తంగా జవాబు ఇచ్చారు. సొసైటికి న్యాయం జరుగకపోతే, భూమి కుంభకోణంలో ఎవరెవరిపాత్ర ఉందో విచారణ జరిపించాలని ఈ న్యాయవిచారణ మీద జరుగనినాడు ఈ బాధ్యతను పై అధికారులకు అప్పచెప్పడం న్యాయంకాదాయని అర్థురు డైరక్టర్లు ప్రశ్నించారు. సంఘంలో డైరెక్టర్లను అప్రతిష్ఠపాలు చేసే విధంగా ఇచ్చిన షోకాజ్ నోటీసు ఉపసంహరించుకొని నిజానిజాలను బయటపెట్టాలని అర్థురు డైరెక్టర్లు కలిసి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. లేఖ నకలును కర్నూలు జిల్లా కోఆపరేటివ్ అధికారి, జిల్లా కలెక్టరు, కడప ఏ.పి. హౌసింగ్ ఫెడరేషన్ రీజినల్ మేనేజరుకు పంపారు.

ఆదోని కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఈనెల 6వ తేదీన సొసైటిలో అవకతవకలు, భూమికొనుగోలులో అక్రమాలు, ధనదుర్వినియోగం జరిగినట్లు ఆరోపిస్తూ సొసైటీని ఎందుకు సూపర్‌సీడ్ చేయరాదో తెలుపాలని షోకాజ్ నోటీసు ఇచ్చిన సంగతి పాఠకులకు తెలిసినదే. షోకాజ్ నోటీసుకు 6 గురి డైరక్టర్ల సంతకాలతో కూడిన జవాబు ప్రతిని ఈనెల 11వ తేదీన పత్రికల వారికి విడుదల చేశారు. పాలకవర్గాన్ని ఎన్నడోరద్దుచేయాల్సి ఉండింది. సభ్యులకోరంలేదని సొసైటి రద్దుకు తాము అనుకూలమని 6గురు డైరెక్టర్లు తమ నోటీసులో పేర్కొన్నారు.

డబ్బు దుర్వినియోగంలో సభ్యుల బాధ్యత లేదని, పరోక్షంగా తాము ప్రెసిడెంటుకు సకరించలేదని, సొసైటికి భూమిని కొనుగోలు చేయుమని చెప్పడం నేరమాయని వారు పేర్కొన్నారు. స్థలాన్ని కొనేటప్పుడు శీగల్ అభిప్రాయం, ఈ .సి., ఆర్.ఒ.ఆర్. పాస్‌బుక్కు, టైటిల్‌డీడు ఉన్నాయా లేదాయని చూడలేదా? సభ్యులకు ఏల చూపలేదని, జనరల్ బాడీ ఆమోదం ఎందుకు తీసుకోలేదని వాగన్నారు. సభ్యుల ప్లాట్లు కేటాయించుటకు డిపాజిటు ఏల వసూలు చేయలేదని, ఫిక్సెడ్ డిపాజిట్లు, సెడరేషన్‌కు చెల్లించాల్సిన డబ్బును సెల్ఫ్ చెక్కుద్వారా డ్రా చేయడానికి ఎవరధికారమిచ్చారని, డబ్బు చెల్లింపు అకౌంటు పేయీ చెక్కు ఇవ్వాలి, అదికాక చిన్న ఓచరుపై రు. 90వేలు భూమిలేనివానికిచ్చి రసీదులు పొందడం నేరంకాదాయని అరుగురు డైరెక్టర్లు ప్రశ్నించారు. భూమి కొనుగోలు కుంభకోణం డిప్యూటీ రిజిస్ట్రార్‌కు తెలియదా? ఎన్నిసార్లు సొసైటి అకౌంట్లు, మినిట్ బుక్కు తనిఖీచేశారు? ఆఫీసుకు ఎన్నడైనా వచ్చారా? ప్రెసిడెంటు ఇంటిలో మంతనాలు జరుపడం, అధికారికంగా తనిఖీలు లేకపోవడం, తనిఖీచేసి ఎంతన్యాయం జరిపారు? రికార్డులు చూపకపోతే ప్రెసిడెంటుపై ఎందుకు చర్యతీసుకోలేదు? అవిషయం మీ దృష్టికి ఎందుకు తేవడం జరుగలేదు? డైరెక్టర్ల రాజీనామా, సొసైటి అవినీతి పత్రికలలో వచ్చేవరకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఏం చేశారు? సొసైటికి చెందిన 4 సెంట్ల స్థలాన్ని మార్కెట్ విలువకన్నా తక్కువ ధరకు అమ్మడానికి వీలులేదని చేసిన తీర్మానంపై ఏమి చర్యతీసుకోక కమిటీ సభ్యులపై అపవాదు వేయడం సమంజసమాయని డైరెక్టర్లు షోకాజ్ నోటీసుకు సమాధానంగా పేర్కొన్నారు.

దుర్వినియోగమైన డబ్బు వసూలు చేయాలని, సొసైటిని కాపాడాలని లేకున్న తాము నిరాహారదీక్షకు పూనుకొంటామని అర్థురు డైరెక్టర్లు తెలిపారు. (కం)

టీచర్ల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 16:

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపరిష్కారం కోసం దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు రూపొందించినట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఎస్.ఎ.పి.టి.ఎ)అధ్యక్షుడు శ్రీ యు.ఎ. నర్సింహం, ప్రధాన కార్యదర్శి బాలచంద్ర డి-పాండేనేడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇరవై ఆరు క్షణ సమస్యల పరిష్కారం కోసం ఏడాది కాలం నుండి ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఫలితం కనించడంలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

బోనస్, పేస్కేల్, పి.ఎఫ్, ప్రయాణ, వైద్య భత్యాలు, సర్వీసుకు సంబంధించిన వివిధ ఇరవైఆరు డిమాండ్లసాధనకోసం ఆగష్టు అయిదో తేదిన అన్ని జిల్లా కేంద్రాలలో వివిధ సంఘాలు తీర్మానాలు చేసి ముఖ్యమంత్రికి పంపిస్తారని వారు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించక పోతే ఆగష్టు ఇరవైన రాష్ట్ర సచివాలయం ముందు సామూహిక ధర్నా చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అప్పటికీ మార్పుకు స్పందించక పోతే "టీచర్స్ డే" సెప్టెంబరు 5న నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, ఆతర్వాత ఉపాధ్యాయుల సమాఖ్య సెప్టెంబరు ఎనిమిదో తేదిన సమావేశమై భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తుందని వారు తెలిపారు.

కాకినాడవద్ద 'ఫాస్ట్‌మోటార్‌బోటు' నిర్మాణం

హైదరాబాద్, జూలై 16:

ఆంధ్రప్రదేశ్ మత్స్యపరిశ్రమసంస్థకు ఢిల్లీలోని నౌకాబల కార్యాలయం నుంచి ఒక ఫాస్ట్‌మోటారుబోటు నిర్మాణానికి ఆదేశం వచ్చింది. దీనికయ్యేఖర్చు రూ. 8 లక్షలు. దీని పొడవు 7.8మీ, వెడల్పు 2.2 మీ. ఇందులో 8 మంది ప్రయాణించవచ్చు. కాకినాడవద్దవున్న ఈ సంస్థ బోటు నిర్మాణ ఆవరణలో ఈ మోటార్‌బోటు నిర్మాణం జరుగుతుంది.

ఆరు నెలలలోగా నిర్మాణం పూర్తిచేసి ఐ.ఎన్.ఎన్. కమాండింగ్ అధికారికి బొంబాయి- వప్పగించాలి

ఈ జి.ఆర్.పి. బోటుకు ఇంజను, హైడ్రాలిక్ గేర్‌బాక్స్ అమర్చివుంటాయి. నౌకాబలం నౌకలకు తగిలిస్తారు. పి.ఐ.పి. లకు సీనియరు అధికారులకు జలమార్గ ప్రయాణం నిమిత్తం ఉపయోగిస్తారు.

1985 నుంచి ఈ సంస్థ ఇప్పటి వరకు 1- డి.కె. పేలర్స్ నిర్మించి నౌకాబలానికి బట్వాడా చేసింది. కాకినాడవద్ద అత్యాధునిక ఓడల్లు నిర్మించే సదుపాయాలున్నాయి.

పెంబర్తి సందర్శించిన రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్‌కు స్వాగతం పలుకుతున్న వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ బి.పి.ఆచార్య, ఎస్.పి. తదితరులు.

పెంబర్తి కళాఖండాలను ప్రశంసించినగవర్నర్

జనగామ, జూలై 16:

రాష్ట్ర గవర్నర్ శ్రీ కె.కృష్ణకాంత్ సోమవారం వరంగల్ జిల్లా పెంబర్తి సందర్శించి, అక్కడ తయారవుతున్న వివిధ రకాల ఇత్తడి కళాఖండాలను పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ బి.పి.ఆచార్య, ఎస్.పి శ్రీ కె.నాగరాజు తదితరులు గవర్నర్‌కు స్వాగతం పలికారు.

ఇత్తడి కళాఖండాల తయారీదారుల సొసైటీ తరపున గవర్నర్‌కు జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గవర్నర్ సెంట వారి సతీమణికూడ వున్నారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

"జాతినిర్మాణానికి సత్వమైన ప్రాథమిక వసతులు కల్పించుచున్నది"

టెండర్లుకోరుతూ ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ శాఖాంకార్యాలయాలో ఉపయోగార్థమై ఒక సంవత్సరకాలంపాటు హిందీ మరియు ఇంగ్లీషులో వివిధ ఫారములు/పుస్తకాలు ప్రింటింగ్/బైండింగ్ కొరకు మంచి పేరు మరియు పరికరాలుకలిగిన ప్రింటింగ్ ప్రెస్‌లనుండి సీల్డుటెండర్లు భారతరాష్ట్రపతి తరపున డివ్యూటిజనరల్ సప్లయర్ (అడ్మినిస్ట్రేషన్) టెలికాం ఎ.పి. హైదరాబాదు వారిచే కోరబడి 30-7-90న వారు మ.3-00 గం.లకు తెరువబడును. రేట్లు పుస్తకములు/ఫారంలు ముద్రణకొరకు తెలుపబడవలెను. కాగితం ఈ కార్యాలయంచే సరఫరా చేయబడును. టెండర్ తోపాటు రు.2000-00 (రూపాయలు రెండువేలు మాత్రమే)లను ఈ కార్యాలయం యొక్క క్యాషియర్, రూమ్ నం. 401, దూరసంచార్‌భవన్ వారికిచెల్లించి ఆ మేరకు పొందిన వగదు రసీదు దాఖలువరచవలెను. టెండరుఫారము మరియు వివిధ ఫారములు/పుస్తకముల వివరాలను అసిస్టెంట్ డైరెక్టర్(జనరల్) చీఫ్‌జనరల్ మేనేజర్ (టెలికాం)వారి హైదరాబాదు రూంనం. 508, దూరసంచార్ భవన్, సాంపల్లి స్టేషన్‌రోడ్ హైదరాబాదు వారి నుండి అన్నిపనిదినములలోను కార్యాలయంనకు వేళలలో పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరుతేది 30-7-1990 సం. 2 గం. టు

సం/-
(కె.మురళీకృష్ణ)
డివ్యూటిజనరల్ మేనేజర్
(అడ్మినిస్ట్రేషన్)
తేది 13-7-90.

నం. TA/sd/2-77/90.

దక్షిణ మధ్య రైల్వే

టెండర్లకు బహిరంగపిలుపు

నం.CW/148/WV/4452 తేది:6-7-90

ఈ క్రిందగల పనులకుగాను అనుభవజ్ఞులైన కంట్రాక్టర్లనుండి/ఓపెన్ టెండర్లు సీలువేసిన కవర్లలో పర్సెంటేజ్ వద్దతిమీద టెండర్లు 16-8-90నాడు మ.1 గంట వరకు ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	MAGH-GDCR-PAPI Proposed Dead end siding earthwork in bank for laying BG Track, supplying stacking leading of 50mm ballast and extension of bridges.	4,09,212/-	10,230/-

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. ప్రతి టెండరునకు రూ.265-15 (రూపాయల రెండువందల అరవై అయిదు మరియు పైసలు పదిహేను మాత్రం)లను సీఫ్/డివిజన్ల్/కేషియర్(పే), దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికిగాని లేదా దక్షిణమధ్యరైల్వేపైగల ఏదైనా స్టేషన్‌మాస్టర్‌వకుగాని చెల్లించి ఆమీదట పొందిన వగదు రసీదును ఈ కార్యాలయంనకు దాఖలుచేయవలెను. ఈ కార్యాలయంనందు సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. ప్రతి పని దేనికదే విడివని. టెండరు ఒక్కొక్క పనికి 3 రాతికంకర నమూనా సీసాలను టెండరు సమయంలోనే దాఖలుచేయవలెను.
2. దరావత్తుసొమ్ము జతపరచని టెండర్లు ఖచ్చితంగా తిరస్కరించబడును.
3. టెండరుఫారం జారీకై అభ్యర్థనలు 14-8-90 నాడు సా.5-00 గం.వరకు అందుకోబడును. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో 14-8-90నాడు మ. 3గం.లకు తెరువబడును. టెండర్లు తెరచుసమయంలో హాజరుకాదలచిన టెండరుదార్లు హాజరుకావచ్చును. ఒకవేళ టెండరు తెరుచు తేదీ సెలవుదినము అయినట్లయితే టెండరు మరుసటి పనిదినమున తెరువబడును.

(సం)డివిజనల్ రైల్వేమేనేజర్/(వర్క్స్)/(బిజి),
దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్

PUB 241/90-91

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక

ఆంధ్రమహిళాసభ అధ్యక్షురాలు శ్రీమతి కె. సుగుణామణికి చెక్ అందజేస్తున్న ఎన్.బి.ఐ. చీఫ్ జోనల్ మేనేజర్ శ్రీ మజుందార్.

నాచారం అభివృద్ధికి అధికనిధులు ఖర్చు

నాచారం, జూలై 16: క్రాప్ మున్సిపల్ పరిధిలోని నాచారం ప్రాంతంలోనున్న 6 మున్సిపల్ వార్డుల అభివృద్ధికి గత 2 సంవత్సరాల మున్సిపల్ పాలనా కాలంలో అధిక మొత్తం నిధులను పథకాలను కేటాయించి అభివృద్ధికి కృషిచేశామని చైర్మన్ శ్రీ రాజిరెడ్డి తెలిపారు.

గతంలో జరిగిన కౌన్సిల్ సమావేశాలలో నాచారం ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయవద్దని కొందరు కౌన్సిలర్లు అడిగిన విషయాన్ని ఆయన దృష్టికితేగా, శ్రీ రాజిరెడ్డి పైవిధంగా చెప్పారు. మున్సిపాలిటీపాలన చేపట్టిన తరువాత 2 సంవత్సరాలలో నాచారంలోనున్న 6 వార్డుల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాల అమలుకు, కౌన్సిల్ తీర్మానాలు, ఆమోదం ద్వారా రూ.25 లక్షలు కేటాయించటం జరిగిందనీ, ఇప్పటికే దాదాపు 11 లక్షల రూపాయల ఖర్చుతో అభివృద్ధి పనులుచేయటం జరిగిందనీ, మిగిలిన పనులు అంచనాలువేసి, చేయటానికి సిద్ధంగా ఉన్నాయనీ, మున్సిపాలిటీలో నిధులు, వనరులను బట్టి అన్ని ప్రాంతాలకు సమానంగా ఆయా వార్డుల అత్యవసరాలను బట్టి పనులు చేపట్టి నిర్వహించటం జరుగుచున్నదని చైర్మన్ వివరించారు.

గత సంవత్సరాలలో నిధులు, వనరులువున్నా, లేకున్నా మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం అనేక పథకాలను కౌన్సిల్ ఆమోదించి, తీర్మానించి, అమలుపరచటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

శ్రీ బాలకృష్ణకు చెందిన 9వ వార్డులో రూ.4 లక్షలు కేటాయించగా రూ.2 లక్షలు ఖర్చు చేయటం జరిగింది. శ్రీ డి.ఎన్.యాదగిరికి చెందిన 10వ వార్డులో రూ. 4 లక్షల 25 వేలు కేటాయించగా, దానిలో 1 లక్ష 30 వేలు ఖర్చు చేశారు. శ్రీ మల్లయ్యకు చెందిన 11వ వార్డులో రూ. 3లక్షల 69 వేలు కేటాయించగా, వాటిలో 1 లక్ష 48 వేలు ఖర్చు చేశారు. శ్రీ శివమహేశ్వర్, వైస్-చైర్మన్‌కి చెందిన 12 వార్డులో రూ. 5 లక్షల 90 వేలు కేటాయించగా దానిలో రూ. 2 లక్షల 8 వేలు ఖర్చుచేశారు. శ్రీ బి. సుబ్బారావు 13 వ వార్డుకు చెందిన పనులకు రూ. 4 లక్షల, 8 వేలు కేటాయించి వాటిలో రూ. 2 లక్షల 7 వేలు ఖర్చు చేశారు. శ్రీ రామకోటేశ్వరరావుకి చెందిన 14వ వార్డులో రూ. 3లక్షల 50 వేలు కేటాయించగా దానిలో రూ. 2 లక్షల 1 వెయ్యి ఖర్చు చేశారు.

నాచారంలోని 6 వార్డుల మొత్తంలో 78 పనులు, పథకాలు ఆమోదించి, నిధులు కేటాయించగా వాటిలో ఇప్పటికే 48 పనులు, పథకాలు పూర్తి చేయటం జరిగిందని మున్సిపల్ అధికారులు వివరించటం జరిగింది. మెటల్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు కట్టటం, మొరంపోయటం, కల్వర్టులు నిర్మించటం, పారిశుధ్యపు సౌకర్యాలు, వీధి దీపాల నిర్మాణం, మంచినీటి సరఫరా మొదలైన పనులన్నీ ఆయా వార్డుల స్థితిగతులు, అవసరాలు, జనసంఖ్యను బట్టి అమలుచేయటం జరిగిందన్నారు.

నాచారంలోని 6వార్డుల పరిధిలోనున్న వివిధ కాలనీలలోనూ, ప్రధాన రహదారులపెంట, మొత్తం మాతనంగా దాదాపు రూ. 81 వేల ఖర్చుతో 179 వీధి దీపాలను నిర్మాణం చేయటం, పాతవాటికి, కొత్తవాటికి మరమ్మత్తులుచేయటం జరిగినట్లు తెలిపారు. 2 సంవత్సరాల కాలంలో వివిధ వార్డులలోని వివిధ ప్రాంతాలలో రూ.11 లక్షల 93 వేల ఖర్చుతో రోడ్లు బాగుపరచాలని కౌన్సిల్ ఆమోదించగా, ఇప్పటికే దాదాపు రూ. 3 లక్షల 63వేలు ఖర్చుతో రహదారులు నిర్మించటం కొన్నిచోట్ల బాగుచేయటం జరిగింది.

మురికివాడల నిర్మాణానికి 6వార్డుల పరిధిలో రూ. 7 లక్షల 10 వేలు ఖర్చు చేయటానికి కౌన్సిల్ ఆమోదించి, నిధులు కేటాయించగా, వాటిలో ఇప్పటికే రూ. 3 లక్షల 90 వేలకు పైగా ఖర్చు చేయటం జరిగింది. మంచినీటి సరఫరాకు 6వార్డులకు కలిపి రూ. 3 లక్షల 95 వేలకుపైగా కౌన్సిల్ కేటాయించగా దానిలో రూ. 1 లక్ష 56 వేలు ఖర్చు చేశారు.

నాచారంలోని మురికివాడగానున్న ఎర్రకుంటలో ఇ.జి.ఎస్.స్కీము క్రింద 1, 2, 3, ఫేస్‌లలో 1 లక్షరూపాయల ఖర్చుతో అదనంగా అంచెలవారీగా మెటల్‌రోడ్లు, షాబాద్ బండలు పరచటం, డ్రైనేజీ సౌకర్యం కల్పించటం, జరిగింది, క్రూషియల్ బ్యాలెన్సింగ్ పథకం క్రింద నాచారంలో రూ.32 వేల ఖర్చుతో ఒక కల్వర్టును నిర్మించటం జరిగిందన్నారు. లోకాస్ట్ శానిటేషన్ పథకం క్రింద నాచారంలోని బాబానగర్‌లో రూ. 71 వేల ఖర్చుతో ప్రజా మరుగుదొడ్లు నిర్మించటం జరిగిందన్నారు.

జూలై 9వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో సాధారణ పనులక్రింద కొన్నిటిని చేపట్టి, నిధులు కేటాయించి, కౌన్సిల్ ఆమోదించటం జరిగిందని చైర్మన్ తెలిపారు.

మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలను ఇదే విధంగా అభివృద్ధిచేయటం జరుగుచున్నదనీ, వచ్చే మార్చినాటికీ, ఆమోదించిన పథకాలు, పనులు అధికశాతం పూర్తి చేయటానికి కృషి చేస్తామని చైర్మన్ శ్రీ రాజిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. (కం)

వైమానికదళ విమానప్రమాదం

త్రివేంద్రం, జూలై 16: మద్రాసులోని తంబరం వైమానికస్థావరం నుండి త్రివేంద్రం ఆదివారం బయలుదేరిన వైమానికదళ విమానం ప్రమాదానికి గురైంది. వైమానికదళ ఎ.ఎన్.32 విమానశకలాలు ఇక్కడకు 70 కి.మీ దూరంలోని మరుతువమలి హిల్స్ వద్ద ప్రమాదానికి గురైంది.

సదరన్ ఎయిర్ కమాండ్ ఈ విషయం సోమవారం నిర్ధారించింది. అయితే మిగిలిన వివరాలు చెప్పడానికి నిరాకరించింది. ఈ విమానంలో ఐదుగురు ఉన్నారు.

ఢిల్లీకి ఫరూక్ అబ్దుల్లా

న్యూఢిల్లీ, జూలై 16: జమ్ము-కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా సోమవారం లండన్ నుండి ఇక్కడకు చేరుకొన్నారు. కాశ్మీర్‌లోయలో సంక్షోభం తీవ్రమై రాష్ట్రపతిపాలన విధించవలసిందిగా గవర్నర్ శ్రీ జగ్మోహన్ సూచించిన సమయంలో శ్రీ అబ్దుల్లా ఇక్కడకు చేరడం గమనించవలసిన విషయం.

సంక్షోభం తలెత్తిన రాష్ట్రంలో రాజకీయ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించే నిమిత్తం అబ్దుల్లాను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆహ్వానించింది. శ్రీ జగ్‌మోహన్‌ను రాష్ట్ర గవర్నర్‌గా నియమించినందుకు నిరసనగా శ్రీ అబ్దుల్లా జనవరిలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. శ్రీ అబ్దుల్లా ఇప్పటికే ఈ విషయమై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, రైల్వే మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండజ్‌తో చర్చలు జరిపారు.

'రోస్టర్' అమలుకై గిరిజన ఉద్యోగసంఘం డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 16: రాష్ట్రప్రభుత్వంలోని అన్నిశాఖలలో ఉద్యోగ నియామకాల సందర్భంలో, ప్రమోషన్ విషయంలో గిరిజన అభ్యర్థులపట్ల "రోస్టర్" పద్ధతిని ఖచ్చితంగా అమలుపర్చాలని రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నగరశాఖ డిమాండ్ చేసింది. నగరంలోని మిషనరీ పాఠశాలలో ఎస్.టి. విద్యార్థులను రిజర్వేషన్ ప్రాతిపదికపై చేర్చుకోవాలని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. మోతీలాల్ డిమాండ్ చేశారు. గురువారం నాడు జరిగిన నగరశాఖ సమావేశంలో ఎస్.టి. విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చే విషయంలో ఆదాయ పరిమితిని కేంద్ర ప్రభుత్వం రు. 12వేల నుండి రు. 24వేలకు పెంచటంపట్ల వలువురు హర్షం ప్రకటించారు. ఈ సంస్థకి 1990-92 సంవత్సరానికిగాను అధ్యక్షులుగా శ్రీ బి. మోతీలాల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ చంద్రభాన్‌నాయక్ ఎన్నికయ్యారు.

భక్తమీరాబాయి ఆరాధన

జంటనగరాల ప్రముఖ సాంస్కృతిక సంస్థ మనోరంజని ఈ నెల 11 వ భక్తమీరాబాయి ఆరాధన ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించింది. కుమారి రత్నకుమారి హిందీలో మీరా భజనగీతాలు ఆలాపించింది. శ్రీ కనకరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ కె.వి. భాస్కరరావు శ్రీ సిద్ధికి శంకరదాసు ప్రసంగించారు.

మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ

మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ (మాటూరి వెంకటనుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాల, సైదాబాద్, హైదరాబాద్) మేనేజింగ్ కమిటీ నూతన కార్యవర్గం :

చైర్మన్: కొణిజేటి వెంకటరత్నం. ఉపాధ్యక్షులు: కె. కామేశ్వరరావు, కె. అశోక్ రావు, కార్యదర్శి: కె.వి. సుబ్బారావు, సంయుక్తకార్యదర్శి: జె. గోపాల కృష్ణారావు, కోశాధికారి: ఎం.బి. ఎస్. పురుషోత్తం.

మదన్‌లాల్ (స్టీల్స్) యూనియన్

ఎల్. మదన్‌లాల్ (స్టీల్స్) లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం. అధ్యక్షుడు: ఎం. విక్రమ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు: ఎం.వెంకటరెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షుడు: దయాశంకరశర్మ, ఉపాధ్యక్షుడు: అశోక్‌కుమార్‌సింగ్, ప్రధానకార్యదర్శి: దయాశంకరప్రసాద్,

వ్యవసాయవిశ్వవిద్యాలయం ప్రమోషన్లలో అవకతవకలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 16: రాష్ట్రవ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ఉపాధ్యాయుల ప్రమోషన్ విషయంలో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారనీ, ఈ సందర్భంలో వీరు భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ (ఐ.సి.ఎ.ఆర్.) నియమ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నారనీ క్రాంతి సంగ్రామ పరిషత్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు శ్రీ వై.శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ జి.వెంకటేశ్వర్లు తెలిపారు.

సోమవారంనాడు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్ పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులప్రకారం కాకుండా అదనంగా 700 రూపాయలజీతం ఎక్కువగా ఇస్తున్నారనీ, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతున్నదనీ వారు తెలిపారు. ఐ.సి.ఎ.ఆర్. నియమ నిబంధనలను ఉల్లంఘించి 'మెరిట్ ప్రమోషన్ స్కీమ్' ప్రకారం ఇచ్చిన ప్రమోషన్లను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రమోషన్ల విషయంలో నర్సీస్‌బ్రేక్ అయిన వారికి కూడా అవకాశం కల్పించి వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు కొత్తపుంతలు తొక్కుతున్నారని శ్రీ శంకర్ అన్నారు. విశ్వవిద్యాలయానికి కేటాయించిన నిధులను నిర్దేశించిన అవసరాలకు కాకుండా, ఇతర విషయాలకు వెచ్చించడం జరుగుతున్నదనీ, ప్రభుత్వ అనుమతిలేకుండా స్వయం ప్రతిపత్తి పేరుతో అనేక అక్రమాలకు ఒడిగడుతున్నదనీ వారు ఆరోపించారు. ఈ విషయమై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ బదిలీ

మిర్యాలగూడ, జూలై [illegible] ఆరోపణల నేపథ్యంలో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీ [illegible] గిరిరెడ్డి ఈ నెల [illegible] అయ్యారు. మిర్యాలగూడ [illegible] పాలిటీలో విద్యుత్ [illegible] గోలు టెండర్లలోనూ, [illegible] జనసముదాయకేసులోనూ [illegible] పనిచేయకుండా అవినీతి [illegible] పాల్పడ్డారన్న ఆరోపణలు [illegible] వచ్చాయి. సుమారు [illegible] లంపాటు కమిషనర్ శ్రీ యాదగిరి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని [illegible] పాతంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్లు చేసిన ఆరోపణల [illegible] వమే ఆయన బదిలీకి కారణమైనా [illegible] కొందరు అంటుండగా రాజకీయ [illegible] ల్యంతో కోరుకొని రఘనారెడ్డి బల్లా [illegible] బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ బదిలీ చేయించుకున్నారని [illegible] మంత్రి మద్దతు ఉందని [illegible] చెబుతున్నారు. సమగ్రసంగతి [illegible] యానికి రాకుండా ఇంటర్వ్యూ [illegible] లయం పనులు చేయడంలో [illegible] చిన కొందరు కౌన్సిలర్లు అయిన [illegible] ప్రయత్నించారని తెలిసింది.

గతంలో భువనగిరి మున్సిపల్ [illegible] షనర్‌గా పున్నప్పుడు అక్కడి నైట్ [illegible] ఈయనపై చేయిచేసుకొని, ఇక్కడికి [illegible] బదిలీ చేయించుకోమని చెప్పి మిర్యాలగూడకు పంపారని తెలిసింది. అలా ఇటీవల మాంసం మార్కెట్లు భూకబ్జాలను అక్రమంగా నిర్మిస్తున్నారని దుకాణాలను కూలగొట్టేందుకు ప్రయత్నించి ప్రతిమటన ఎదుర్కొనడం, టిటిడి కౌన్సిలర్ చంద్రమౌళిని కమిషనర్ దుర్భాషలాడడం సిబ్బంది [illegible] చేయడం జరిగింది. పరిస్థితి అర్థం చేసుకున్న కమిషనర్ యాదగిరిరెడ్డి బదిలీ చేయించుకున్నారని కొందరు అంటున్నారు.

కాలేజీలో లెక్చరర్ల కొరత

నాగర్‌కర్నూలు, జూలై 16: (ప్రత్యేక వార్త) మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూలు జూనియర్ కళాశాలలో లెక్చరర్ల కొరత వలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఇక్కడ జరిగిన ఎస్.ఎస్.యు.ఐ. విద్యార్థుల సమావేశంలో విద్యార్థి నాయకుడు శ్రీ [illegible] రాంలింగారెడ్డి తులు, శ్రీలంకలో [illegible] వెంట [illegible] మవనరిపాట్లల్లో [illegible] మింగ [illegible] అని డిమాండ్ చేశారు.

పద్మశాలి విద్యార్థులకు ఆర్థిక సహాయం

మారేడ్‌పల్లి, జూలై 16: సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోనున్న "పద్మశాలి సేవాసమాజం ట్రస్ట్" అధ్యర్యంలో, పేదవారైన పద్మశాలి. విద్యార్థినీ, విద్యార్థులకు, పై చదువులు చదువుకోటానికి ఆర్థికసహాయం అందించటానికి సంస్థ కృషి చేస్తున్నదని కన్వీనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

వెనుకబడిన తరగతులకు చెందిన పద్మశాలియేతరులు కూడా ఆర్థిక సహాయానికి ఈ సంస్థకు దరఖాస్తులు చేసుకొనవచ్చునని ప్రకటించారు. 1990-91 విద్యా సంవత్సరానికి వారు ప్రకటించిన స్కాలర్‌షిప్పులను పొందటానికి 7వ తరగతి, ఎస్.ఎస్.సి, ఇంటర్‌మీడియట్ పాసైన విద్యార్థులు పైచదువులు చదువుకోటానికి ఆర్థికసహాయం అందించటానికి దరఖాస్తులను ఆగస్టు 5వ తేదీలోగా పెట్టుకొనవలసిందిగా ప్రకటించారు.

దరఖాస్తు కాగితంపైన వారి పూర్తి వివరాలతోపాటు, మార్కులలిస్టు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను బోనఫైడ్ సర్టిఫికెట్‌ను జతపరచి, మారేడ్‌పల్లిలోనున్న పద్మశాలి సేవాసమాజం ట్రస్ట్ కన్వీనర్‌కు అందజేయాలని సంస్థ కోరింది (కం)

పోలీస్ స్టేషన్‌లోనే బాంబు పేలింది!

నర్సరావుపేట, జూలై 16: (నవవార్త): స్థానిక పోలీస్ స్టేషన్‌లోనే బాంబుపేలి దడ్డరిల్లింది. నర్సరావుపేట చుట్టుప్రక్కల అనేక గ్రామాల్లో ఇంతవరకు బాంబులు పేలడం, మామూలుగానే జరుగుతూనే ఉన్నాయి. కానీ శనివారం మధ్యాహ్నం నర్సరావుపేట టూరల్ పోలీస్ స్టేషన్‌లోనే బాంబు పేలడంతో పలువురు ముక్కుమీద వేలేసుకున్నారు. బాంబు పేలగానే స్టేషన్‌లో ఉన్న వారంతా బయటకు పరిగెత్తుకు వచ్చారు. చుట్టుప్రక్కల గ్రామాల్లో బాంబులు పేలడం, అక్కడికి పోలీసులు వెళ్లి గాలించి బాంబుల్ని పట్టుకురావడం దాచడం జరుగుతుంది. అలా తెచ్చిన బాంబు ఒకటి స్టోర్ రూమ్‌లో పేలింది. ఏ విధమైన ప్రమాదం, నష్టం జరగలేదు. పోలీసులు మాత్రం [illegible] టంగా చెప్పడం లేదు.

నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

ఉప్పల్, జూలై 16: వివిధ జిల్లాలలో ఉపాధ్యాయులను ఎంపికచేసి, ఏడాది నుంచి వారికి నియామక ఉత్తర్వులివ్వకుండా వేధించడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ డి. అంజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాలరాజు ఒక ప్రకటనలో ఖండించారు. వారికి వెంటనే నియామక ఉత్తర్వులివ్వాలని వారు డిమాండ్ చేసారు.

ఉపాధ్యాయులను క్రమబద్ధం చేసి, ఆ ఖాళీలలో ప్యానల్ అభ్యర్థుల్ని నియమిస్తామని మంత్రులు హామీ ఇచ్చికూడా, అమలు జరపటం లేదనీ వారు విమర్శించారు. ప్యానల్ టీచర్స్ జరిపే ఆందోళనకు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పూర్తి మద్దతు ఇస్తుందని వారు తెలిపారు.

ప్యానల్ లిస్టు అభ్యర్థులు తమ బాధలు వెళ్ళబోసుకోవడానికి మంత్రివర్గానికి వెళ్ళగా మంత్రిణి కుక్కల్ని ఉసిగొల్పడాన్ని అటవిక చర్యగా వారు అభివర్ణించారు. ప్యానల్ ఉపాధ్యాయులకు వెంటనే నియామక ఉత్తర్వులివ్వాలని వారు డిమాండ్ చేసారు.

చదువుతోపాటే ప్రజాసేవ

నాగరకర్నూలు, జూలై 16: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభివృద్ధి చేసుకుంటూ సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్రజలకు సేవచేయాలని మహబూబ్‌నగర్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీ ధర్మారెడ్డి ఇటీవల బిజ్నేపల్లి మండలం పాలెంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నిర్వహించిన జాతీయసేవా శిబిరం ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉద్బోధించారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ డైరెక్టరు డా. డి. నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. రామకృష్ణారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ డి. కోటేశ్వరరావు, నాగర్‌కర్నూలు శాసనసభ్యుడు శ్రీ వి. మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రికి చెందిన గురూజీ శ్రీ రామలింగ సిద్ధాంతి ఆధ్వర్యంలో నగరంలోని నారాయణగూడాలో జరుగుతున్న మహాయజ్ఞం.

ప్యానల్ ఉపాధ్యాయులకు

నిర్మాత సత్యనారాయణ, ఇళయరాజా, గీతాకృష్ణ.

కె.వి.వి.సత్యనారాయణ కొత్తచిత్రం!

"రాడి నెంబర్ 1" వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ నిర్మాత కె. వి. వి. సత్యనారాయణ, యంగ్ డైనమిక్ డైరెక్టర్ గీతాకృష్ణ దర్శకత్వంలో క్రేజీ హీరోయిన్ నిరోషా కథానాయికగా, 'సూపర్ మ్యూజిక్' డైరెక్టర్ ఇళయరాజా సంగీత దర్శకుడిగా ఆగస్టు 1 నుండి ఓ పెర్ఫెక్ట్ కమర్షియల్ చిత్రాన్ని ప్రారంభిస్తున్నారు. 'కోకిల' వంటి సెన్సేషనల్ హిట్‌ను అందించిన పెర్ఫెక్ట్ చిత్రాల దర్శకుడిగా పేరుపొందిన యువదర్శకుడు గీతాకృష్ణ ఈ చిత్రాన్ని సైకోథ్రిల్లర్‌గా రూపొందించబోతున్నారు.

ఈ చిత్రం గురించి దర్శకుడు గీతాకృష్ణ చెబుతూ ఈ చిత్రకథ ఓ విచిత్రమైన మానవిక సంఘర్షణకు సంబంధించినది. జీవితంలో అనుకోకుండా ఎప్పుడయినా ఒక భయానక దృశ్యాన్ని చూసి షాక్ తిన్నప్పుడు - ఆ దృశ్యం మనసులో బలంగా ముద్రపడిపోవటం అన్నది సహజం. అయితే అప్పుడప్పుడూ ఆ దృశ్యం తిరిగి జ్ఞప్తికి రావటంతో ఆందోళన చెంది, చింత చింతగా ప్రవర్తించటాన్ని స్కిజోఫేరీనియా - ఎమ్నీసియా అంటారు. ఈ చింత ప్రవృత్తిని ఆధారం చేసుకొని... కలకత్తా నగరంలో సంచలనం సృష్టిస్తున్న సైకో కిల్లర్‌ని పోలిన భయంకరమైన పాత్రకుణ్ణి ఎలా పట్టుకోగలిగారు ? అన్న అంశంతో ఎంతో ఆసక్తికరంగా సాగుతుంది ఈ సబ్జెక్ట్. ఈ సైకో థ్రిల్లర్‌లో మ్యూజిక్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది అన్నారు.

కె. వి. వి. సత్యనారాయణ, గీతాకృష్ణ, ఇళయరాజా, నిరోషాల కాంబినేషన్‌లో తయారయ్యే ఈ సెన్సేషనల్ చిత్రంకూ సంబంధించిన మిగిలిన అని వివరాలు అతిత్వరలోనే తెలియజేస్తారు.

- బి. ఎ. రాజు

ఇకనుండి అన్ని చిత్రాలూ సింగిల్ షెడ్యూలులోనే

"ఇకనుండి కొత్తగా ప్రారంభం అయ్యే అన్ని చిత్రాలూ ఒకే షెడ్యూలులో పూర్తయ్యేలా ప్లాన్ చేస్తున్నాను" అన్నారు, డాషింగ్ హీరో కృష్ణ - పద్మలయా స్టూడియోలో కలిసినపుడు. "ఒక షెడ్యూలులో చిత్ర నిర్మాణం జరపడం వలన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరూ

రాకెట్ వేగంతో రాజేంద్రప్రసాద్ చిత్రాలు!

అందమైన నటుడే కాక - అల్లాదాన్ని, ఆనందాన్ని పంచిపెట్టే సహృదయుడు - రాజేంద్రప్రసాద్! విజయదాసీ పీడు నేతృత్వంలో తయారైన 'మనుజునానికి మరదలుపిల్ల' - సత్యాంగుడు

- ప్రజానటుడు కృష్ణ

ఈ చిత్రంమీద పూర్తిగా కాన్సంట్రేట్ చేస్తారు. సంవత్సరాలు అవుతుంది చిత్రాల కంటే ఒకే షెడ్యూలులో నిర్మాణం జరుపుకునే చిత్రాలు మంచి క్వాలిటీతో తయారవుతాయి. మేము నిర్మించిన - అల్లూరి సీతారామరాజు చిత్రం కూడా ఒకే షెడ్యూలులో పూర్తయింది" అని వివరించారు సాహస నటుడు కృష్ణ. ప్రస్తుతం తాను 'దారి నాయకుడిగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఎన్.వి.యన్. క్రియేషన్స్ వారి భారీ ప్రతిష్టాత్మక చిత్ర నిర్మాణ కార్యక్రమాల్లో చాలా బిజీగా ఉన్నారు. సంచలన నటుడు కృష్ణ, హీరోగా, దర్శకుడిగా తనదైన ఓ ప్రత్యేక బాణీలో అఖండ విజయాలు సాధిస్తున్న ఈ రియల్ హీరో ఈ సంవత్సరం మరిన్ని సాహసాలు చేయబోతున్నాడు.

దరంగా తయారై త్వరలో మహాజనం ముందుకు రావటానికి ఉరకలు వేస్తోంది. రాకెట్ వేగంతో దినదిన ప్రవర్ధమానమవుతూ, ఆంధ్ర ప్రజల హృదయాల్లో ఓ ప్రత్యేకతను సంపాదించుకున్న నవ్వుల రాజు రాజేంద్రుని "చిత్రాలు" రాకెట్ వేగంతో షూటింగ్స్ జరుపుకుంటోన్నాయ్!

ముక్కపాటి, కరణంలపై పోరాటరంగం సిద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ, జూలై 16: :కృష్ణా జిల్లాకు చెందిన మంత్రులు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు, శ్రీ కరణం ఈశ్వరకుమార్‌లపై పోరాటానికి పిన్నమనేని వాయకత్వాన గల వర్గం రంగం సిద్ధం చేసుకొన్నది. జిల్లా పరిషత్ 'వన్' ఎన్నిక పేరిట ఆదివారం ఇక్కడ పరిషత్ చెయిర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఏర్పాటుచేసిన సమావేశం అందుకు వేదికగా ఉపయోగించింది.

సమావేశానికి హాజరైన వారంతా పూర్తిగా పోరాటానికి మద్దతు తెలుపుతూరనడానికి దాఖలాలు లేవు.

బందరు పార్లమెంటు సభ్యుడు శ్రీ కావూరి సాంబశివరావు, శాసనసభ్యులు సర్వశ్రీ పాండుగు వెంకటరావు, కోమటి భాస్కరరావు, కనుమూరి బాపిరాజు, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పేర్ని కృష్ణమూర్తి, బూరగడ్డ వేదవ్యాస్, కోనేరు రంగారావు, మునుమూరు రత్నబోస్, 29 మంది కాంగ్రెస్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులలో పాతిక మంది ఈ సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

పోరాటానికి 'గురి' అవుతున్నట్లు చెప్పబడుతున్న మంత్రులు ఇద్దరూ ప్రభుత్వ అతిథి గృహంలో వుండగానే, పర్లాంగుదూరంలో వున్న జిల్లా పరిషత్ అతిథి గృహంలో పోరాట వంతాపై చర్యలు జరగడం ఒక విశేషం.

సమావేశానికి హాజరు కావలసిందిగా మంత్రులు ఇద్దరికీ ఆహ్వానాలు పంపామని అయితే వారు హాజరు కాలేదని చెయిర్మన్ శ్రీ పిన్నమనేని చెప్పారు.

సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానం అందుకొన్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ రోశయ్య కూడా అదివారం ఉదయం విజయవాడకు వచ్చి, ప్రభుత్వ అతిథి గృహంలో మకాంవేసి సుమారు రెండు గంటల సేపు వుండి తిరిగి హైదరాబాద్ వెళ్లి పోయారు. సమావేశానికి హాజరు కాలేదు.

తక్కిన ఇద్దరుమంత్రుల కోరికపైనే శ్రీ రోశయ్య హాజరు కాలేదని తప్పుకొంటున్నారు. అసమ్మతి కార్యకలాపాల 'వేదిక'గా వుండే ఆ సమావేశానికి హాజరు కావడం ఉచితం కాదని శ్రీ రోశయ్య భావించి వుండాలి.

అయితే సమావేశానంతరం శ్రీ పిన్నమనేని, శ్రీ చనుమోలు శ్రీ రోశయ్య వున్నచోటుకి వెళ్లి అక్కడ నతో కొంతసేపు మాట్లాడి వచ్చారు.

అన్ని జిల్లాలకంటే అధికంగా తుపాను నష్టపడిన కృష్ణాజిల్లానూ ఇతర వాటితో సమానంగా చూడటం, జిల్లాకు కేవలం రు. 64 లక్షల నిధులు విడుదల కావడం, జిల్లా శాసన సభ్యులను జిల్లా మంత్రులు పట్టించుకొనక పోవడం, స్థానిక సంస్థల వ్యవహారాల్లో మంత్రులు "అనవసరంగా" జోక్యం చేసుకోవడం వంటి అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి.

మంత్రులు ముఖ్యంగా ముక్కపాటి అవినీతి ఆరోపణలపై తీర్మానం చేయాలన్నంత వరకు ఒక సభ్యుడు సూచించారని అయితే "క్రమశిక్షణ బాణం పడగలదన్న ఆలోచనతో విరమించుకొన్నారని తెలియ వచ్చింది.

ముఖ్యమంత్రి రాగానే జిల్లా పరిస్థితులను గూర్చి, ఇద్దరు మంత్రు వ్యవహారాలను గూర్చి ఫిర్యాదు చేయాలనే సూచనకు సమావేశంలో కొందరు ఆమోదం తెలిపారు.

ముఖ్యమంత్రిని మార్చాలని తాను కోరడం లేదని, జిల్లామంత్రుల మీదనే తమ ధ్యేయం అని ఇటీవల హైదరాబాద్‌లో ప్రకటించిన శ్రీ కావూరి సాంబశివరావు ఇప్పుడు ఒక మెట్టు ముందుకు వెళ్లి అసలు ఆ ఇద్దరిని తాను మంత్రులుగా గుర్తిస్తేకదా అని పత్రికల వారిపట్ల వ్యాఖ్యానించే వరకు వెళ్లారు.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నేదురోలు పాపయ్య కూడా విజయవాడ వచ్చి వెళ్లడంగాని, అదున పర్యటన విశే

బేగంపేట విమానాశ్రయంలో ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి స్వాగతం చెబుతున్న రాష్ట్ర మంత్రులు శ్రీ సమరసింహారెడ్డి, శ్రీ రోశయ్య.

శ్రీ రాజీవ్‌గాంధీతో సినీనటుడు, ఎం.పి. శ్రీ కృష్ణ, పార్లమెంటు సభ్యుడు శ్రీ కావూరి సాంబశివరావు.

శ్రీ రాజీవ్‌గాంధీతో శ్రీ హెచ్.కె.ఎల్.భగత్ మదన్‌మోహన్

తిరుగులేని నేత చెన్నా

(1వ పేజీ తరువాయి)

ఎం. శశిధరరెడ్డి, రెవెన్యూమంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి లాంజిలో శ్రీ రాజీవ్ ప్రక్కనే కూర్చున్నందున అన్ని మృతివర్గానికి చెందిన వారూ ఎక్కువగా ఎవరూ వచ్చి మాట్లాడలేదు.

పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ మజ్జి తులసీదాసు శ్రీ రాజీవ్‌గాంధీ వద్దకు వచ్చి రహస్యంగా చెవిలో ఏదో మాట్లాడగా ఆ విషయాలు భగత్ చూసుకుంటారు అని శ్రీ రాజీవ్ అన్నారు.

విమానాశ్రయం వద్ద గల షామియానాలో కూర్చున్న కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులను, పార్లమెంటు సభ్యులను, మంత్రులను మర్యాదపూర్వకంగా శ్రీ రాజీవ్‌గాంధీ పలకరించారు. అక్కడ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు 'విమానాశ్రయంలోగల లాంజి వద్దకు తరలిరాగా పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, కె.ఎన్. రావు, టి. బాలాగౌడ్, సినీనటుడు కృష్ణ శ్రీ రాజీవ్‌తో చర్చలు జరిపారు.

ఆ తరువాత వారు లాంజిలోకి వచ్చారు. ఈ నలుగురు పార్లమెంట్‌సభ్యులు వేదిగా ముందు సోఫాలో కూర్చుండగా శ్రీ రాజీవ్ లోపలకువెళ్ళి పార్టీ నాయకులతో చర్చలు జరిపారు. అందరు చెప్పిన విషయాలను శ్రీరాజీవ్ సాంతంగా విన్నారు.

శ్రీరాజీవ్‌తో మీరు ఏమి చర్చించారని పార్లమెంట్‌సభ్యుడు శ్రీ రాజశేఖర్‌రెడ్డిని విలేఖరులు అడగగా "మర్యాదపూర్వకంగా మాట్లాడాం కొత్త విశేషాలు ఏమిలేవు" అని మాత్రం ఆయన సమాధానంగా చెప్పారు.

నగర యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ గౌరిశంకర్ షామియానాలోకి శ్రీరాజీవ్ వస్తుండగా ఆయన చెవిలో ఏదో రహస్యంగా చెప్పారు. శ్రీ గౌరిశంకర్‌ను మీరు శ్రీ రాజీవ్‌తో ఏమి చెప్పారు అని విలేఖరులు అడగగా నక్సలైట్లసమస్యను, పార్టీనాయకత్వం వ్యవహారాలను చెప్పానని అన్నారు.

షామియానాలో తొక్కిసలాట

విమానాశ్రయంలోగల షామియానా వద్దకు శ్రీ రాజీవ్‌గాంధీ రాగానే యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు మూకుమ్మడిగా "రాజీవ్ జిందాబాద్" అంటూ నినాదాలు చేస్తూ తోసుకురాగా తొక్కిసలాట జరిగింది. శ్రీ రాజీవ్‌గాంధీపై వారంతా పడిపోవడంతో ఒక దశలో శ్రీరాజీవ్‌గాంధీ వారిని ప్రక్కకు నెట్టివేశారు. శ్రీ రాజీవ్ సెక్యూరిటీ విభాగం, పోలీసులు వారిని బయటకు నెట్టి శ్రీ రాజీవ్ ముందుకు వెళ్ళడానికి మార్గం ఏర్పరచారు.

రాజీవ్‌కు అఖండస్వాగతం

ఢిల్లీ నుంచి నగరానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీకి బేగంపేట విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం లభించింది.

ఢిల్లీ నుంచి రెగ్యులర్ విమానంలో విమానాశ్రయంలో దిగిన శ్రీ రాజీవ్ వద్దకు ఆర్థికమంత్రి శ్రీ కె. రోశయ్య, రెవిన్యూమంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ కోటపున్నయ్య ప్రభృతులు స్వాగతం పలికారు. శ్రీ రాజీవ్ వెంట పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ హెచ్.కె. ఎల్. భగత్ కూడా వచ్చారు.

విమానం దిగగానే శ్రీ రాజీవ్‌గాంధీ షామియానా వద్దకు వచ్చి అక్కడ: ఉన్న రాష్ట్రమంత్రులు, పార్లమెంటుసభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, మాజీమంత్రులతో ముకుళితహస్తాలతో నమస్కారం చేస్తూ కరచాలనం చేశారు. అనంతరం విమానాశ్రయంలోగల లాంజిలోకి వెళ్ళి పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన అనంతరం కాంగ్రెస్ (ఐ) నాయకులతో చర్చలు జరిపారు.

రాజీవ్, ఎన్టీఆర్ కలయిక

మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు ఈ రోజు ఢిల్లీ నుంచి ఒకే విమానంలో బేగంపేట విమానాశ్రయానికి వచ్చారు.

విమానం నుంచి ఇద్దరు నాయకులు ఒకే సారి మెట్లమీదుగా దిగారు. మెట్ల పైఇద్దరు చేతులు ఊపుతూ ఏదో మాట్లాడుకున్నట్లు కనిపించింది.

"ఎన్టీఆర్‌తో మీరు కలిసి వచ్చారు కదా ఏమైనా మాట్లాడారా అని విలేఖరులు శ్రీ రాజీవ్‌గాంధీని ప్రశ్నించగా ఇష్టాగోష్ఠిగా, ఆనందంగా ముచ్చటించుకున్నాం అంతే" అని శ్రీ రాజీవ్ చిరునవ్వుతో అన్నారు.

రాజీవ్ విశాఖకు పయనం

ఉదయం 8.55 నిముషాలకు బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీ 10.20 నిముషాలకు తుఫాను ప్రాంతాలను పర్యటించడానికి విమానంలో విశాఖపట్నంకు బయలుదేరివెళ్లారు. ఆయన వెంట ఆర్థికమంత్రి శ్రీ రోశయ్య సహకారశాఖామంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డి ప్రభృతులు వెళ్ళారు.

బ్రిటిష్ సినిమానటి లాక్‌వుడ్ మృతి

లండన్, జూలై 16:

ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ చిత్రం "ది లేడీ వానిషెస్" లో నటించి 1940 దశకంలో బ్రిటిష్ చలనచిత్ర రంగంలో సుస్థిరస్థానం సంపాదించిన గోధుమ రాయగల అందాల నటి మార్గరెట్ లాక్‌వుడ్ ఆదివారం నాడు మరణించింది.

ఆమె వయసు 73 సంవత్సరాలు. 1916 సెప్టెంబర్ 15వ తేదిన జన్మించిన లాక్‌వుడ్ తన 12 వ ఏట "ఎ మిడ్‌సమ్మర్ నైట్స్ డ్రీమ్" చిత్రంతో మొట్టమొదటి సారిగా నటిగా పరిచయమయింది. రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్‌లో శిక్షణ పొంది లాక్‌వుడ్ మొదటిసారిగా "లోర్నాడూన్" చిత్రాన్ని నిర్మించి అతిచిన్న వయసులో తన 19వ ఏట నిర్మాతస్థాయికి కూడా ఎదిగింది.

"నైట్ ట్రైన్ టూ మ్యూనిచ్", "దిమాన్ ఇన్ గే", "దివికెడ్ లేడీ" చిత్రాలు ఆమెకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

"ది ఎకెడ్ లేడీ" చిత్రంలో ఆమె అర్ధనగ్నంగా గౌను ధరించిన తీరుకు బ్రిటిష్ ప్రభుత్వం అభ్యంతరం చెప్పడంతో, సినిమా సగభాగం షూటింగ్ అమెరికాలో జరపవలసి వచ్చింది.

చౌతాలాపై రాజీవద్దు

న్యూఢిల్లీ, జూలై 16:

ప్రధాని పదవిలో కొనసాగవలసిందిగా సోమవారం అనేకమంది పార్లమెంట్ సభ్యులు శ్రీ వి.పి.సింగ్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. అంతేకాక శ్రీ చౌతాలా విషయంలో దృఢమైన వైఖరి అవలంబించాలని కూడా కోరారు. బృందాలుగా వచ్చిన పార్లమెంట్ సభ్యులు శ్రీ సింగ్‌కు తమ వుద్దతును పునరుద్ఘాటించారు.

దేశం నలుచెరగులనుండి పార్లమెంట్, శాసనసభల సభ్యులు ఇదే విధంగా ప్రధానికి సందేశాలు పంపుతున్నారు. సోమవారం సాయంత్రానికి చౌతాలా విషయం తేల్చవలసిందిగా ప్రధాని జనతాదల్ అధ్యక్షుని కోరడం సమంజసమేనని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారు.

రైలు,ట్రాక్టర్ ఢీ, వ్యక్తికి గాయాలు

కదిరి, జూలై 16:

అనంతపురంజిల్లా కదిరి సమీపంలో రైలు, ట్రాక్టరును ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన గురువారంనాడు జరిగింది.

భూస్వాముల కబ్జాలో చెన్నూరు



చెన్నూరు నియోజకవర్గంలో భూమి సమస్య తీవ్రంగా వుందని ఆ నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ బి.జనార్దన్ తెలిపారు. భూ సంస్కరణలు చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడంవల్ల తప్పుడు డిక్లరేషన్లు ఇచ్చి భూస్వాములు 2 వేల ఎకరాలు భూమిని ఉంచుకున్నారని చెప్పారు. దీనికి తోడుగా 38-ఇ. కేసులు కౌల్‌దార్ల చట్టాలు, పోరంబోకు భూములు సమస్య కూడా ఉందని, భూమిని స్వాధీనంలో ఉంచుకుని సాగుచేసుకుంటున్న వారికి చట్టాలులేవని వివరించారు. నక్సలైట్లు ఈ సమస్యలన్నింటిని చేపట్టి పరిష్కరిస్తున్నందువల్ల చిన్న రైతులు, పేదవర్గాలవారు వారికి సానుభూతిపరులుగా మారుతున్నారని తెలిపారు.

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత ఆరునెలలనుంచి అభివృద్ధి పథకాలేమీ అమలు జరగడంలేదని ఆయన చెప్పారు. మారుమూల ప్రాంతాలు అభివృద్ధి కార్యక్రమం క్రింద ఆదిలాబాద్ జిల్లాకు 5 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు నిధులు రాలేదని తెలిపారు.

విద్యుత్ సరఫరా కార్యక్రమంగాని, పాఠశాల భవనాలు నిర్మాణంగాని గత సంవత్సరం చేపట్టినవేనని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు 7 వేల ఎకరాలు సాగులోనికి వచ్చే గొల్లవాగు ప్రాజెక్టు సర్వేను పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపామని చెప్పారు. అడవులకు సంబంధించి కేంద్రం అనుమతి ఇవ్వనందు వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపవలసివుందని అన్నారు. గత సంవత్సరం వర్షాలకు గండ్లుపడిన ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులకు ఎటువంటి కార్యక్రమం చేపట్టలేదని చెప్పారు. గత సంవత్సరం చేపట్టిన 25 పాఠశాల భవనాల నిర్మాణం మాత్రం కొనసాగుతున్నదని తెలిపారు.

రవాణా సౌకర్యాల పరిస్థితికి వస్తే పూర్తి అధ్వాన్నంగా ఉందని అన్నారు. చెన్నూరు దాటిన తరువాత 35 కి.మీ. వరకు తమ నియోజకవర్గం పరిధి వుంటే 15 కి.మీ. వరకే రోడ్లు ఉన్నాయని చెప్పారు. చెన్నూరు-చేమనపల్లి రోడ్డు నిర్మాణానికి 35 లక్షలు, నిన్నల్-చేమనపల్లి రోడ్డుకు 20 లక్షలు కేటాయించారని తెలిపారు. 32 కి.మీ.ల్ల జీమారం-నిన్నల్ రోడ్డును ఆర్ అండ్ బి తీసుకున్న తరువాత 15 కి.మీ.లు మాత్రమే తారు రోడ్డుగా మార్చారని చెప్పారు. ఈ రోడ్డులో రెండు ప్రధాన వంతెనలను నిర్మించారని, జైపూర్-పాపనూర్ రోడ్డును బి.టి. రోడ్డుగా మార్చారని, జైపూర్-ఇందారం రోడ్డులో 16 కి.మీ.ల్ల బి.టిగా మార్చారని తెలిపారు. గత సంవత్సరం తీసుకున్న గృహనిర్మాణ కార్యక్రమం బాగా జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ధృతరాష్ట్రకౌగిలి

(1వ పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా జరిగిందని పార్టీ అధిష్ఠానవర్గానికి నచ్చచెప్పే ఆలోచనలు చేస్తున్నారు.

రాజకీయంగానూ, సిద్ధాంతపరంగానూ, సమస్యాత్మకంగానూ సతమతమౌతూ ఇంటా బయటా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న జనతాదల్ నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీని చీల్చటానికి సమ్మతిస్తుందా అన్నది ప్రశ్న. శ్రీ దేవీలాల్ దిగిరాని పక్షంలో శ్రీ వి.పి.సింగ్ గద్దెపై కొనసాగాలంటే పార్టీని చీల్చటం కన్నా గత్యంతరం లేదని జనతాదల్ నాయకులలో ఒక వర్గం అభిప్రాయపడుతున్నది.

చౌతాలా అనుచరులు ప్రాంతీయ పార్టీ పెట్టే పక్షంలో ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ఇరకాటంలో పడతారు. ఆయన ప్రాంతీయపార్టీలో చేరినా చేరకపోయినా ఉపప్రధానిగా, ఆ మాటకొస్తే కేంద్ర మంత్రిగా కొనసాగటం కష్టం. ఇరకాటంలో పడటం, ఇతరులను ఇరకాటంలో పెట్టటం ఉపప్రధానికి కొత్త ఏమీకాదు. అయితే ఆయన చేతులు ముడుచుకొని కూర్చోరనేది అందరికీ తెలిసిన విషయం. ఏంచేస్తారనేది చేరే ప్రశ్న. ప్రధానమంత్రి శ్రీ దేవీలాల్‌ను, ఆయనకు డూడూ బసవన్నలుగా తయారైన శాసనసభ్యుల అభిప్రాయాలనూ ఖాతరు చేయకుండా హర్యానా శాసనసభను రద్దుచేసి రాష్ట్రపతిపాలన విధించే అవకాశం లేకపోలేదు. అయితే ప్రధాని అందుకు పూనుకుంటారా? ఒకే ఒక నియోజకవర్గంలో జరిగిన దౌర్జన్యకాండ, తదుపరి పాలకపక్షంలో వచ్చిన పరిణామాల కారణంగా శాసనసభనే రద్దుచేయటం ప్రజాస్వామ్యమనిపించుకుంటుందా, రాష్ట్రంలో రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడనప్పుడు రాష్ట్రపతి పాలన విధించటం ఎలా? ఇలా అనేక ప్రశ్నలను ఎదుర్కొనవలసివస్తుంది. చౌతాలా గద్దె దిగటంతో తాను గద్దెపై కొనసాగటాన్ని ముడిపెట్టిన ప్రధాని యింత తీవ్రమైన చర్య తీసుకోరని పలువురు భావిస్తున్నారు.

తండ్రీ కొడుకుల సమ్మతితో శాసనసభను రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరిపించవచ్చు కాని, అలా చేస్తే తండ్రీ కొడుకులు తమ మూల్యాన్ని డిమాండ్ చేయటం ఖాయం. శ్రీ చౌతాలా అవద్దర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలనీ, తాను చెప్పిన వారికే సీట్లు యివ్వాలని, ఉపప్రధాని డిమాండ్ చేయవచ్చు.

ప్రధాని పదవికి రాజీనామాను శ్రీ బొమ్మైకి పంపటం ద్వారా శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ ఒకదానిని మాత్రం సాధించగలిగారు. చౌతాలాను గద్దె ఎక్కించటంలో తన ప్రమేయంలేదని నేషనల్ ఫ్రంట్‌లోని భాగస్వామ్యపక్షాలనూ, ప్రభుత్వాన్ని బలపరుస్తున్న మిత్రపక్షాలనూ ఒప్పించగలిగారు. ఈ విధంగా ఆయన తన వ్యక్తిగత ప్రతిష్ఠను కొంతమేరకు పునరుద్ధరించుకోవటంలో కృతకృత్యులయ్యారు. అందువల్లనే భాగస్వామ్యపక్షాలూ, మిత్రపక్షాలూ ఆయన గద్దె దిగవలసిన అవసరం లేదని, శ్రీ చౌతాలా గద్దె దిగితే సరిపోతుందని అభిప్రాయపడ్డాయి. అంతేకాక ప్రధానిగా శ్రీ వి.పి.సింగ్ కొనసాగాలని పట్టుపట్టాయి. అయితే జనతాదల్ మంత్రులు 13మంది పట్టుపట్టి రాజీనామా చేయటంతో శ్రీ చౌతాలాయో, తానో తేల్చుకోవలసిన పరిస్థితి ప్రధానికేర్పడింది.

ఈ పరిస్థితిని పరిశీలించటానికి, పరిష్కరించటానికీ జనతాదల్ అధ్యక్షుడు ఈ సాయంత్రం పార్టీ రాజకీయవ్యవహారాల సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులనూ, శ్రీ చౌతాలా తప్ప మిగిలిన జనతాదల్ ముఖ్యమంత్రులనూ ఆహ్వానించారు. శ్రీ చౌతాలా తప్పకున్నా, తప్పకోకపోయినా అతి ముఖ్యమైన నిర్ణయాలు జరిగే ఈ సమావేశం ప్రధాని రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది.

అంబటికి సెక్యూరిటీ ఇవ్వండి

హైదరాబాద్, జూలై 16:

కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ శ్రీ అంబటి బ్రాహ్మణయ్యపై తప్పుడు కేసులు బనాయించడానికి కాంగ్రెస్ (ఐ) నాయకులు ప్రయత్నిస్తున్నారనీ, ఆయనపై హత్యాప్రయత్నాలు జరుగుతుండగా, ప్రభుత్వం ఆయనకు సెక్యూరిటీ ఉన్న సంపారించడం శోచనీయమని కృష్ణాజిల్లా తె.దే. నాయకులు పలువురు యివాళ ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ విమర్శించారు.

శ్రీ బ్రాహ్మణయ్యతోపాటు సర్వశ్రీ వడ్డి శోభనాద్రీశ్వరరావు, మిర్యాల పూర్ణానందం, కె.పి. రెడ్డయ్య, వల్లభనేని బాబూరావు, సైకం అర్జునరావు, బి. గంగాధర చౌదరి, బూరగడ్డ రమేష్ నాయుడు, ప్రతాప అప్పారావు విలేఖరులతో మాట్లాడారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జూలై 16:

నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పుదినుసులు, నూనె విత్తుల క్వింటాల్-టోకుధరలు యిలా వున్నాయి.

బియ్యం:	
సాంబార్లు(పాతవి)	రు 520.00
మసూరి(పాతవి)	రు. 450.00
పాంపలు(కొత్తవి)	రు. 305.00
జొన్నలుతెల్లవి	రు. 300.00
పచ్చవి	రు. 220.00
చపాతివి	రు. 190.00
సజ్జలు	రు. 230.00
రాగులు	రు. 195.00
షర్బతి	రు. 425.00
బర్సీ	రు. రు.390.00
వేరుసెనగవిత్తులు (80కె.జి.లు)	రు. 1040.00
నువ్వులు	రు. 1150.00
ఆముదాలు	రు. 650.00
కరడ్‌విత్తులు	రు. 600.00
నూనెలు	
వేరుశనగనూనె	రు. 2920.00
ఆముదం	రు. 1480.00
నువ్వులనూనె	రు. 3500.00
70కె.జి.లు	రు. 265.00
ఆముదం పిట్టు	రు. 107.00
ఎండుమిర్చి	
మొదటిరకం(పన్నవి)	రు. 800.00
ఉల్లిపాయలు	రు. 190.00
చింతపండు	రు. 900.00
పసుపు	రు. 700.00
వెల్లుల్లి	రు. 850.00
అల్లం	రు. 850.00
అనకాపల్లిరకం	రు. 6000.00
నిజామాబాద్‌రకం	రు.
ఉప్పు	రు 60.00
చక్కెర-డి-30	రు 760.00
కోడిగ్రుడ్లు(డజన్)	రు 7.20
తమలపాకులు:	
చెన్నూరు(గరిష్ఠ)	రు 35.00
,, (కనీస)	రు 20.00
ఓరంపాడు(గరిష్ఠ)	రు 25.00
,, (కనీస)	రు 15.00
కూరగాయలు:	
ఉర్లగడ్డలు:	
సికిందరాబాదు	రు 24.00
నల్లిచుండి	రు 26.00
మీరాలంమండి	రు 30.00
టమేటోలు:	
మలక్‌పేట	రు 45.00
సికిందరాబాదు	రు 30.00
నల్లిమండి	రు 45.00
మీరాలంమండి	రు 48.00
వంకాయలు:	
మలక్‌పేట	రు 20.00
సికిందరాబాదు	రు 17.00
నల్లిమండి	రు 20.00
మీరాలంమండి	రు 20.00
బెండకాయలు:	
మలక్‌పేట	రు 16.00
సికిందరాబాదు	రు 17.00
నల్లిమండి	రు 30.00
మీరాలంమండి	రు 30.00
పచ్చిమిర్చి:	
మలక్‌పేట	రు 60.00
సికిందరాబాదు	రు 47.00
నల్లిమండి	రు 55.00
మీరాలంమండి	రు 50.00

వెండి, బంగారు ధరలు

మద్రాసు

బంగారు(24క్యారెట్లు) 10గ్రాములు	
కొనుగోలుధర:	3385.00
ఆభరణాలధర:	319.00
శుద్ధమైన వెండి(కె.జి)	
కొనుగోలుధర:	6970.00
చిల్లరధర:	71.00

బొంబాయి

బంగారు(24క్యారెట్లు) 10గ్రాములు	
కొనుగోలుధర:	3300.00
అమ్మకంధర:	3025.00
శుద్ధమైన వెండి(కె.జి)	
కొనుగోలుధర:	6801.00
అమ్మకంరేటు:	6797.00

హైదరాబాద్

బంగారు(24క్యారెట్లు) 10గ్రాములు	
కొనుగోలుధర:	3270.00
అమ్మకంధర:	3300.00
శుద్ధమైన వెండి(కె.జి)	
కొనుగోలుధర:	6650.00
అమ్మకంరేటు:	6700.00
చిల్లరధర:	68.00



Printed and Published for Nageswararao Estates Ltd; by Vamaraju Chakrapani; at the AndhraPatrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029. Editor: C. V. Rajagopalarao (Hyderabad) Phones: Business: 68092; Editorial: 68037